


visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం | 22 డిసెంబర్ 2024 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 61
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బ.సప్తమి మ.2.58 వరకు, పుబ్బ ఉ.7.30 వరకు, వర్జ్యం మ.2.22 నుంచి 5.07 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.24 నుంచి 5.12 వరకు


# రండి.. శ్వేత సౌధం పిలుస్తోంది..!



- సంస్కృతి, చరిత్ర, ప్రకృతి సౌందర్యంలో మునిగిపోండి!
- దీ కచ్‌లోని రణ్ ఉత్సవ్ అనుభవాన్ని పంచుకున్న ప్రధాని మోడీ
- విశిష్టమైన పండుగలో పాల్గొనవలసిందిగా దేశప్రజలకు పిలుపు
- డిసెంబర్ న ప్రారంభమైన రణ్ ఉత్సవ్
- 28 ఫిబ్రవరి 2025 వరకు కొనసాగుతాయని వెల్లడి

భారతదేశపు పశ్చిమ అంచున ఉన్న రణ్ ఆఫ్ కచ్, దేశ వారసత్వంతో ప్రపంచాన్ని మంత్రముగ్ధులను చేస్తుంది. వైట్ రాన్ మరపురాని అనుభవాన్ని పంచుకుంటూ, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల రోజుల పండుగకు దేశాన్ని ఆహ్వానించారు.

# అప్రమత్తంగా ఉండండి


2 లో

- భారీ వర్షాలపై సిఎం చంద్రబాబు సమీక్ష
- ముంపు ప్రాంతాలపై జాగ్రత్తలు చెప్పిన సిఎం
- అధికారులకు కీలక అధికారులకు కీలక సూచనలు


సూర్య ప్రధాన ప్రతినిధి: బంగాళా ఖాతంలో తీవ్ర అల్పపీడనం అంతకంతకు బలపడుతోంది. మరికొన్ని గంట ల్లో వాయుగుండంగా మారు తుందని ఐఎండీ ఇప్పటికే ప్రకటించింది. ఏపీ తీరానికి సమాంతరంగా పయనిస్తూ మయన్మార్ వైపు వెళ్ళే సూచనలు కనిపిస్తున్నాయి. దీని ప్రభావం కాకినాడ నుంచి శ్రీకాకుళం జిల్లా వరకు తీవ్రంగా ఉండనుంది. గంటకు 5 కిలోమీటర్ల కి.మీ వేగంతో ఈశాన్య దిశగా కదులుతూ ఏపీ తీరానికి సమాంతరంగా పయనించే అవకాశం ఉందని పేర్కొంది ఐఎండీ. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి..

## ప్రతి ఏకరాకు నీరందిస్తాం - సిరులపంటలు పండిస్తాం

- సాగు నీటిసంఘాల ఎన్నికల్లో 100 శాతం కూటమి అభ్యర్థులు ఘన విజయం
- అన్నదాతలకు అఖండ విజయంపై మంత్రి నిమ్మల హర్షం

రాష్ట్రంలో నిర్వహించిన సాగు నీటి సంఘాల ఎన్నికల్లో అన్నదాతలకు అఖండ విజయం చేకూరిందని మంత్రి నిమ్మల రామానాయుడు హర్షం వ్యక్తం చేశారు. కూటమిలోని అన్ని పార్టీల ఐక్యతకు అన్నదాతలు ఏకపక్షంగా మద్దతు పలికారన్నారు.





## కేజ్రీవాల్ విచారణకు ఈడీకి ఎల్ జీ అనుమతి

ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ను ఢిల్లీ లిక్కర్ స్కాంలో విచారించ చేయడకు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా శనివారం అనుమతి ఇచ్చారు.



## అమెరికా 9/11 దాడి తరహా రష్యాలోనూ దాడి

- కజాన్ నగరంలో 6 భవనాలపై డ్రోన్ దాడి
- కజాన్‌లో విమాన రాకపోకలు నిలిపివేత
- సోషల్ మీడియాలో వీడియోలు వైరల్

## అమెరికా నుంచి ఆయిల్, గ్యాస్ కొనాల్సిందే

- అలా చేయకపోతే "టారిఫ్" విధిస్తాం
- కెనడా, మెక్సికోలపై 25 శాతం దిగుమతి సుంకాలను, చైనాపై 10 శాతం
- యూరోపియన్ యూనియన్‌కి ట్రంప్ వార్నింగ్

వివరాలు-6లో



# గంజాయి సాగు వద్దు

గంజాయి ఆదాయ మార్గం కాదు..గంజాయి సాగుతో దుష్ఫలితాలు ఎక్కువ. అందుకే యువత గంజాయి సాగు చేయవద్దు. గిరిజనులకు ఉపాధి కరవు కాదు. టూరిజం అభివృద్ధితో సంపద సృష్టించవచ్చు. అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పినకోట పంచాయతీ బల్లగరువు గ్రామంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతగిరి బల్లగరువు నుంచి రెడ్డిపాలెం వరకూ రూ.5.8 కోట్లతో 5.6 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. అంతక ముందు డోలీ మోత మోసే రెండు కిలోమీటర్ల దూరంలోని బల్లగరువుకు కాలినడన చేరుకున్నారు


2 లో

- ఇది ఆదాయ మార్గం కాదు
- టూరిజంతో సంపద పెరుగుతుంది
- రెండు ఇళ్లు కట్టండి..
- పర్యాటకులకు అద్దెకు ఇవ్వండి
- డోలీ లేని రాష్ట్రంగా మారుస్తాం
- ప్రధాని పథకంతోనూ గిరిజనానికి ఆసర
- ఏపీ సీఎం సహకారం అపారం
- అనంతగిరిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

# నా తప్పేంలేదు

## సంధ్యా థియేటర్ ఘటనపై అల్లు అర్జున్ సంచలన వ్యాఖ్యలు

- నా వ్యక్తిత్వాన్ని అనవసరం చేస్తున్నారు
- రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడే తత్వం నాది కాదు
- ఘటన జరిగిన తర్వాత రోజు నాకు తెలిసింది
- క్రౌడ్ ఉందని పోలీసులు వెళ్లపోమనడంతో వచ్చేసా
- నాపై తప్పుడు ఆరోపణలు సరికాదు : అల్లు అర్జున్


3 లో

## 20 సూత్రాల అమలుకు పకడ్బందీ చర్యలు



2 లో

- అధికారులను ఆదేశించిన కేంద్ర మంత్రి పెమ్మసాని
- వికసిత్ భారత్ ఆకాంక్షలకు అనుగుణంగా పని చేద్దాం
- సమీక్ష సమావేశం నిర్వహించిన కేంద్ర మంత్రి

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణానికి చెందిన నాదెండ్ల రంగారావు టీడీపీ కేంద్ర కార్యాల యంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో అర్జీ ఇస్తూ.. తాను బార్ అండ్ రెస్టారెంట్ వ్యాపారం చేస్తూ ఉండేవాడనని అందులో భాగంగా గత ప్రభుత్వం బార్ ల ఏర్పాటుకు టెండర్ లు పిలవగా తాను టెండర్ వేయడానికి ప్రయత్నిస్తే.. అప్పటి ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆదేశాల మేరకు టూటౌన్ సీఐ వెంకటరావు పిలిచి తనను బెదిరించాడని కేంద్రమంత్రికి ఫిర్యాదు చేసారు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మధ్యతరగతికి మళ్లీ జీఎస్టీ బాదుడు



6 లో

- పలు వస్తువులపై ట్యాక్స్ పెంపు!
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షత జీఎస్టీ సమావేశం
- పాప్‌కార్న్‌తో సహా 148 పదార్థాలపై ప్రతిపాదిత మార్పులు?

## కువైట్ చిక్కుకున్న మరో మహిళ క్షేమంగా ఇంటికి

- మంత్రి నారా లోకేశ్ అండతో స్వస్థలానికి చేరుకున్న షేక్ మున్ని
- ఎడారి దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్నారని లోకేష్ ఆవేదన
- సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ పెడితే చాలు స్పందిస్తానని వెల్లడి


6 లో

బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతిలో దగాపడ్డ వారిని ఆదుకోవడంలో మంత్రి లోకేశ్ తనదైన ముద్ర చూపు తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఐదు నెలల కాలంలోనే ప్రభుత్వ యంత్రాంగం, టీడీపీ-ఎన్నారై విభాగం నేతల సమన్వయంతో పదుల సంఖ్యలో స్వస్థలాలకు చేర్చి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు. చాలీచాలని ఆదాయాలతో బతుకుభారంగా మారిన కొందరు సగటు జీవులు కష్టాల కడలి నుంచి గట్టెక్కేందుకు ఎడారి దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్నారు. అలాంటి వారికి నేనున్నానంటూ ఆపన్నహస్తం అందిస్తున్నారు మంత్రి లోకేశ్. ఇబ్బందుల్లో ఉన్నామంటూ బాధితులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ పెడితే చాలు మెరుపువేగంతో స్పందిస్తూ గొడ్డు చాకిరీ నుంచి వారికి విముక్తి కల్పిస్తున్నారు.

## ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకంపై కమిటీ


6 లో

- మంత్రి రాంప్రసాద్ రెడ్డి నేతృత్వం
- ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న విధానంపై అధ్యయనం

# జగన్‌కు బాబు పుట్టినరోజు శుభాకాంక్షలు

● సోషల్ మీడియాలో ట్రెండింగ్
● శనివారం పుట్టిన రోజు జరుపుకున్న మాజీ సీఎం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మాజీ ముఖ్యమంత్రి జగన్ జన్మదినం నేడు. వైసీపీ కేడర్ పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తోంది. జగన్ కు పలు వురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. జగన్ కు గవర్నర్ .. ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు చెప్పారు. వైసీపీ నేతలు..అభిమానులు జగన్ జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ లోనూ పార్టీ శ్రేణులు సెలబ్రేషన్స్ కొనసాగిస్తున్నారు. అభిమానులు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. నేడు పుట్టిన రోజు జరుపుకుంటున్న మాజీ సీఎం జగన్‌కు ముఖ్య మంత్రి చంద్రబాబు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. "వైఎస్ జగన్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మంచి ఆరోగ్యంతో దీర్ఘాయువు పొందాలని కోరుకుంటున్నాను" అంటూ సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా ట్విట్ చేశారు. మరోవైపు, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా జగన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో ధీర్ఘకాలం ప్రజాసేవలో కొనసాగాలని గవర్నర్ ఆకాంక్షించారు. ఇక, పార్టీ నేతలు పలువురు జగన్ కు శుభాకాంక్షలు తెలిపారు. సీపీ కీలక నేత విజయసాయి రెడ్డి కూడా సోషల్ మీడియాలో జగన్‌కు బర్త్‌డే విషెస్ చెప్పారు. కాగా, జగన్ బర్త్‌డే వేడుకలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నాయి. అభిమానులు కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేసుకుంటున్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సజ్జలతో సహా పార్టీ నేతలు వేడుకలు నిర్వహించారు. అభిమానులు రక్తదాన శిబిరాలు, వృద్ధులకు, రోగులకు పండ్లు పంపిణీ చేపట్టారు.

## ఉచిత బస్సు పథకంపై మంత్రి వర్గ సబ్ కమిటీ ఏర్పాటు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పిలో మహిళలకు ఫ్రీ-బస్ స్కీమ్ అమలుకు చంద్రబాబు సర్కార్ సిద్ధమైంది. ఈ స్కీమ్ కు సంబంధించి విధివిధానాల రూపకల్పనకు మంత్రివర్గ ఉప సంఘంను ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఏపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ చైర్మన్ గా ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ మండిపల్లిన రాంప్రసాద్ రెడ్డి ని ప్రభుత్వం నియమించింది. సభ్యులుగా మహిళా శిశు సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, హోం మినిస్టర్ అనితను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు

● అధికారులను అప్రమత్తం చేసిన సీఎం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: బంగాళా ఖాతంలో తీవ్ర అల్పపీడనం అంతకంతకు బలపడుతోంది. మరికొన్ని గంటల్లో వాయుగుండంగా మారుతుందని ఐఎండీ ఇప్పటికే ప్రకటించింది. ఏపీ తీరానికి సమాంతరంగా పయనిస్తూ మయన్మార్ వైపు వెళ్ళే సూచనలు కనిపిస్తున్నాయి. దీని ప్రభావం కాకినాడ నుంచి శ్రీకాకుళం జిల్లా వరకు తీవ్రంగా ఉండనుంది. గంటకు 5 కిలోమీటర్ల కి.మీ వేగంతో ఈశాన్య దిశగా కదులుతూ ఏపీ తీరానికి సమాంతరంగా పయనించే అవకాశం ఉందని పేర్కొంది ఐఎండీ.. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి.. తీరం వెంబడి బలంగా గాలులు వీస్తున్నాయి.. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలపై నేడు సమీక్ష నిర్వహించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. సీఎంవో అధికారులు ఆయా జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రికి వివరించారు. కలెక్టర్లు, జిల్లా స్థాయిలో అధికారులు తీసుకుంటున్న చర్యలు, అప్రమత్తతపై వివరించారు.

**స్కూళ్లకు సెలవు:** భారీ వర్షాలు ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు స్కూళ్లకు సెలవు ప్రకటించినట్లు సీఎంకు వివరించారు అధికారులు.. కొన్ని ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయని చెప్పడంతో వర్షాల అనంతరం పంటనష్టం వివరాలు సేకరించి రైతులకు సాయం అందేలా చూడాలని ఈ సందర్భంగా ఆదేశాలు జారీ చేశారు సీఎం.. భారీ వర్షాల సమాచారాన్ని ఎప్పటికిప్పుడు రైతులకు చేరేలా చూడాలని సూచించారు. అన్ని స్థాయిల్లో అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి పనిచేయాలని ఆదేశించారు సీఎం.

**ఉత్తరాంధ్రలో వానలు:** అల్పపీడనం ప్రభావంతో ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. విశాఖలో ఎడతెరిపి లేకుండా వాన పడుతోంది. గోపాలపట్నం ఇందిరానగర్‌లో ప్రహరీ కుప్పకూలింది. ఇక, వర్షాల నేపథ్యంలో నేడు అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించారు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. వాయుగుండం ప్రభావంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తోన్న దృష్ట్యా.. విద్యార్థుల భద్రత దృష్ట్యా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటించినట్టు జిల్లా కలెక్టర్.

# గంజాయి సాగు వద్దు

● ఇది ఆదాయ మార్గం కాదు ● టూరిజంతో సంపద పెరుగుతుంది ● రెండు ఇళ్లు కట్టండి.. ● పర్యాటకులకు అద్దెకు ఇవ్వండి ● డోలీ లేని రాష్ట్రంగా మారుస్తాం ● ప్రధాని పథకంతోనూ గిరిజనానికి ఆసర ● ఏపీ సీఎం సహకారం అపారం ● అనంతగిరిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: గంజాయి ఆదాయ మార్గం కాదు..గంజాయి సాగుతో దుష్ఫలితాలు ఎక్కువ. అందుకే యువత గంజాయి సాగు చేయవద్దు. గిరిజనులకు ఉపాధి కరవు కాదు. టూరిజం అభివృద్ధితో సంపద సృష్టించవచ్చు. అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పినకోట పంచాయతీ బల్లగరువు గ్రామంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతగిరి బల్లగరువు నుంచి రెడ్డిపాలెం వరకూ రూ.5.8 కోట్లతో 5.6 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. అంతక ముందు డోలీ మోత మోసే రెండు కిలోమీటర్ల దూరంలోని బల్లగరువుకు కాలినడన చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు.. ఓ మహాత్ముడు నడిచినేల. ఆయన పోరాడిన ఈ నేలలో డోలి రహిత గ్రామాలుగా మార్చటమే తమ ధ్యేయం అన్నారు. 2017లో తాను జరిపిన పోరాట యాత్రలో పాడేరు, అరకు, ఆంధ్రా ఒడిశా బోర్డరులో పర్యటించానని, ఇక్కడి గిరిజనుల బాధను అర్థం చేసుకున్నానని, అధికారంలో లేక పోయినా గిరిజన తండాలకు తనను తీసుకువెళ్లారని వివరించారు. ప్రస్తుతం తాను . ప్రభుత్వంలో భాగస్వామ్యుడినంటే.. గిరిజనుడూ ప్రభుత్వంలో భాగస్వామే అన్నారు. మైళ్ల కొద్దీ కొండల్లో కోనల్లో డోలీలో నలుగురు ఓ గర్భిణీని, చావుబతుకుల్లోని మనిషిని తీసుకువెళ్లటమంటే ఆ కష్టం నాకు తెలిసిందన్నారు. అందుకే . సీఎం దగ్గరకు వెళ్లాను, ఢిల్లీలోనూ డోలీ గురించి చర్చించామని, ఏజెన్సీలో 95 శాతం గిరిజన గ్రామాలు ఉన్నాయని వివరించినట్టు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వివరించారు. ప్రధాని చేపట్టిన గిరిజన మహాజాతి అభియాన్ పథకంతో గిరిజన గ్రామాలను అనుసంధానం చేసే అవకాశం దక్కిందన్నారు. వంద కంటే ఎక్కువ మంది జనం ఉంటే ఈ పథకం వర్తిస్తుందన్నారు. పంచాయతీరాజ్ శాఖ ముదుకు వచ్చిందని, ప్రస్తుతం రూ.105 కోట్లుతో రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశామన్నారు. కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు. 164 అసెంబ్లీ సీట్లు, 21 ఎంపీలు ఇచ్చారు. ఏజెన్సీలో మ మాత్రం గెలవక పోయామన్నారు. కానీ తాము ఓట్ల కోసం పని చేయలేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఇచ్చే రూ. 100 కోట్లు కేవలం 4500 మంది మాత్రమే లబ్ధి పొందుతారన్నారు. ఇదే వంద కోట్లు కాకినాడలో ఖర్చు చేయవచ్చు. సీఎం చంద్రబాబు తన నియోజకవర్గానికి మళ్లించవచ్చు, కానీ మీ కష్టాల్లో కన్నీళ్లల్లో మేం ఉన్నాం. ఒక హైవేలో పనులు చేపట్టవచ్చు. కానీ ఓటు వేసినా.. వేయక పోయినా మేం జనానికే ఆసరగా ఉంటాం అన్నారు. ప్రస్తుతం పనులు 98 కిలోమీటర్ల మేరకు 19 పనులు చేపడుతున్నామని, ఇక . కేంద్రం నుంచి రూ. 72 కోట్లు మంజూరవుతాయన్నారు. ఈ రోడ్లతో 72 గ్రామంలో 249 మంది డోలీ బాధ నుంచి విముక్తి పొందుతారని పవన్ వివరించారు.

**యువత తలుచుకోవాలి: కష్టపడాలి...**


యువత తలచుకుంటే.. మార్పు వస్తుంది. గత ఎన్నికల్లో యువత మార్పు కోరింది. అందుకే రోడ్లు వచ్చాయి. సర్పంచులకు విలువ పెరిగింది. గిరిజనుల ఆదాయం పెరగాలి, రోడ్లు, నీటి అవసరాలు తీరాలి, అంగన్ వాడీ కేంద్రాలకు మరమ్మతులు చేయాలి ఇదీ సీఎం చంద్రబాబును కోరిన వరం అని పవన్ కళ్యాణ్ అన్నారు. తండాలో 300 మంది ఉంటే గానీ రోడ్డు లేదు. కానీ ప్రధాని మహాసంకల్పం మారింది. ఈ ఏజెన్సీలో 4612 పంచాయతీలు ఉన్నాయి.



**మీ బాధ్యత తీసుకున్నాం :** పదేళ్లు కష్టపడ్డాను. తిట్లు తిన్నాను. అవమానాలు భరించాను. పిల్లలను తిట్టారు. భార్యను బెదిరించారు. డోలీ ఊరికి రోడ్డు వేస్తే .. . తిట్లు తింటూ మీకోసం ఉన్నాం . మీ కోసం బాధ్యత తీసుకున్నాం. టూరిజం అభివృద్ధి చేయాలి. డోలీ రహిత జిల్లాగా మార్చుతాం. . గిరిజన గ్రామాల్లో 1250 కిలోమీటర్లకు దారి లేదు. రోడ్లు నిర్మిస్తాం. ఇక గంజాయి సామాజిక సమస్యగా మారింది. .గంజాయి మొక్కల్ని దేవతలకు ప్రసాదంగా పెట్టే గిరిజన సాంప్రదాయాన్ని కమర్షియల్ చేశారు. ఏపీని నెంబర్ వన్ గంజాయి కేపిటల్ గా మార్చారు. చిన్న పిల్లలకు గంజాయి చాక్లెట్లు అమ్ముతున్నరు. ఈ మధ్య ఓ. టీచర్ ను పిల్లలు కొట్టి చంపారు. కేవలం గంజాయి మత్తులోనే ఈ గొడవ జరిగిందని పోలీసులు చెబుతున్నారు. అందుకే గంజాయి సాగును అడ్డుకోలన్నారు.

## స్కేటర్ జెస్సీరాజ్‌కు సీఎం అభినందనలు

● 62వ జాతీయ రోలార్ స్కేటింగ్ చాంపియన్ షిప్‌లో సిల్వర్ మెడల్‌ను సాధించిన మంగళగిరి బాలిక






ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మంగళగిరికి చెందిన స్కేటర్ జెస్సీరాజ్ మాత్రపు ప్రధాన మంత్రి జాతీయ బాలల అవార్డు 2025కు ఎంపికైంది. జెస్సీరాజ్ ఎంపికపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్విట్టర్(ఎక్స్) వేదికగా స్పందించారు. క్రీడారంగంలో ఆమె సాధించిన అద్భుత ప్రతిభకు దక్కిన గౌరవం ఇదని ప్రశంసించారు. ఈ అవార్డును రాష్ట్రపతి ద్రౌపది ముర్మ నుంచి అందుకుంటారని తెలిపారు. తొమ్మిదేళ్లకే క్రీడా ప్రయాణాన్ని ప్రారంభించిన జెస్సీ రాజ్‌కు క్రీడల పట్ల ఉన్న అంకిత భావం ఈ గౌరవాన్ని తెచ్చిందని అభినందించారు. అటు రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు ఆమె ఆదర్శం కానుందని తెలిపారు. 62వ జాతీయ రోలార్ స్కేటింగ్ చాంపియన్ షిప్‌లో సిల్వర్ మెడల్‌ను ఆమె సాధించిన విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు.

## జగన్ పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు

● మాజీ మంత్రి వెల్లంపల్లి
● జగన్ పుట్టిన రోజు వేడుకల్లో సీనియర్లు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఎన్నికల్లో స్వప్రయోజనం కోసం ఎడాపెడా హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వంపై విసుగుచెందిన రాష్ట్ర ప్రజలందరూ జగన్ పరిపాలన కోసం ఎదురు చూస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఎసి మెంబర్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు మల్లాది విష్ణు, జిల్లా పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ పేర్కొన్నారు. చరిత్రలో ఎవరు చెయ్యని విధంగా సుపరిపాలన అందించిన ఘనత కేవలం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. జగన్ లేని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కుంటు పడిందన్నారు. మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నగరంలో అటహాసంగా నిర్వహించారు. నగరంలోని కంట్రోల్ రూమ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద శనివారం నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో భాగంగా వైఎస్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 52కేజీల కేక్ ను కట్ చేసి పంచిపెట్టారు. అలాగే దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ... అనేక సేవా, అభివృద్ధి కార్యక్రమాలు చేసి జగన్ ప్రజల అభిమానం చూరగొన్నారని తెలిపారు. జగన్ ఐదు సంవత్సరాల పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని, జగన్ లేకపోతే రాష్ట్రం ఎలా ఉంటుందో ఇప్పుడు ప్రజలు చూశారన్నారు. ఏ సంక్షేమ పథకం లేదని,ప్రజల కష్టాలు పట్టించుకునే వారే లేరన్నారు. రైతులను మోసం చేసే దిశగా కూటమి ప్రభుత్వం ప్రవర్తిస్తుందని, రాబోయే రోజుల్లో ప్రజల దీవెనలు, దేవుడు ఆశీస్సులతో మళ్ళీ అధికారంలోకి వస్తామన్నారు. వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రతి ఇంటి పెద్ద కొడుకు అయిన జగన్ జన్మదిన వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా చేశారన్నారు. ప్రతి ఒక్కరకి తోడు ఉంటు అనేక మంచి కార్యక్రమాలు చేసారని, ఆరు నెలల కూటమి పాలన అధ్వాన్నంగా ఉందన్నారు. ఏ హామీ అమలు చేయకుండా బాధుడే బాధుడు అన్నట్లు పాలన సాగిందన్నారు. విద్యుత్ చార్జీల మోత, ఫ్రీ బస్సు లేదని, గ్యాస్ పేరుతో మోసం చేసినట్లు గుర్తు చేశారు. జగన్ పేరు చెబితేనే కూటమి నేతలు బయపడుతున్నారన్నారు. ప్రజలకు న్యాయం చేయమంటే వైసీపీ నేతలపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రూహుల్లా, పిఎసిఎస్ మెంబర్ షేక్ ఆసిఫ్ తో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సరస్వతి పవర్ ప్రాజెక్టులో ప్రభుత్వ బంజరు భూములు

● ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన రెవిన్యూ శాఖ
● లెక్కతేల్చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెల్లెలు వైఎస్ షర్మిల సరస్వతీ పవర్ లో తనకు వాటా ఇవ్వాలని జగన్ ను కోరటం, అందుకు జగన్ నిరాకరించడం ఇప్పటికే దేశ వ్యాప్తంగా చర్చగా మారింది. పిట్ట పోరు పిట్ట పోరు పిల్లి తీర్చిందనే సామెత కూడా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ పవర్ ప్రాజెక్టుకు ఉన్న భూములు ఏ విధంగా స్వాధీనం చేసుకోవాలో పొంచి ఉన్న సమయంలో వీరి పోరు వారికి మంచి అవకాశంగా మారింది. **అసైన్డ్ భూములుగా తేల్చారు :** పల్నాడు జిల్లాలో సరస్వతి పవర్ ప్రాజెక్టులకు యాజమాన్యం భూములను కొనుగోలు చేసింది. ఈ భూములు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా 2015లో కొనుగోలు చేయడం విశేషం. ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్నారని, పేదలకు ప్రభుత్వం ఇచ్చిన భూములు కొనుగోలు చేశారని నాటి ప్రభుత్వానికి ఎందుకు తెలియలేదు అనేది కూడా ప్రశ్నార్థకమే. అయినా ఈ భూముల గురించి కానీ, అన్నా చెల్లెలు ఆస్తుల తగాదాల గురించి కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్కడా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. కానీ ప్రభుత్వ పరంగా జరగాల్సినవి అన్నీ జరిగి పోతున్నాయి. జగన్ ఆస్తులను ఆంధ్రప్రదేశ్‌లో లెక్క తేల్చే పనిలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. పవర్ ప్రాజెక్టులు, సిమెంట్ పరిశ్రమలు, ఇతర సంస్థల ఆస్తుల్లో ప్రభుత్వానికి సంబంధించిన భూములు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో విచారణలు మొదలయ్యాయి. ప్రభుత్వ భూములతో పాటు ఫారెస్ట్ భూములు కూడా సరస్వతీ పవర్ ప్రాజెక్టులో ఉన్నట్లు ప్రచారం సాగింది. దీంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. మాచవరం, సత్తెనపల్లి మండలాల పరిధిలో ఉన్న సరస్వతీ పవర్ ప్రాజెక్టు భూములను నవంబరు 5న స్వయంగా వెళ్లి పరిశీలించారు. వెంటనే సర్వేచేసి ప్రభుత్వ అటవీ భూములు ఎన్ని ఎకరాలు ఉన్నాయో రిపోర్టు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీంతో రెవెన్యూ శాఖ కదిలింది. రిపోర్టు తయారు చేసి శుక్రవారం ప్రభుత్వానికి పల్నాడు కలెక్టర్ అందించారు. అందులో అటవీ భూములు లేవు. ప్రభుత్వ బంజరు భూములు ఉన్నట్లు తేలింది.



# గ్రీవెన్స్‌లో మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి, ఆయన అనుచరులపై ఫిర్యాదు

● బెదిరించి 24 లక్షలు డబ్బులు తీసుకున్నారని బాధితుడు మొర
● గతంలో నిర్మించుకున్న హౌసింగ్ బిల్లుల కోసం పలువురు విజ్ఞప్తి
● అర్జీలు స్వీకరించిన మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్సీ అశోక్ బాబు, చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ

పల్నాడు: పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణానికి చెందిన నాదెండ్ల రంగారావు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో అర్జీ ఇస్తూ.. తాను బార్ అండ్ రెస్టారెంట్ వ్యాపారం చేస్తూ ఉండేవాడనని అందులో భాగంగా గత ప్రభుత్వం బార్ ల ఏర్పాటుకు టెండర్లు పిలవగా తాను టెండర్ వేయడానికి ప్రయత్నిస్తే.. అప్పటి ఎమ్మెల్యే గొపిరెడ్డి ఆదేశాల మేరకు టూటౌన్ సీఐ వెంకటరావు పిలిచి తనను బెదిరించాడని.. టెండర్ వేస్తే కేసుల్లో ఇరికిస్తామని భయపెట్టాడని.. అయినా తాను టెండర్ వేసి బార్ లైసెన్స్ దక్కించుకుని లైసెన్స్ ఫీజు కట్టాక ఎక్సైజ్ డిపార్ట్ మెంట్ నుండి లైసెన్స్ కాపీ ఇవ్వకుండా వెళ్లి గోపిరెడ్డితో మాట్లాడాలని చెప్పారని.. తనను బెదిరించి రూ. 24 లక్షలు తీసుకున్నారని డబ్బులు తీసుకున్న పిల్లి ఓబులరెడ్డి, బీరం బాస్కర్ రెడ్డిలపై చర్యలు తీసుకొని తనకు డబ్బులు ఇప్పించాలని నేతలు మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్సీ అశోక్ బాబు, అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారా యణలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు. ఎన్టీఆర్ జిల్లా పెనుగ్రంచి పోలు మండలం సుబ్బాయి గూడెం గ్రామానికి చెందిన దొడ్డక సజ్జన కుమార్ విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వం జరిపిన రిసర్వేలో తన పొలాన్ని వైసీపీ నేత అక్రమంగా ఎక్కించుకున్నాడని.. అధికారులు విచారించి తనకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కృష్ణాయపాలెం గ్రామానికి చెందిన పలువురు విజ్ఞప్తి చేస్తూ.. తాము గతంలో నిర్మించుకున్న హౌసింగ్ బిల్లులు రాలేదని.. నాడు గ్రామంలో ఉన్న వైసీపీ సర్పంచ్ అధికారులపై ఒత్తిడి తెచ్చి తమకు బిల్లులు రాకుండా అడ్డుకున్నాడని దయ చేసి తాము నిర్మించుకున్న ఇళ్లకు బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పి. మల్లవరం గ్రామానికి చెందిన దడాల లక్ష్మీ కాంతం విజ్ఞప్తి చేస్తూ తమకు గతంలో రావాల్సిన హౌసింగ్ బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని విన్నవించారు. కర్నూలు జిల్లా ఆత్మకూరుకు చెందిన మునీర్ అహ్మద్ విజ్ఞప్తి చేస్తూ.. మైనార్టీ కాలనీలో ఉన్న తన స్థలాన్ని వైసీపీ నాయకులు కబ్జా చేశారని దయ చేసి వైసీపీ నాయకుల కబ్జా నుండి తన స్థలాన్ని విడి పించి న్యాయం చేయాలని నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు. శ్రీ సత్య సాయి జిల్లా ముదిగుబ్బ మండలం గుంకేపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు విజ్ఞప్తి చేస్తూ.. తమకు వారసత్వంగా వచ్చిన భూములను చుక్కల భూములుగా చూపడంతో వాటిని అక్కరకు అమ్ముకోవడానికి లేకుండా రిజిస్ట్రేషన్ కాకుండా ఇబ్బందులు పడుతున్నామని దయ చేసి తమ భూ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం పట్టణానికి చెందిన వలవల వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తూ.. తాము పట్టణంలో కొనుగోలు చేసిన భూమికి దొంగ పత్రాలు సృష్టించి కొల్లు పెద్దిరాజు అతని అనుచరులు కబ్జాచేసి కంచె వేశారని.. దయ చేసి అధికారులు విచారించి తమ భూమిని కబ్జా నుండి విడిపించాలని విజ్ఞప్తి చేశాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఇర్లపల్లి గ్రామానికి చెందిన బొరగ రామకృష్ణ దొర విజ్ఞప్తి చేస్తూ.. తాను దివ్యాంగుడిని కావడంతో తన తండ్రి మరణాతంరం తమ భూమిని వైసీపీ కారుకోడి పోసమ్మ వారి కుమారులు, కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని.. తన పొలానికి వేసిన కంచెను ధ్వంసం చేసి తనను చంపుతామని బెదిరిస్తున్నారని దయ చేసి వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పక్కా స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని.. హెల్త్ కార్డులు మంజూరు చేసి అర్చకుల కుటుంబాలను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో యూట్యూబ్ ద్వారా న్యూస్ ఛానెల్స్ ను నడుపుతున్న యాజమాన్యం, మరియు యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ లో ఉన్న జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి వారికి అక్రిడెషన్ కార్డులు అందించాలని అలాగే పేపర్ న్యూస్ ఛానెల్స్ పనిచేసే జర్నలిస్టులకు ఇస్తున్న బెనిఫిట్స్‌ను కూడా తమకు కల్పించాలని యూట్యూబ్ జర్నలిస్టులు పలువురు నేడు మంత్రి కొలుసు పార్థసారథి విన్నవించారు.

## విశాఖలో హ్యూమన్ ట్రాఫికింగ్

● 11 మంది బాలికలను అక్రమ రవాణా ● పట్టుకున్న రైల్వే పోలీసులు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: విశాఖపట్నంలో హ్యూమన్ ట్రాఫికింగ్ ముఠా గుట్టు రట్టయ్యింది. కిరండోల్- విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో బాలికల అక్రమ రవాణా ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎక్స్‌ప్రెస్ రైలు దాదాపు 11 మంది బాలికలను అక్రమ రవాణా చేస్తున్నారని సమాచారం అందడంతో రైల్వే పోలీసులు ఒక్కసారిగా ఆకస్మిక దాడి చేశారు. తమిళనాడుకు బాలికల్ని అక్రమ రవాణా చేస్తున్న రవి బిసోయ్‌ని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి బాలికల అక్రమ రవాణా చేస్తున్నాడు నిందితుడు . ఒడిశా,ఛత్తీస్‌గఢ్, జార?ండ్, నేపాల్‌లోని మారుమూల ప్రాంతాల నుంచి బాలికల అక్రమ రవాణా చేస్తునట్లు గుర్తించారు. ఇప్పటి వరకు 100 మందికి పైగా బాలికలను అక్రమ రవాణా చేసినట్లు పోలీసులు చెప్పారు. కిడ్నాప్ అయి రవాణా అవుతున్న ఆ చిన్నారులు ఒరిస్సాలోని నవరంగ్ పూర్ ప్రాంతానికి చెందిన వారిగా ప్రాథమికంగా గుర్తించారు. విశాఖ రైల్వే పోలీసులు బాలికల్ని ఒడిషా పోలీసులకు అప్పగించనున్నారు. పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసేందుకు హ్యూమన్ ట్రాఫికింగ్ కేసును ఒడిషా పోలీసులకు అప్పగించారు.

## ఉన్నత విద్యా మండలి చైర్మన్‌గా ప్రొఫెసర్ మధుమూర్తి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ పదవిని కూటమి ప్రభుత్వం భర్తీ చేసింది. తెలంగాణ ప్రొఫెసరు ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా నియమించింది. హన్మకొండలో ఉంటున్న ప్రొఫెసర్ మధుమూర్తిని నియమించింది. ఆ మేరకు ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మూడేళ్లపాటు మధుమూర్తి చైర్మన్గా కొనసాగనున్నారు.

# 20 సూత్రాల అమలకు పకడ్బందీగా చర్యలు

● అధికారులను ఆదేశించిన కేంద్ర మంత్రి పెమ్మసాని
● వికసిత్ భారత్ ఆకాంక్షలకు అనుగుణంగా పని చేద్దాం
● సమీక్ష సమావేశం నిర్వహించిన కేంద్ర మంత్రి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో: డిసెంబరు, భారత ప్రదాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ 2047 ఆకాంక్షకు అనుగుణంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సవార్ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టులు జిల్లాలో సక్రమంగా అమలు జరిగేలా అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని డీఆర్సీ సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్ట్సు అమలు తీరుపై జరిగిన సమీక్ష సమావేశంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, ఇరవై సూత్రాల కార్యాక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ , జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం, జల్ జీవన్ మిషన్, గ్రామ సడక్ యోజన, ప్రధాన మంత్రి అవాస్ యోజన అర్బన్, గ్రామీణ్, టిడ్కో ఇళ్ళ నిర్మాణం, అమృత్ పథకం , లఖ్ పతి దీదీ , స్వయం సహాయ సంఘాలకు డ్రోన్ల పథకం, పీఎం ఫసల్ బీమా యోజన, యూరియా సబ్సీడీ, న్యూట్రిట్ బేస్డ్ సబ్సీడీ , జాతీయ ఆహార భద్రత పథకం మరియు గరీబ్ కల్యాణ్ అన్నయోజన , పీఎం స్యూర్య ఘర్, కుసుమ్, నేషనల్ గోకుల్ మిషన్, పాల ఉత్పత్తి, గుంటూరు నగరపాలక సంస్థలో మంచినీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల పై సంబంధిత శాఖల అధికారులతో ఇరవై సూత్రాల కార్యాక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ అంశాల వారీగా సమీక్షించి సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలుపై ఇరవై సూత్రాల కార్యాక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ సమీక్షించి పథకాలు మెరుగ్గా అమలుకు అధికారులకు మార్గనిర్దేశం చేయడం అభినందనీయం అన్నారు. గుంటూరు నగరపాలక సంస్థలో పూర్తి స్థాయిలో మంచినీరు సరఫరాకు కేంద్ర ప్రభుత్వ వివిధ పథకాల ద్వారా నిధుల సమీకరణకు ప్రయత్నిస్తామన్నారు.

యూజీడీ పెండింగ్ పనుల పూర్తికి అవసరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఇరవై సూత్రాల కార్యాక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్, ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ ఆకాంక్షకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలో సత్ఫలితాలు ఇచ్చేలా అమలుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాల పనుల ద్వారా స్థిరాస్తుల ఏర్పాటు, వ్యవసాయానికి సంబంధించి పంట కుంటల నిర్మాణం, పంట కాల్వల పూడీకతీత పనులు ఎక్కువగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. జల్ జీవన్ మిషన్ పథకం అమలు లక్ష్యానికి భిన్నంగా గత ఐదు సంవత్సరాలు గా కేవలం ఇంటింటికి పంపులు ఏర్పాటుకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి వాటికి అవసరమైన నీటిసరఫరా వనరుల కల్పనపై నిర్లక్ష్యం వహించారన్నారు. దీంతో ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసినా క్షేత్రస్థాయిలో ఉపయోగం లేకుండా ఉందన్నారు. జల్ జీవన్ మిషన్ లో నీటివనరుల అభివద్ధి పనులకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. గతంలో జరిగిన పనులలో నాణ్యతను పరిశీలించి నిధుల దుర్వినియోగం జరిగితే చర్యలకు సిఫార్సు చేయాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇళ్లు నిర్మించిన లే అవుట్ లలో మౌలిక సౌకర్యాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. టిడ్కో ఇళ్ళలోను, లే అవుట్‌లలో నిర్మించిన ఇళ్ళలో పూర్తి అయిన వాటిలో లబ్ధిదారులు నివశించకపోవటంపై అధికారులు కారణాలు విశ్లేషించి నివేదిక అందించాలన్నారు. జిల్లాలో ఎక్కువ మంది స్వయం సహాయ సంఘాల సభ్యులను లక్ పతి దీదీ పథకంలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. నమో డ్రోన్ ద్వారా అందించే వ్యవసాయ డ్రోన్లు వలన కలిగే ప్రయోజనాలపై స్వయం సహాయక సంఘాల సభ్యులకు పూర్తి స్థాయిలో అర్ధమయ్యేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి అర్హత ఉన్న రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.




పీఎం ఫసల్ బీమా యోజన , కేంద్ర ప్రభుత్వ సబ్సీడీతో అందించే ఎరువులు సక్రమంగా రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 2019 నుంచి 2024 వరకు పీఎంఫసల్ భీమా యోజన పథకం కు సంబంధించి పూర్తి వివరాలు అందించాలన్నారు. గోపాల మిత్ర పథకం ద్వారా పాల ఉత్పత్తిని ప్రోత్సహించాలన్నారు. దేవాదాయ శాఖతో సమన్వయం చేసుకొని టీటీడీ వంటి సంస్థలకు ఆవు నెయ్యి సరఫరా చేసేలా ఆవుల పెంపకం ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో సూర్యఘర్ పథకం ద్వారా రూఫ్ టాప్ సోలర్ యూనిట్లు ప్రజలు అత్యధికంగా ఏర్పాటు చేసుకునేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రూఫ్ టాప్ సోలర్ వలన కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సీడీ, ప్రయోజనాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగేలా విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలన్నారు. గుంటూరు నగరపాలక సంస్థలో విలీన గ్రామాలకు పూర్తి స్థాయిలో ఇంటింటికి కుళాయిల ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించేలా అమృత్ 2 పథకం ద్వారా ప్రతిపాదనలు అందించి అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు.

నగరంలో పెండింగ్ లో ఉన్న యూజీడీ పనులను పూర్తి స్థాయిలో పరిశీలించి పనులు పూర్తి అయ్యేం దుకు రివైజ్డ్ ప్రతిపాదనలు వెంటనే తయారు చేసి అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టులు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా అమలు చేయ టానికి నిరంతరం పర్యవేక్షిస్తూ అధికారులకు అవసరమైన సూచనలు అందిస్తు న్నామన్నారు. ఇరవై సూత్రాల కార్యాక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు మరింత మెరుగ్గా అమలుకు అందించిన సూచనలకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గుంటూరు తూర్పు నియో జకవర్గ శాసనసభ్యులు ఎండీ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థలో ప్రతి ఒక్కరికి సురక్షితమైన త్రాగునీరు అందించేలా కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల ద్వారా నిధుల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం సూర్యఘర్ ద్వారా ప్రజలు రూఫ్ టాప్ సోలార్ ఎర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లుల భారం తగ్గించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, సీపీఓ శేషశ్రీ, డ్వామా పీడీ శంకర్, హౌసింగ్ పీడీ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు, పంచాయితీ రాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మీ, తెనాలి మున్సిపల్ కమిషనర్ జస్వంత రావు , ఆర్ డబ్లు ఎస్ ఎస్ఈ కళ్యాణ్ చక్రవర్తి, పౌరసరఫరాల అధికారి కోమలి పద్మ, పశుసంవర్ధక శాఖ జెడీ నరిసింహారావు, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఎస్ఈ దాసరి శ్రీనివాసరావు, విద్యుత్, మున్సిపల్ ఇంజనీరింగ్, టిడ్కో అధికారులు పాల్గొన్నారు.

## సంధ్యా థియేటర్ ఘటనపై అల్లు అర్జున్ సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సంధ్యా థియేటర్ ఘటన అనుకోకుండా జరిగిందని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తెలిపారు. ఇది ఒక యాక్సిడెంట్, ఇందులో ఎవ్వరి తప్పూ లేదని ఆయన చెప్పారు. పుష్ప-2 టీమ్ మంచి ఉద్దేశంతోనే సినిమాను ప్రమోట్ చేయడానికి వెళ్లామని, కానీ అనుకోకుండా తొక్కిసలాట జరిగిందని అల్లు అర్జున్ తెలిపారు. ఇది పూర్తిగా ఓ ప్రమాదమని, ఎవ్వరూ కావాలని చేసిందని కాదని అర్జున్ చెప్పారు. సంధ్యా థియేటర్ ఘటన బాధాకరమని, బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, క్షమాపణ తెలియజేస్తున్నట్లు చెప్పారు. బాలుడు శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్లు బన్నీ చెప్పుకొచ్చారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు వెల్లడించారు. ఘటనపై మిస్ ఇన్ఫర్మేషన్, మిస్ కమ్యూనికేషన్ జరుగుతోందని అల్లు అర్జున్ తెలిపారు. థియేటర్ ఘటనలో తన క్యారెక్టర్‌ను కించపరిచారని బన్నీ ఆవేదన వ్యక్తం చేశారు. తన వ్యక్తిత్వహననం జరిగిందని, కొందరి వ్యాఖ్యలు తనను ఎంతగానో బాధించినట్లు బన్నీ చెప్పారు. పుష్ప-2 సినిమా హిట్టయినా తాను ఇంట్లోనే కూర్చుని బాధపడుతున్నట్లు తెలిపారు. తాను ఎవ్వరినీ తప్పుపట్టడం లేదని, ప్రభుత్వంతో తాను ఎలాంటి వివాదం కోరుకోవడం లేదని అల్లు అర్జున్ వెల్లడించారు. సినిమాల ద్వారా ప్రేక్షకులను అలరించడమే తన జీవిత ఆశయమని, సినిమా థియేటర్లు తనకు దేవాలయంతో సమానమని అల్లు అర్జున్ చెప్పారు. అలాంటి ఆలయంలో ఒకరు ప్రాణాలు కోల్పోతే తన కంటే ఎక్కువ బాధపడే వారుండరని బన్నీ తెలిపారు. చిన్నారి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై గంటగంటకు సమాచారం తెలుసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. శ్రీతేజ్ కోలుకుంటున్నాడని, ఇప్పుడిప్పుడే కదులుతున్నట్లు వైద్యుల ద్వారా తెలిసిందని వెల్లడించారు. ఇంత బాధాకరమైన వాతావరణంలో ఆ ఒక్క విషయం కాస్త ఊరట కలిగిస్తోందని ఐకాన్ స్టార్ చెప్పారు. సంధ్యా థియేటర్ ఘటనలో తనపై తప్పుడు,అసత్య ప్రచారం జరుగుతోందని, అందుకే ప్రెస్ మీట్ నిర్వహిస్తున్నట్లు అల్లు అర్జున్ తెలిపారు. రాష్ట్రం ప్రభుత్వం, రాజకీయ నేతలు, ఏ ప్రభుత్వ శాఖపై తాను నిందలు వేయడం లేదని చెప్పారు. కానీ, తొక్కిసలాట జరిగినప్పుడు తాను తప్పుగా ప్రవర్తించానని అనేక ఆరోపణలు, ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై నిందలు మోపే వారు చెప్పినట్లు తాను తప్పుగా ప్రవర్తించలేదని అల్లు అర్జున్ చెప్పుకొచ్చారు. వారు వేసిన నిందలు ఎంతో బాధించాయని అల్లు అర్జున్ తెలిపారు. ఘటన జరిగినప్పట్నుంచీ అన్ని కార్యక్రమాలను ఆపేసుకుని 15 రోజులుగా ఇంట్లోనే బాధపడుతూ కూర్చున్నట్లు అల్లు అర్జున్ చెప్పారు. అలాంటిది ఆ రోజు తాను ఏదేదో మాట్లాడినట్లు ప్రచారం చేస్తుంటే చాలా బాధ కలుగుతోందని ఆయన చెప్పారు. కాళ్లు, చేతులు విరిగిపోతే పర్లేదని తాను చెప్పినట్లు ప్రచారం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ మీడియా ఎదుట తన క్యారెక్టర్ అసాసినేషన్ చేశారని బన్నీ చెప్పుకొచ్చారు. ఏదేమైనా తాను ఉన్నప్పుడు ఘటన జరిగిందని కాబట్టి బాధిత కుటుంబానికి క్షమాపణలు చెబుతున్నట్లు అల్లు అర్జున్ తెలిపారు.

# అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతలకు సీఎం వార్నింగ్



● కొడంగల్ లో కంపెనీలు పెట్టొద్దా ఉద్యోగాలు ఇవ్వొద్దా ● అభివృద్ధిని అడ్డుకుంటున్నారు ● బిఆర్ఎస్ నేతలు దొంగలకు సద్దులు మోస్తున్నారు ● నల్లగొండలో క్లోరైడ్తో కాళ్లు చేతులు వంకర పోతున్నాయి ● ఎస్ ఎల్ బి సి ని పదేళ్లు పడుకోబెట్టారు ● రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎవరినైనా కలుస్తా ● అభివృద్ధిని విధ్వంసం చేయాలని చూస్తే క్రూర మృగాలను బంధించినట్లు బంధిస్తా ● సీఎం రేవంత్ రెడ్డి ● మూసి ప్రక్షాళన చేయవద్దా

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కొడంగల్‌లో కంపెనీలు పెట్టొద్దా, ఉద్యోగాలు ఇవ్వవద్దా, మెడికల్ చదువులు వద్దా. అభివృద్ధికి అడ్డుపడితే తొక్కుకుంటూ పోతా అని అందుకే అంటున్నా. అన్నీ వద్దు అన్నాక అభివృద్ధి పథంలో నడిపించడం ఎట్లా సాధ్యం అవుతుంది. దొంగలకు సద్దులు మోస్తున్నారు. అంటూ సీఎం రేవంత్ మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు. లగచర్ల ఘటనపై అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ కొడంగల్ ప్రజలకు నా జీవితాంతం ఏం చేసినా తక్కువే. స్వాతంత్ర్యం వచ్చాక కొడంగల్ నుంచి ఒక్కరూ మంత్రి కాలేదు. నాకు సీఎంగా అవకాశం వచ్చింది. కొడంగల్ నియోజకవర్గంలో చదువుకున్న వాళ్లకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని నేను అనుకోవడం తప్పా. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌కు కూతవేటు దూరంలో ఉన్న ముచ్చర్లలో ఫార్మా సిటీ పెట్టడం తప్పు కాదు. సాగు, త్రాగు నీరు లేని చోట భూములు తీసుకుంటే తప్పా. నాలుగు గ్రామాల్లో భూసేకరణ చేసి కంపెనీలు తేవాలని అనుకున్నా. కోట్ల రూపాయలు పంపించి, మందు తాగించి దాడులు చేయించారు. అధికారులు వెళ్తే రాళ్లు, రప్పలతో దాడులు చేయించారు. కొడంగల్‌లో కంపెనీలు పెట్టొద్దా, ఉద్యోగాలు ఇవ్వవద్దా, మెడికల్ చదువులు వద్దా. అభివృద్ధికి అడ్డుపడితే తొక్కుకుంటూ పోతా అని అందుకే అంటున్నా. అన్నీ వద్దు అన్నాక అభివృద్ధి పథంలో నడిపించడం ఎట్లా సాధ్యం అవుతుంది. దొంగలకు సద్దులు మోస్తున్నారు. నల్లమల అడవుల నుంచి కూరమృగాల మధ్య నుంచి వచ్చాను. గుంటూరు విజ్ఞాన్‌లో చదువుకుని రాలేదు. సామాన్యుడిగా వచ్చాను. అయ్య పేరు చెప్పుకుని రాలేదు. ఎమ్మెల్యేలను ఒత్తిడి చేసి సియోల్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పంపించలేదు. కాళ్లల్లో కట్టె పెట్టి అడ్డంపడుతున్నారు" అంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కేసీఆర్ ట్రైనింగ్ ఇదేనా..**

నల్గొండ జిల్లా ఏం పాపం చేసిందని.. ఫ్లోరైడ్‌తో నల్గొండ జిల్లాలో కాళ్ళు, చేతులు వంకర పోయాయన్నారు. ఎస్ఎల్‌బీసీని పదేళ్లు పడుకోబెట్టారని విరుచుకుపడ్డారు. మూసీ ప్రక్షాళన చేయవద్దా అని ప్రశ్నించారు. 'కేసీఆర్ మీకు ఇచ్చిన ట్రైనింగ్ ఇదేనా. విధ్వంసం చేయాలని చూసినా, బరితెగించినా క్రూరమృగాలను బంధించినట్లు ఎలా బంధించాలో ప్రభుత్వానికి తెలుసు. 21 ఏళ్ళు అనుభవం ఉందని స్పీకర్ పై దాడికి వెళతారా. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు ఉండాలి. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎక్కడికైనా వస్తా ఎవరినైనా కలుస్తా" అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

అల్లు అర్జున్‌పై సీఎం రేవంత్ షాకింగ్ కామెంట్స్

హరీష్‌వి తప్పుడు లెక్కలు..

తాము జన్వాడలోనో, మొయినాబాద్‌లోనో ఫాంహౌస్ కట్టుకోలేదన్నారు సీఎం. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కట్టడం కోసమే అప్పులు చేయాల్సి వస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇన్ని లక్షల కోట్లు అప్పులు చేయకపోతే.. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు ఉండేవి కాదని.. బిల్లులు ఆగేవి కాదన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు ఉరేసినా తప్పులేదన్నారు. ఇష్టారీతిన అధిక వడ్డీ రేట్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు తెచ్చిందని మండిపడ్డారు. వడ్డీ శాతం తగ్గించమని ఆర్థిక శాఖ మంత్రి కాళ్ళు పట్టుకునే పరిస్థితి వచ్చిందన్నారు. "మా ప్రభుత్వం ఏర్పాటు నాటికి రాష్ట్ర అప్పు 7 ,11,911 కోట్లు. నేటికి రాష్ట్ర అప్పు రూ.7,22,788 కోట్లు. కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష కోట్లు అప్పు చేసిందని హరీష్ రావు అంటుంటున్నారు. కానీ మేము చేసిన అప్పు కేవలం రూ.11 వేల కోట్లే. సంవత్సరంలో మేము ఏం చేయలేదని విమర్శిస్తున్న బీఆర్ఎస్... పదేళ్ళలో ఒక్క హాస్టల్‌కైనా పర్మినెంట్ బిల్డింగ్ కట్టారా.. బాత్రూమ్‌లు లేక.. నీళ్లు తాగితే బాత్రూమ్ వస్తుందని ఆడ పిల్లలు నీళ్లు తాగడం లేదు. 200 శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం.. మేము భూములు అమ్మి.. కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడం లేదు. 19 కార్పోరేషన్‌ల పేరు మీద రూ.1,29,650 కోట్ల అప్పు బీఆర్ఎస్ చేసింది. కార్పోరేషన్‌లలో చేసిన అప్పుకు.. కార్పోరేషన్‌లే అప్పు కడతాయని అగ్రిమెంట్ చేసుకున్నారు. హరీష్ రావు తప్పుడు లెక్కలు చూయించారు. రాష్ట్రాన్ని బీఆర్ఎస్ బొందల గడ్డగా మార్చింది. తప్పుడు లెక్కలు చూపించి.. అధిక అప్పులు తెచ్చారు.. ఇప్పుడు ఆ తప్పుడు లెక్కలనే తమ గొప్పగా చెప్పుకుంటున్నారు" అంటూ సీఎం రేవంత్ వ్యాఖ్యలు చేశారు.

**అబద్దాల సంఘం అధ్యక్షుడు ఎక్కడ.. రేవంత్ సంచలన వ్యాఖ్యలు**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా కీలక ప్రకటన చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలకు పోవడం వల్ల అనర్హులకు ఆయాచిత లబ్ధి జరిగిందని అన్నారు. అవుట్‌లకు, రాజీవ్ రహదారి, శ్రీశైలం హైవే, క్రషర్లు, మైనింగ్ భూములకు కూడా రైతు బంధు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ శాసనసభలో రైతు భరోసాపై జరిగిన స్వల్పకాలిక చర్చపై ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి సమాధానం ఇస్తూ ప్రతిపక్ష నాయకుల వైఖరిని తప్పుపట్టారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన పాపాలను చదవడం తనకు శిక్షగా మారిందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలుచేస్తామని మరోసారి స్పష్టం చేశారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించారు. అన్ని పార్టీలు, ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయాలు తీసుకుని రైతు భరోసా పథకం విధివిధానాలు రూపొందించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. విధివిధానాలు రూపొందించి రైతు భరోసా మార్గదర్శకాలను త్వరలోనే విడుదల చేస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన రైతుబంధు పథకంలో.. వ్యవసాయం చేసేవారికి వారికి పెట్టుబడి సహాయం అని స్పష్టంగా పేర్కొందని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలకు పోవడం వల్ల అనర్హులకు ఆశించినంత లాభం చేకూరలేదన్నారు. సాగుచేయని భూములకు రూ. 22,606 కోట్లు రైతుబంధు ద్వారా అందిందన్నారు. లేఅవుట్‌లకు, రాజీవ్ రహదారి భూములకు, శ్రీశైలం హైవే, క్రషర్లు, మైనింగ్ భూములకు రైతు బంధు సహాయం అందించారని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొందరు దొంగ పాస్ పుస్తకాలు తయారు చేసి రైతుబంధు సహాయం పొందారని గుర్తుచేశారు. గత ప్రభుత్వ పెద్దల అనుచరులు, బంధువుల పేర్లతో రూ.వేల కోట్ల ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టారని ఆరోపించారు. 80వేల పుస్తకాలు చదివినవారు వచ్చి రైతు భరోసాపై సలహా ఇస్తారనుకున్నామంటూ కేసీఆర్‌పై సెటైర్లు వేశారు. మీరు కాదు మాకు ఆదర్శం.. మిమ్మల్ని ఆదర్శంగా తీసుకుంటే మేము ఇక్కడ ఉండేవారం కాదంటూ కేసీఆర్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు. వ్యవసాయదారులు మాకు ఆదర్శం. బీఆర్ఎస్ చిత్ర, విచిత్ర వ్యవహారాలను ప్రజలు గమనిస్తున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలో మీ సూచనలు చెప్పండి. అబద్దాల సంఘం అధ్యక్షుడు సభకు రాలేదు. ఉపాధ్యక్షుడు సభకు వచ్చి రైతు ఆత్మహత్యల పై అబద్ధాలు చెబుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతు ఆత్మహత్యల్లో భారతదేశం రెండో స్థానంలో..

"2014లో 898 మంది, 2015లో 1358, 2016లో 632 మంది మొత్తంగా 3వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని రేవంత్ రెడ్డి శాసనసభలో తెలిపారు. 2014 నుంచి16 మధ్య %చీజ=దీ% ప్రకారం రైతు ఆత్మహత్యల్లో భారతదేశం రెండో స్థానంలో ఉందన్నారు.

# రాష్ట్రానికి ఉపరాష్ట్రపతి రాక

### 25 26 తేదీలలో పర్యటన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఈ నెల 25, 26వ తేదీలలో రెండు రోజుల పాటు భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ రాష్ట్ర పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శనివారం తెలంగాణ సచివాలయంలో ఉన్నతస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి 25వ తేదీన మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి ఐ సి ఏ ఆర్-కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శిస్తారని, అక్కడే సేంద్రీయ విధానంలో సాగు చేస్తున్న 500 మంది రైతులతో ముఖాముఖిలో పాల్గొంటారని సీఎస్ తెలిపారు. 25వ తేది రాత్రి కన్హా శాంతివనంలో బస చేస్తారని తెలిపారు. రాష్ట్రపతి పర్యటన జరిగే రెండు రోజుల పాటు బ్లూ బుక్ ప్రకారం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రంగా రెడ్డి, మెదక్ జిల్లా కలెక్టర్ లు, ఉప రాష్ట్రపతి కార్యాలయంతో, రాష్ట్రంలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుని పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సీ ఎస్ ఆదేశించారు. పోలీసు శాఖ పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్, బందోబస్త్ చేయాలని డిజిపిని ఆదేశించారు. ఈ పర్యటనలో సరిపడా వైద్య సిబ్బందితో వైద్య సౌకర్యాలు కల్పించాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. భారత ఉపరాష్ట్రపతి ప్రయాణించే దారిలో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని రోడ్లు భవనాల శాఖకు సూచించారు. అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని టీఎస్ఎస్‌పీడీసీఎల్ యం.డిని ఆదేశించారు. అదే విధంగా అగ్నిమాపక శాఖ విభాగం తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. 26వ తేదీ ఉదయం ఢిల్లీకి తిరుగు ప్రయాణం వరకు సంబంధిత విభాగాల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సి.ఎస్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఎండీ ముషారఫ్ అలీ, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హరీష్, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు, రంగా రెడ్డి, మెదక్ జిల్లాల కలెక్టర్లు, అధికారులు, ఆర్.జి.ఐ ఎయిర్పోర్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మూసీకి పోదాం రా..

● బావ బామ్మర్దికి సవాల్ విసురుతున్నా ● బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మూసీ మురుగు నుంచి నల్గొండ జిల్లాకు విముక్తి కల్పిద్దామంటే బీఆర్ఎస్ కాళ్లలో కట్టెలు పెడుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తా అంటే వద్దు అంటారు.. ఫ్యూచర్ సిటీ వద్దు అంటారు.. రుణమాఫీ వద్దు అంటారు.. ఇండస్ట్రీ పెడతా అంటే వద్దు అంటారు.. ఏం చేయాలి మరి అని ముఖ్యమంత్రి మండిపడ్డారు. తాను నల్లమల నుండి వచ్చానని ఇక్కడ తొక్కితే అక్కడికి పోయారు వాళ్ళు అని బీఆర్ఎస్ పై ఫైర్ అయ్యారు. తనకు గుంటూరులో చదువుకున్న తెలివి తేటలు లేవని.. సామాన్యుడి తెలివి తేటలు ఉన్నాయన్నారు. ఓల్డ్ సిటీ కాదు.. అది ఒరిజినల్ సిటీ దాని అభివృద్ధి గురించి ఎవరికీ పట్టదు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అక్బరుద్దీన్ ఒవైసీ చాలా రోజులుగా ఓల్డ్ సిటీ గురించి అడుగుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కూడా కొందరు మంచి వాళ్ళు ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కానీ విధిలేని పరిస్థితిలో అక్కడ ఉన్నారు.. వాళ్ళు తనకు కావాల్సిన వాళ్ళేనని చెప్పారు. నల్గొండ ఎస్ఎల్బీసీని పదేళ్లు పడుకో బెట్టారని సీఎం ఆరోపించారు. బావ బామ్మర్దిలకు సవాల్ చేస్తున్నా.. రా మూసీకి పోదామన్నారు. తాను.. రాజగోపాల్ రెడ్డి వస్తామని చెప్పారు. గన్‌మెన్లు లేకుండా పోదామని సీఎం అన్నారు. 21 ఏండ్లు అనుభవం అని చెప్పుకుంటున్నారు.. ఆయన అనుభవం స్పీకర్ మీద దాడి చేస్తారా..? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

# కాంగ్రెస్ నేతల తీరు అబద్దాలమయం

●కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు మాట్లాడుతున్నారు ●ప్రయాణికుల తాకిడి తగ్గించేందుకు ● కొత్త రైల్వే స్టేషన్లు ● అధునాతనంగా రైల్వే స్టేషన్లు అభివృద్ధి ● తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి గురించి ● కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుంది ● అంబేద్కర్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ వారికి లేదు ● బిజెపి ఎంపీ ఈటల రాజేందర్





తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తో పాటు వారి ఎంపీల తీరు అబద్దాలమేమని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. శనివారం కేంద్ర ప్రభుత్వం సమయంలో మంజూరై జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమా ప్రాంతాలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్ లలో ప్రయాణికుల తాకిడి ఎక్కువ అవ్వటం వలన రాకపోకలకు ఇబ్బంది అవుతుంది, కాబట్టి నరేంద్ర మోడీ చర్లపల్లి లో గొప్ప రైల్వే స్టేషన్ నిర్మాణం కావాలని, ఈ ప్రాంతాన్ని ఎంచుకొని రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోయినా పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతో 500 కోట్ల రూపాయలతో చర్లపల్లి రైల్వే స్టేషన్ నిర్మాణాన్ని చేశారు. వారం రోజులుగా మా నాయకత్వం అంతా కూడా రైల్వే అధికారులతో, రాష్ట్ర ప్రభుత్వంతో సమీక్షించి ఇక్కడ ఏర్పాట్లను పర్యవేక్షించారు. డిసెంబర్ 28వ తారీఖున కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా ఈ రైల్వే స్టేషన్ ని తెలంగాణ ప్రజలకు అంకితం చేయబోతున్న సందర్భంగా ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులకు అంబేద్కర్ గురించి మాట్లాడే అర్హత లేదని పార్లమెంట్ సాక్షిగా నరేంద్ర మోడీ వంద కారణాలు చెప్పారు. అంబేద్కర్ ను అవమానపరిచింది, ఓడగొట్టడానికి ప్రయత్నించింది, వారిని బయటకు పంపించింది కాంగ్రెస్ పార్టీ. అంబేద్కర్ గారు ప్రవచించిన సామాజిక న్యాయాన్ని వ్యతిరేకించి, అనగారిన వర్గాలకు, జాతులకు రిజర్వేషన్ ఇస్తే వ్యతిరేకించిన మీరు అంబేద్కర్ గారి పేరు చెప్పుకోవడానికి ఒక్క శాతం కూడా అర్హత లేదు. దొంగే దొంగ అన్నట్లుగా కొంగ జపం చేసే ప్రయత్నం చేస్తున్నారు. వాస్తవ చరిత్ర దేశ ప్రజానీకానికి తెలుస్తుంది కాబట్టి దాన్ని తట్టుకోలేక కావాలనే పార్లమెంటు ముందే రాహుల్ గాంధీ బిజెపి ఎంపీలపై దాడి చేశారు. పార్లమెంట్ సాక్షిగా దీన్ని తీవ్రంగా ఖండించాం అని అన్నారు.

# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ సంఘం ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొని తమ పూర్తి మద్దతును ప్రకటించిన పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరియు ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లను వెంటనే మినిమం టైమ్ స్కేల్ మరియు ఉద్యోగ భద్రతను కల్పించాలనీ డిమాండ్ చేశారు. సిఆర్టి ల సర్వీసులను క్రమబద్ధీకరించాలి ప్రతి నెల ఒకటవ తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించేలా కృషి చేస్తానని అన్నారు. మహిళ సి ఆర్ టి లకు వేతనం వేతనంతో కూడిన 120 రోజుల ప్రసూతి సెలవులను వర్తింపచేయాలనీ ప్రమాదాల బారిన పడి ప్రాణాలిక కోల్పోయిన సిఆర్టి లకు 25 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలనీ డిమాండ్ చేశారు. 61 సంవత్సరాలు నిండిన సి ఆర్ టి లకు 20 లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ను అందించాలి కోరారు. సిఆర్టి ల అందరికీ హెల్త్ కార్డు సౌకర్యాల్ని అందించేలా కృషి చేయాలని కోరారు. మహిళా సిఆర్టి ల పిల్లల సంరక్షణ కోసం వేతనంతో కూడిన చైల్డ్ కేర్ లీవ్స్ ఇప్పిచేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం అనంతరం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష అభియాన్ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొని వారికి మద్దతు తెలిపారు. తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కై 11రోజు నిరవధిక సమ్మె చేస్తున్న తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను కలసి తన పూర్తి మద్దతును తెలిపిన ధర్నాలో పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ట్రస్మా అధ్యక్షులు రాజేశ్వర్ రావు ,ఎండి షబ్బీర్, ఎండి రైస్ అదిలాబాద్ ట్రస్మ బాధ్యులు జహంగీర్ ,పటాస్కర్, అమీరుద్దీన్, ఎండి ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.


# అసెంబ్లీలో బీసీలకు నో ఛాన్స్



● ఎమ్మెల్యేలు గెలుపొందినా మాట్లాడేందుకు బీసీ నేతలకు అవకాశాలు కరువు ● టిఆర్ఎస్ లో బావ బామ్మర్దిల హవా ● అధికార పార్టీలో ఒకరిద్దరు మినహా అగ్ర కులాల గొంతులే ● మహిళలకు సైతం అవకాశం ఇవ్వని పార్టీలు ● బిజెపి, ఎంఐఎం పార్టీలలో మహిళలే కరువు ● 50% పైగా జనాభా ఉన్నప్పటికీ ఎమ్మెల్యేల ప్రాతినిధ్యమే అంతంత ● మాట్లాడేందుకు అవకాశం ఇవ్వని అధికార విపక్ష పార్టీలు ● నిరాశ నిస్పృహల్లో బీసీ ప్రజా ప్రతినిధులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో అగ్రకుల రాజకీయం రాజ్యమేలుతోంది రాష్ట్రంలో 50% పైగా బీసీ జనాభా ఉన్నప్పటికీ అన్ని రాజకీయ పార్టీల్లో కలిపి బీసీల ప్రాతినిధ్యమే జనాభా దామాషాకు అనుగుణంగా లేదు. దేశవ్యాప్తంగా బీసీ గణన చేపడతామని ప్రకటించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే ప్రారంభించింది. సమాజంలో ఎవరు ఎంత వారికంత అన్న విధంగా కాంగ్రెస్ పార్టీ అధినేత ఎంపీ రాహుల్ గాంధీ ప్రకటించిన నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా దేశంలోనే మొట్ట మొదటిసారిగా సర్వే ప్రారంభించింది. ఒకవైపు సర్వే ప్రారంభం మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో బీసీ వాదం బలంగా వినిపించేందుకు రాష్ట్రంలోని బీసీ నేతలు పార్టీలకు అతీతంగా వ్యవస్థలకు అతీతంగా ఉద్యమాన్ని ప్రారంభించారు. ఇలాంటి తరుణంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన తీన్మార్ మల్లన్న సైతం బీసీల పట్ల పార్టీ తీరును ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర శాసనసభలో నిన్నటి వరకు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సైతం పాలకపక్షం ప్రతిపక్షం పలు సమస్యలపై ప్రస్తావించేందుకు బీసీ ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించకపోవడం రాజకీయ పార్టీల స్వార్థానికి సాక్ష్యంగా నిలిచింది. ప్రధాన ప్రతిపక్షంలో ఒకరిద్దరు తప్ప 90 శాతం సమయాన్ని బిఆర్ఎస్ కు చెందిన మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు టి హరీష్ రావు, కల్వకుంట్ల తారక రామారావు లే మాట్లాడడం జరిగింది. పాలక పక్షం తరఫున విప్ లతో పాటు ముగ్గురు నలుగురు కంటే మాట్లాడడానికి అవకాశం ఇవ్వకపోవడం అగ్రవర్ణ ఆధిపత్యానికి నిదర్శనంగా కనిపించింది. ఇక భారతీయ జనతా పార్టీ, ఎంఐఎం, సిపిఐ తరపున ఒక ఎమ్మెల్యే కూడా మహిళ లేకపోవడంతో అవకాశాలే దక్కలేదు. ఇక మండలి విషయంకొస్తే అధికార పక్షానికి చెందిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడారు. అక్కడ కూడా మండలి పక్షాన టిఆర్ఎస్ కు చెందిన నాయకుడు మధుసూదనా చరి కంటే ఎక్కువగా టిఆర్ఎస్ కు చెందిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుమార్తె కల్వకుంట్ల కవిత మాట్లాడారు. అయితే అత్యధిక శాతం జనాభా ఉన్న బీసీలకు శాసనసభలో శాసన మండలి లలో మాట్లాడడానికి అవకాశం ఇవ్వకపోవడంతో బీసీ మేధావుల్లో సర్వత్ర చర్చనీయాశంగా మారింది. ఈ చర్చలు గాలి వానగా మరి బీసీ ఉద్యమానికి మరో ఉరుములు మెరుపులుగా మారే అవకాశం సైతం లేకపోలేదు.

## హైదరాబాద్‌లో 100 అడుగుల ఎన్టీఆర్ విగ్రహం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో 100 అడుగుల ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు స్థలం మంజూరు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి అంగీకరించినట్లు టీడీపీ నేత టీడీ జనార్దన్ తెలిపారు. కాగా విగ్రహంతో పాటు ఎన్టీఆర్ నాలెడ్జ్ సెంటర్ కూడా ఏర్పాటు చేసి పర్యాటక కేంద్రంగా చేయనున్నారు.

## జేయన్టీయుహెచ్ క్రిస్మస్ వేడుకలు





తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో అంగరంగ వైభవంగా క్రిస్మస్ వేడుకలు శనివారం సాయంకాలం యూనివర్సిటీ యూజీసీ ఆడిటోరియంలో జరిగాయి ముఖ్య అతిథిలుగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు ప్రిన్సిపాల్ నర్సింహా రెడ్డి డైరెక్టర్ వసుమతి, దిలిప్ కుమార్ ప్రొఫెసర్లు ఉజ్వల రేఖ, సాహు చత్రపతి, యం. పద్మావతి మరియు హంసవేణి పాల్గొన్నారు డాక్టర్ జాన్ పాల్ క్రిస్మస్ సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో యూనివర్సిటీ బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాళేశ్వరం జ్యుడీషియల్ కమిషన్ గడువు ఫిబ్రవరి వరకు పొడిగింపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాళేశ్వరం ఎత్తిపోతల పథకం బ్యారేజిల్లో అవకతవకలపై న్యాయ విచారణ చేస్తున్న జస్టిస్ పీ.సీ.ఘోష్ కమిషన్ గడువును ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఈ నెల 31 వరకే కమిషన్కు గడువు ఉండటంతో మరో రెండు నెలల పాటు అంటే ఫిబ్రవరి 28వ తేదీ వరకు గడువు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఇరిగేషన్, కాడ్ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది మార్చిలో రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేయగా, ఏప్రిల్ నుంచి విచారణ ప్రక్రియ ప్రారంభించింది. తొలుత కమిషన్ కు 100రోజుల గడువు నిర్ధేశించారు. అనంతరం ప్రతి రెండు నెలలకు ఒకసారి పొడిగిస్తూ వస్తున్నారు. విచారణ కీలక దశకు చేరుకోగా..సాంకేతిక పరమైన విచారణను, ఆర్థిక, ప్రభుత్వ విధి విధానాల పరమైన విచారణను కమిషన్ పూర్తి చేసింది. ప్రస్తుతం ఆర్థిక, ఇరిగేషన్ శాఖల ముఖ్య కార్యదర్శులను కమిషన్ విచారించనుంది. మరో 15మంది కీలక అధికారులను విచారణకు పిలువనున్నారు. ఇప్పటికే 100మందికి పైగా వివిధ స్థాయి అధికారులను, ఇంజనీర్లను, ఈఎన్సీలను కమిషన్ ఘోష్ విచారించారు. వివిధ పార్టీలు, సంస్థల ప్రతినిధులను కూడా విచారించింది. గత ప్రభుత్వంలో అధికారంలో కీలకంగా ఉన్న ఇద్దరిని కూడా నోటీసులు ఇచ్చి విచారణకు పిలుస్తారని సమాచారం. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీలు, పంప్ హౌస్ ల నిర్మాణాలు, డిజైన్లు, నిధుల ఖర్చు వంటి వాటిల్లో జరిగిన అక్రమాలపై ఘోష్ కమిషన్ కీలక సమాచారంతో ఆధారాలను సిద్ధం చేసినట్లుగా తెలుస్తోంది. కాగ్, ఎన్డీఎస్‌ఏ నివేదికలు కూడా విచారణలో కీలకంగా ఉన్నాయి.

రైతులు, ఉద్యాన పంటల రైతులకు గమనిక

Manshya®

మాన్షా ఫర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్

గేట్ నెం. 691, మిల్కట్ నెం. 2476, ఆఫ్ సస్వాడ్ రోడ్, వడ్కి, హవేలీ తాలూకా, పూనే జిల్లా, మహారాష్ట్ర, పిన్ కోడ్: 412308. ఫోన్: 9011001890, E-mail: manshya@gmail.com

భారత ప్రభుత్వ వ్యవసాయ మరియు సహకార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ జారీ చేసిన నాటి ఆర్డర్ నెం. 2900 (E), అక్టోబర్ 24, 2015 ప్రకారం మన్షా ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు 100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువుల గ్రేడ్‌లను మహారాష్ట్ర మరియు తెలంగాణ రాష్ట్రాలలో విక్రయించాలని భావిస్తోంది.

1) NPK 20:20:00
2) NPK 20:20:10
3) NPK 11:44:11
4) NPK 00:60:20
5) NPK 14:48:00
6) NPK 00:09:46 + S-12%, Mo-0.04%
7) NPK 00:40:37
8) NPK 05:28:18 + Mg-2%, S-8%
9) NPK 20:15:10
10) NPK 13:05:26
11) NPK 05:55:15
12) NPK 07:00:25 + Ca-10% + B 0.5%
13) NPK 10:05:20 + Ca-4%+Mg-2%+S-2% + B-0.5%
14) NPK 06:27:00 + Mg-2%+S-6%+Mn-3% + Zn-5%+B-0.5%+Mo-0.12%

పై చూచిక లోని అన్ని గ్రేడ్లు ఈ క్రింద తెలిపిన శాతాలను కలిగి ఉండాలి :
1) తేమశాతం బరువులో గరిష్ఠంగా 0.5%
2) మొత్తం క్లోరైడ్ శాతం బరువులో గరిష్ఠంగా 1.5
3) నీటిలో కరగని శాతం బరువులో గరిష్ఠంగా 0.5
4) (Nacl) సోడియం లవణ శాతం బరువులో గరిష్ఠంగా 0.5
5) (Pb) lead శాతం బరువులో గరిష్ఠంగా 0.003
6) (Cd)Cadmium శాతము బరువులో గరిష్ఠంగా 0.0025
7) Arsenic(As) శాతము బరువులో గరిష్ఠంగా 0.01

# సంపాదకీయం

editpage@suryaa.com

మానవులందరం ఒకే కుటుంబానికి చెందినవారమనే భావనను గుర్తు చేయడంలో, ప్రపంచ శాంతి, ఐకమత్యం, సమానత్వం కోసం కృషి చేయడంలో కీలక పాత్ర పోషించే ప్రత్యేకమైన రోజు అంతర్జాతీయ మానవ సంఘీభావ దినోత్సవం. ఈ దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 20న ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారు. 2005లో ఐక్యరాజ్య సమితి ప్రధానసభ ఈ దినోత్సవాన్ని అధికారికంగా గుర్తించి, ప్రజల మధ్య మానవతా విలువలను, సహకారాన్ని, సంఘీభావాన్ని ప్రోత్సహించడానికి ఇది ఒక ఆవశ్యకమైన చర్యగా నిలిచింది.

మానవ సంఘీభావం అనేది వ్యక్తుల మధ్య సహానుభూతి, సహకారం, స్నేహభావానికి ప్రతీక. ఇది ఒకరి బాధలను మరొకరు పంచుకోవడం, ఇతరుల సమస్యలను పరిష్కరించేందుకు కలిసికట్టుగా కృషి చేయడం, సమాజంలోని అన్ని వర్గాలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడానికి ప్రయత్నించడం.

అన్ని వ్యక్తులు సమానమని గుర్తించి, వారి హక్కులను కాపాడటానికి కృషి చేయడం. సాంఘిక అవగాహన పెంపొందించడం: విభిన్న మతాలు, జాతులు, సంస్కృతుల మధ్య ఐకమత్యాన్ని పెంపొందించడం. మానవతా విలువలు పెంచడం: సహనము, సహకారం, మరియు పౌర సమాజానికి అనుకూలంగా వ్యవహరించ డంలో ప్రేరణ అందించడం. మానవతా

## ప్రజల మధ్య ఐకమత్యం అవసరం

విలువలను ప్రోత్సహిస్తూ ప్రపంచంలో అన్యాయాలు, అసమానతలు, వివక్షలను అరికట్టడానికి నడిపిస్తుంది. సమాజం లోని పేదరికం, నిరక్షరాస్యత, లింగ వివక్ష సమస్యలను పరిష్కరించడానికి అంతర్జా తీయ మానవ సంఘీభావం అవసరమవుతుంది. జాతి, మతం, లేదా జాతీయతతో సంబంధం లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించడంలో ఈ దినోత్సవం కీలక పాత్ర పోషిస్తుంది.

అంతర్జాతీయ మానవ సంఘీభావ దినోత్సవం ప్రారంభానికి ప్రేరణ ఐక్యరాజ్య సమితి సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన (1948) నుండి వచ్చింది. ఈ ప్రకటన ప్రతి మనిషికి సమాన హక్కులు కల్పించాలని, వారి మధ్య స్నేహభావాన్ని పెంపొందించాలని సూచించింది.

2005లో ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా అనేక సంక్షోభాలు, నిరాశలు, మరియు హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన ఘటనలు ఈ దినోత్సవానికి పునాది రాయి.

ప్రపంచ వ్యాప్తంగా సెమినార్లు, సమావేశాలు, చర్చలు నిర్వహిస్తారు. వీటిలో మానవ హక్కులు, సామాజిక సమస్యలు, ఐకమత్యం గురించి చర్చిస్తారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు: పేద ప్రజలకు ఆహారం, నిత్యావసరాలు అందించడం, అనాథల కోసం సహాయ శిబిరాలు ఏర్పాటు చేయడం వంటి సేవా కార్యక్రమాలు చేపడతారు. సామాజిక మాధ్యమాల ప్రచారం: సామాజిక మాధ్యమాల్లో ట్యాగ్స్ ఉపయోగించి ఈ దినోత్సవం పట్ల అవగాహన పెంచుతారు. ప్రభుత్వ చర్యలు: పలు దేశాలు ప్రభుత్వ స్థాయిలో పేదరిక నిర్మూలన, ఆరోగ్య కార్యక్రమాలు, మరియు విద్యా సంస్కరణలకు దారితీసే విధానాలను ప్రకటిస్తాయి.

ఇప్పుడు, ప్రపంచం నానాటికీ సంక్షోభాలను ఎదుర్కొంటూ ఉంది %-% పేదరికం, వలసలు, ప్రకృతి వైపరీత్యాలు, వివిధ రకాల హక్కుల ఉల్లంఘనలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో... సమాజాన్ని ఐక్యంగా నిలిపే మార్గం: మానవ సంఘీభావం ప్రపంచం లోని ప్రతి సమస్యకు సమాధానం కావచ్చు. ఐకమత్యం కోసం చర్యలు: ఈ దినోత్సవం ప్రపంచం లోని ప్రజల మధ్య ఐకమత్యాన్ని సృష్టించడానికి ఒక వేదికగా మారుతుంది. ప్రతీ వ్యక్తి ఈ దినోత్సవం సందర్భంగా తమవంతుగా సంఘీభావాన్ని చాటిచెప్పాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# జమిలీతో ఎన్నికల వ్యవస్థ సంస్కరించినట్లా?

■ వన్ నేషన్ -వన్ ఎలెక్షన్ అనే నినాదం ■ 129 వ రాజ్యాంగ సవరణ తో దేశమంతా ఒకే పర్యాయం ఎన్నికలు ■ జాయింట్ పార్లమెంట్ కమిటీ కి జమిలి బిల్లు ■ 90 రోజుల్లో తిరిగి ఉభయ సభల ముందుకు బిల్లు ■ ఎన్డిఏ తహతహలకు ఇండియా అడ్డుకట్టలు ■ కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే జమిలి బిల్లు అటకెక్కే అవకాశం




కైలసాని శివప్రసాద్
9440203999

వన్ నేషన్ -వన్ ఎలెక్షన్ అనే నినాదంతో 129 వ రాజ్యాంగ సవరణ ద్వారా దేశమంతా ఒకే పర్యాయం ఎన్నికలు జరపాలని కేంద్ర ప్రభుత్వం చాలా వేగంగా అడుగులు వేస్తూ ఉండడం గమనార్హం.అందులో భాగంగా ఉభయ సభల్లో జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టేందుకు అవసరమైన అనుమతి కొరకు ఇటీవల పార్లమెంటు లో జరిగిన ఓటింగ్ లో 467 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ ఓటింగ్లో 269 మంది సభ్యులు బిల్లుకు అనుకూలంగా 198 మంది సభ్యులు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం జరిగింది. దీంతో పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు అనుకూలంగా మెజారిటీ సాధించడంతో జమిలి బిల్లును జాయింట్ పార్లమెంట్ కమిటీ కి కేంద్ర ప్రభుత్వం పంపింది. 90 రోజుల్లో ఉభయ సభల ముందుకు ఈ బిల్లు తిరిగి రానుంది. ఉభయ సభల్లో సంపూర్ణ మద్దతు పొంది సుమారు 18 రాజ్యాంగ సవరణలు జరిగినప్పుడే జమిలి ఎన్నికల బిల్లు అమలులోకి వచ్చే అవకాశం ఉంది. బిల్లులో పొందుపరచిన ప్రకారం అంతా సవ్యంగా 2029 సంవత్సరం లోపు జరిగితేనే 2034 లో దేశమంతా ఒకే పర్యాయం ఎన్నికలు జరిపే అవకాశం ఏర్పడుతుంది. 2029 లోపు సవ్యంగా జరగకుంటే జమిలి ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. ఆలోపు కాంగ్రెస్ పార్టీ సారధ్యంలోని ఇండియా కూటమి కేంద్రంలో అధికారంలోకి వస్తే జమిలి బిల్లు అటకెక్కే అవకాశాన్ని తోసిపుచ్చలేము. జమిలి బిల్లు ఆచరణతో పాటూ పలు అంశాలపై దేశవ్యాప్తంగా అధికభాగం ప్రజలకు, ప్రజాస్వామ్య వాదులకు, రాజకీయ పార్టీలకు అనేక అనుమానాలు ఉన్నాయి. దేశమంతా ఒకే పర్యాయం జమిలి ఎన్నికలు జరిగి ఒకవేళ కేంద్రంలో ఏ రాజకీయ పార్టీకి అధికారం చేపట్టేందుకు అవసరమైన సంపూర్ణ మెజారిటీ రాకుంటే అప్పుడు పరిస్థితి ఏంది ? అప్పుడు రాష్ట్ర ప్రభుత్వాల పరిస్థితి ఏంది ? దేశమంతా ఎన్నికలు జరిగి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన కొద్దికాలం తరువాత అదే పార్టీ అధికారం కోల్పోతే అప్పుడు పరిస్థితి ఏంది ? అప్పుడు రాష్ట్ర ప్రభుత్వాల పరిస్థితి ఏంది ? దేశమంతా ఒకే పర్యాయం జరిగిన ఎన్నికల్లో ఏదైనా రాష్ట్రంలో అధికారం చేపట్టేందుకు ఏ పార్టీకి సంపూర్ణ మెజారిటీ రాకుంటే అప్పుడు పరిస్థితి ఏంది? ఏ రాష్ట్రంలోనైనా అధికారంలో ఉన్న పార్టీ కొద్ది కాలం తరువాత అధికారం కోల్పోతే అప్పుడు పరిస్థితి ఏంది ? సమాజంలో ఉన్న ఇటువంటి అనేక అనుమానాలపై యుద్ధప్రాతిపధికన స్పష్టత ఇవ్వవలసిన బాధ్యత కచ్చితంగా జమిలి ఎన్నికలకు కర్త, కర్మ, క్రియ గా భావించే ప్రధాని నరేంద్ర మోడి మరియు ఈ బిల్లును సమర్థించే నాయకులు, పార్టీలపై అధికంగా ఉందనేది నిర్వివాదాంశం. ఇటువంటి అనేక అంశాలను నివృత్తి చేయకుండా జమిలి బిల్లుపై ఏకపక్షంగా ముందుకుపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఏమాత్రం మంచిది కాదు. బిల్లులోని ప్రధాన అంశాలను ప్రజల ముందు ఉంచి వాటిపై ప్రజాభిప్రాయం స్వీకరించి ప్రజాభిప్రాయానికి తగ్గట్టుగా కేంద్రప్రభుత్వం అడుగులు వేయడం ప్రజాస్వామ్య పరిపుష్టికి నిదర్శనంగా భావింపవచ్చు. వరుస ఎన్నికలతో దేశంలో అభివృద్ధి కుంటు పడడం మరియు ప్రజాధనం ఎక్కువగా ఖర్చు అవుతున్నందు వలన దేశమంతా ఒకే పర్యాయం ఎన్నికలు జరపాలని నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెపుతూ ఉంది. జమిలి ఎన్నికల వలన ఒక శాతం మించి జిడిపి పెరుగుతుందని కూడా కేంద్రప్రభుత్వం వెల్లడించడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వ పెద్దలు చెపుతున్నట్లు జిడిపి పెరుగుదల విషయంలో శాస్త్రీయత మాత్రం కానరావడం లేదు. ప్రజాధనం విషయంలో క్రమశిక్షణ పాటించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఎంత ఉందో ప్రజలపై అంతే ఉందనేది నిర్వివాదాంశం. ఎటువంటి ఆటంకాలు లేకుండా రాజ్యాంగ, ప్రజాస్వామ్య బద్దంగా దేశమంతా ఒకే పర్యాయం ఎన్నికలు జరిపి ప్రజాధనం అధా చేసే పరిస్థితి వాస్తవంగా ఉన్నట్లయితే దానిని అడ్డుకునే వారు ఎవరూ లేరు. కానీ ఉద్దేశ్యం ఏదైనా జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై మాత్రం కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టత ఇవ్వకపోవడం ఆశ్చర్యకరం. జమిలి ఎన్నికలు కావాలని దేశంలోని ప్రజలు కోరుకుంటున్న దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. అదేసమయంలో సంస్కరణలు తీసుకువచ్చి ఎన్నికల వ్యవస్థను, ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని పటిష్ట పరచాలని యావత్తు భారతదేశం కోరుకుంటుంది. కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇవేమీ పట్టించుకోకుండా ఎన్నికల వ్యవస్థలో ఉన్న సర్వరోగాలకు జమిలి ఎన్నికలే నివారణి అన్నట్లు దేశవ్యాప్తంగా ఒకే పర్యాయం ఎన్నికలు జరిపేందుకు వేగంగా అడుగులు వేస్తూ ఉంది. భారతదేశ ప్రజాస్వామ్య విలువల గూర్చి, దేశ రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత గూర్చి సుదీర్ఘ సమయం పాటూ ఇటీవల ఉభయసభల్లో ప్రజాప్రతినిధులు చర్చలు చేపట్టారు. అదే ప్రజాప్రతినిధులు ఏమాత్రం భేషిజాలు లేకుండా ఒక పార్టీ ద్వారా గెలిచి సులభంగా, ఆశాస్త్రీయంగా ఇతర పార్టీలలోకి మారిపోతున్నారు. కొందరైతే ఒక పార్టీలో గెలుపొంది ఇతర పార్టీలోకి మారి మంత్రి పదవులు స్వీకరిస్తున్న వైనం ఇటీవలి కాలంలో ఎక్కువైపోయింది. ఇలా పార్టీలు మారిన వారందరూ తమ పదవీ కాలాన్ని ఎటువంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయంగా పూర్తి చేసుకుంటున్నారు. మరికొందరు ప్రజాప్రతినిధులు అధికారం దక్కకపోవడంతో ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలుగా భావించే చట్ట సభల్లోకి అడుగుపెట్టడం లేదు. కానీ వీరు జీతాలు,ఇతర అలవెన్సులు మరియు ప్రభుత్వం ద్వారా లభించే అన్ని సౌకర్యాలు పొందుతూ ఉండడం చర్చనీయాంశం. ఇటువంటి పరిణామాలన్నీ ప్రజాస్వామ్య విలువలను, దేశ రాజ్యాం గాన్ని అగౌరవ పరిచే అంశాలు అని కచ్చితంగా చెప్పవచ్చు. ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేసే ఇటువంటి అంశాలను సరిదిద్దే చర్యలు చేపట్టకుండా ఆచరణకు వీలవుతుందా ? లేదా ? అనేది స్పష్టత లేని జమిలి ఎన్నికల నిర్వహణకు కేంద్రం నడుంబిగించ డాన్ని ప్రజా స్వామ్యవాధులు జీర్ణించుకోలేకున్నారు. ఎన్నికల్లో ధన ప్రభావా న్ని అరికట్టడంలో ఎన్నికల సంఘం చాలాకాలం నుంచి ఘోరంగా విఫలమవుతూ ఉంది. ప్రస్తుతం శాసనసభకు పోటీచేయాలంటే 30 నుంచి 50 కోట్లరూపాయలు, పార్లమెంటుకు పోటీచేయాలంటే 70 నుంచి 100 కోట్ల రూపాయల వరకు అభ్యర్థులు ఖర్చు చేయవలసిన పరిస్థితి ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ పరిణామం వలన సేవాతాత్పరత కలిగిన సామాన్య మానవులు ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల వ్యవస్థలోని ఇటువంటి అనేక లోపాలను సరిదిద్దే చర్యలు చేపట్టి సంస్కరణలు తీసుకువచ్చి ఎన్నికల వ్యవస్థను పటిష్ట పరచమని దేశవ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు చాలా కాలంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతు న్నారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఇప్పటివరకు నామమాత్ర చర్యలు కూడా చేపట్టకపోవడం బాధా కరం. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే ఇటువంటి లోపాలు అత్యధి కంగా ఉన్న ఎన్నికల వ్యవస్థను సంస్కరించకుండా జమిలి ఎన్నికలు జరపడం ఎంతవరకు సబబు ? జమిలి ఎన్నికలు ఏవిధంగా ఆచరణ సాధ్యమో? ఏవిధంగా ప్రజలకు మేలు చేస్తాయో ? మేధావులకు సైతం అంతు చిక్కడం లేదు. కనుక ఇప్పటికైనా మొదట ఎన్నికల వ్యవస్థలోని లోపాలను తొలగించేటట్లు చర్యలు చేపట్టి తరువాత జమిలి ఎన్నికల ఆచరణకు ఉన్న సాధ్యాసాధ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజాస్వామ్య బద్దంగా, వాస్తవపరిస్థితికి అనుగుణంగా కేంద్రప్రభుత్వం అడుగులు వేస్తేనే దేశానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు అన్ని రకాలుగా మంచిది అని కచ్చితంగా చెప్పవచ్చు.

# అమిత్ షా వ్యాఖ్యలు బీజేపీ భవిష్యత్తుకు దెబ్బ

■ బీ.ఆర్ .అంబేద్కర్ ను కించపరచటం సహేతుకమా? ■ ఈ వ్యాఖ్యల వెనుక ఉద్దేశ్యం ప్రతిపక్షాల ను ప్రశ్నించడమే ■ దేశంలోని యావత్ ప్రజానికంలో ఆగ్రహావేశాలను రగించేవే ■ అవమానకర వ్యాఖ్యలను చేసిన అమిత్ షా కు ప్రధానీ సమర్ధనలా? ■ మోహన్ భాగవత్ హితవు మాట లు బీజేపీ నాయకుల కు పట్టవా?



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496

రాజ్యసభలో డాక్టర్ బీ.ఆర్ .అంబేద్కర్ ను కించపరుస్తూ కేంద్రీయ హోంమంత్రి అమిత్ షా చేసిన అవమానకర వ్యాఖ్యలు రాజకీయ వర్గాలలోనే కాక, మొత్తం భారత దేశమంతటా అశేష ప్రజానికంలో తీవ్ర కలకలానికి కారణమయ్యాయి. ప్రతిపక్ష పార్టీలు తరచుగా అంబేద్కర్ పేరు ఉపయోగించడంపై అమిత్ షా అసహనంతో ,ఆవేశంతో హేళనగా మాట్లాడుతూ, "అంబేద్కర్, అంబేద్కర్, అంబే ద్కర్ " అని మళ్ళీ మళ్ళీ చెప్పడం ఇప్పుడు ఒక ఫ్యాషన్గా మారింది. అంటూ... ఎత్తిపొడిచారు. "వాళ్లు (ప్రతిపక్షాలు) దేవుడి పేరును అన్ని సార్లు ఉచ్చరించి ఉంటే, పరలోకంలో స్థానం సంపాదించి ఉండేవారు," అని హేళనతో కూడిన ఉచిత సలహా కూడా ఇచ్చారు. ఈ వ్యాఖ్యల వెనుక ఉద్దేశ్యం ప్రతిపక్షాల వ్యూహాలను, తలంపులను ప్రశ్నించడం కావచ్చు. కానీ,అనవసరంగా ఆవేశంలో అదుపుతప్పి డా. అంబేద్కర్ వైపు మళ్ళిన ఈ వ్యాఖ్యలు ఆయన పాత్రను చిన్నచూపు చూస్తున్నాయనే విమర్శలకు దారితీశాయి. డా.బీ.ఆర్. అంబేద్కర్ రూపొందిచిన రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఎం.పీ.గానూ, హోం మంత్రిగానూ ప్రమాణ స్వీకారం చేసిన అమిషా ఇలా అంబేద్కర్ పై అవమానకరంగా ఆయనను తూలనాడుతూ కామెంట్ చేయటం ఆయన అహంకారినికి దర్పణం పడుతుంది. ఈ హేళనతో కూడిన వ్యాఖ్యలు కేవలం రాజకీయ నాయకులనే కాక దేశంలోని యావత్ ప్రజానికంలో ఆగ్రహావేషాలను రగిల్చింది.ముఖ్యంగా దళితులు, ఆదివాసీలు, బహుజనులు తమ దీన భాంధవుడిగా తలచే డా.అంబేట్కర్ ను నిండు పార్లమెంట్ సభలో అత్యంత కీలకమైన హోం శాఖను నిర్వహిస్తున్న సీనియర్ మంత్రి ఇలా దిగజారుడు భాషతో అవమానకరంగా దూషించటం క్షమించరాని నేరం.కనీసం ఏదో ఆవేశంలో పొరపాటు జరిగింది, నోరు జారినందుకు క్షమార్పణ చెప్పితే పోయేది. కానీ అలా జరగలేదు. పైగా అలాంటి అవమానకర వ్యాఖ్యలను చేసిన అమిత్ షా ను ప్రధానీ మోదీ సమర్ధిస్తూ వెనుకే సుక రావడం మరీ విచిత్రం. ఈ ఇరువురి చర్యలు,వ్యాఖ్యలు యావత్ ప్రజానికానికి బీజేపీ పైనే అసహ్యం కలుగజేసిందని, అది ఆ పార్టీ నైజమని అన్ని వర్గాల ప్రజలు,విపక్షాలు ఉమ్మడిగా పార్లమెంటు లోనూ, బయటా ధ్వజమెత్తారు. దేశమంతటా తమ అభిమాన, అస మాన నాయకుణ్ణి ఘోరంగా అవమానించినందుకు నిరసనగా ప్రజ లు వీధుల్లోకి వచ్చి అమెత్ షా దిష్టిబొమ్మలను ప్రతి చౌరస్తాలలో చెప్పులతో కొడుతూ , ఆదిష్టి బొమ్మలను తగులబెట్టుతున్నారు. ఆరెస్సెస్ అగ్ర నాయకుడు మోహన్ భాగవత్ చెప్పిన హితవు మాటలు,సూచనలు,సలహాలను బీజేపీ నాయకులు పట్టించుకోవటం లేదు.ఏరు దాటాక తెప్ప తగలేసినట్లు ఆరెస్సెస్ కార్యకర్తల సేవలను ఎన్నికలలో ఉపయోగించుకొని మూడోసారికూడా అధికారంలోకి రావటంతో బీజేపీ లో అహంకారం పెరిగింది. ఆరెస్సెస్ అగ్ర నేత మోహన్ భాగవత్ హితవు వ్యాఖ్యలు, సూచనలు బీజేపీ వారికి కర్ణ కఠోరంగా వినపడుతున్నాయి కాబోలు.

**అమిత్ షా పై రాజకీయ విమర్శలు:** అమిత్ షా అహంతో చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలపై తీవ్రమైన ప్రతిస్పందన ప్రజల నుండి వెల్లువలా వచ్చిపడింది. డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూప కర్త గా,అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన నాయకుడిగా ఉన్నందున, ఆయన పాత్రను తక్కువ చేసి చూపించడమేమిటని విమర్శలు వచ్చాయి. కాంగ్రెస్ సహా ఆప్ (ఆమ్ ఆద్మీ పార్టీ),వామ పక్షాల వంటి ప్రతిపక్ష పార్టీలు అన్నీ ఈ విషయంపై పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు దేశమంతటా చేపట్టాయి. రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యల పై మాట్లాడుతూ, బీజేపీ మరియు ఆర్ఎస్ఎస్ (రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్) ఆలోచనా ధోరణి రాజ్యాంగానికి మరియు అంబేద్కర్ సిద్ధాంతాలకు పూర్తిగా వ్యతిరేకమని ఆరోపించారు. ఢిల్లీలో ఆప్ అధ్వర్యంలో 70 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిరసనలు జరిగాయి. రాజకీయవర్గాలకు మాత్రమే కాకుండా, పౌర సమాజం మరియు కార్యకర్తల నుండి కూడా ఈ వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. బెంగళూరులో సామాజిక న్యాయం కోసం పోరాడే సంస్థలు షా వ్యాఖ్యలపై నిరసనలు నిర్వహించాయి. ఇది అంబేద్కర్ స్ఫూర్తి మరియు సామాజిక న్యాయ సూత్రాలపై దాడిగా వారు అభిప్రాయపడ్డారు.

**బీజేపీ ప్రతిస్పందనః** దేశంలో అమిత్ షా వ్యాఖ్యలపై విమర్శలు రావటంతో ఒక్క సారిగా ఉలిక్కిపడి ఈ వివాదానికి బీజేపీ రక్షణాత్మకంగా స్పందించింది. షా, తన వ్యాఖ్యల వెనుక అసలు ఉద్దేశ్యం డాక్టర్ అంబేద్కర్ను అవమానించడం కాదనీ, "బీజేపీ ఎప్పటికీ అంబేద్కర్ను అవమానించదనీ," మొక్కుబడిగా అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా షాను సమర్థించుకుంటూ, ప్రతిపక్షాలు ఈ వ్యాఖ్యలను వక్రీకరించాయని ప్రతి ఆరోపణలు చేశారేగానీ... తప్పును-తప్పుగా ఒప్పుకునే నైతిక స్థైర్యాన్ని ప్రదర్శించలేదు. పైగా బుకాయించటానికి ప్రయత్నించారు.

**షా ప్రసంగ సారాంశంః** షా ప్రసంగంలో ఉద్దేశ్యం ప్రతిపక్ష పార్టీలు అంబేద్కర్ పేరు పదేపదే ఉపయోగించడం అంటే ఆయన సిద్ధాం తాల ను అనుసరించడం కాదని విమర్శించడం. అంబేద్కర్ అభి వృద్ధి, సమానత్వం, న్యాయసూత్రాలను ఆచరించడంలో ప్రతిపక్షాలు ఏం చేశాయి? అనే ప్రశ్నను షా లేవనెత్తారు. కానీ, ఆయన మాట్లా డిన విధానం అందుకు ఆయన ఉపయోగించిన అసహన, అవహేళనతో కూడిన భాష,ఆ సమయంలో టీవీ ఫుటేజీల్లో వ్యక్తమైన ఆయన హావభావాలు అంబేద్కర్పై చిన్నచూపు చూపించారనే భావనకు బలాన్ని చేకూర్చింది.

**బీజేపీ భవిష్యత్తుపై ప్రభావం :** ఈ వివాదం బీజేపీకి దీర్ఘకాలికంగా ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,బహుజనుల్లోదుష్ప్రభావాలను కలిగించవచ్చు. ఇప్పటికే బీజేపీ అనుసరిస్తున్న సామాజిక,ఆర్థిక ,రాజకీయ విధానాలు వారి మనో భావాలను గాయపర్చాయి. "కాకులను కొట్టి... గద్దలకు వేసినట్లుగా" బీజేపీ దేశ సంపదను మొత్తం అదానీ పాదాల చెంత ఉంచి అదానీ చెప్పుచేతల్లో మోదీ ప్రభుత్వం ఒరిగిపోవడం, అదానీ కి పాదాక్రాంతం కావటం బీజేపీకి సైధాంతిక పునాది అయిన ఆరెస్సెస్ నేత మోహన్ భాగవత్ కే మింగుడు పడటం లేదు.ఇక ఇతరులను గురించి చెప్పేదేముంది.ఆయన బీజేపీ పై బహిరంగంగా అనేక సార్లు వ్యాఖ్యలు చేశారు. పరోక్షంగా,మర్మ గర్భితంగా మోదీని లక్ష్యంగా చేసుకొని విమర్శ చేశారు. డాక్టర్. అంబేద్కర్ను గౌరవించే గిరిజన, దళిత, బహుజన,మైనార్టీ నిమ్న వర్గాలు ఈ వ్యాఖ్యలను తమ మనోభావాలకు అవమానంగా భావించే అవకాశం ఉంది. బీజేపీ ఇప్పటికే దళితుల మద్దతు సంపాదించడంలో ప్రయత్నాలు చేస్తోంది. కానీ, ఈ వ్యాఖ్యల వల్ల ఈ వర్గం నుండి బీజేపీకి దూరమవుతుందనే భయం బీజేపీ వర్గాలలో కలుగుతోంది. ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్, బీహార్ మరియు మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో, ఇది మరింత ప్రభావం చూపవచ్చు. అదనంగా, ఈ వివాదం ప్రతిపక్ష పార్టీలకు బలమైన ఆయుధంగా మారింది. అంబేద్కర్ వారసత్వాన్ని కాపాడుతూ, ప్రతిపక్షాలు బీజేపీని దూషించడానికి ఈ అంశాన్ని వినియోగించుకుంటున్నాయి. ఈ చర్యలు దళితులతో పాటు ఇతర సామాజిక-చైతన్యవంతులైన ఓటర్లను ఆకర్షించవచ్చు.

**లోతైన సవాళ్లు :** అమిత్ షా వ్యాఖ్యలు బీజేపీ ఎదుర్కొంటున్న మరింత పెద్ద సవాలును తెలియజేస్తాయి. అంబేద్కర్ వారసత్వాన్ని గౌరవిస్తున్నామని చెప్పుకుంటున్నప్పటికీ, పార్టీ అంబేద్కర్ కలల భారత్ను ఆచరణలో పెట్టడంలో విఫలమవుతుందని విమర్శలు కూడా ఉన్నాయి.డాక్టర్ అంబేద్కర్పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బీజేపీపై రాజకీయ ప్రతిస్పందనను ప్రేరేపించాయి. ఈ వివాదం దళిత వర్గాల మద్దతును దూరం చేయడం ద్వారా పార్టీకి గట్టి ఎదురు దెబ్బగా మారవచ్చు. బీజేపీ అంబేద్కర్పై ప్రజల మనోభావాలను గౌరవిస్తూ, మరింత జాగ్రత్తగా వ్యవహరించకపోతే, దీని ప్రభావం 2024 ఎన్నికల్లో కూడా కనిపించవచ్చు. భారతదేశంలోని ప్రజాస్వామ్య పరిస్థితుల్లో, అంబేద్కర్ వంటి ప్రముఖ వ్యక్తుల వారసత్వాన్ని గౌరవించడం రాజకీయ పార్టీలకు ఒక కీలకమైన పరీక్ష. బీజేపీ ఈ విపత్తును చక్కదిద్దే ప్రయత్నం చేయకపోతే, ఇది దీర్ఘకాలిక రాజకీయ నష్టానికి దారితీయవచ్చు.

# 'తెలుగు' కు పూర్వ వైభవం.... అందరి ఆశ!

మాతృభాష రాదన్న వారు, ప్రోత్సహించని వారు జీవన్మృతులని కాళోజీ వ్యాఖ్యానం. మాతృభాషను గౌరవించలేని వారు మాతృమూర్తిని గౌరవించ లేరని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అనేవారు. పొరుగు రాష్ట్రం వారు అన్ని కార్యక్రమాలు, నామఫలకాలను వారి వారి మాతృ భాషలోనే ముద్రించటం, సంభాషించుకోవడం అందరికీ తెలిసిన విషయమే. హిందీని రాష్ట్రాలపైన బలవంతంగా రుద్దే ప్రయత్నం చేసిన సందర్భంలో అన్ని రాష్ట్రాలు ఆ బిల్లును తిరస్కరించాయి. ఆంధ్రప్రదేశ్ నాటి ప్రభుత్వం మాత్రం తటస్థంగా ఉండిపోయి తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పలేని అసహాయతను వ్యక్తం చేసింది. ఆంగ్ల భాషకు అధిక ప్రాధాన్యనతను ఇచ్చింది. పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం అవసరమని నొక్కి వక్కాణించింది. సంపన్నులకేనా ఆంగ్ల చదువులని సన్నాయి నొక్కులకు పోయింది. చివరకు విద్యార్థులు గడచిన ఐదేళ్లలో రెంటికీ చెడ్డ రేవడిలా అటు తెలుగు రాక ఇటు ఆంగ్లం చదవలేక ఇబ్బందులు పడ్డారు. ఆచరణకు ముందు మేధావుల ఆలోచనలతో పనిలేదని భావించిన గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ఆయా ఆంగ్ల పాఠశాలలు అమలు ఎంతవరకు సమంజసం, సౌకర్యాలు ఏ మేరకున్నాయో పరిశీలించలేదు. పదవీ విరమణకు దగ్గరగా ఉన్న ఉపాధ్యాయులంతా మూడు పదుల సంవత్సరాల క్రితం శిక్షణ పొందిన వారే. కొన్ని ప్రత్యేక వర్గాల వారు ఉద్యోగం పొందిన తరువాత వారి వారి ప్రాంతీయ అవసరాలకు అనుగుణమైన ప్రాంతీయ భాషలో శిక్షణ పొందారు. ఉదాహరణకు ఏకలవ్య గిరిజన పాఠశాల ఉపాధ్యాయులు. మరి వీరికి ఆంగ్ల భాషలో బోధన ఎలా సాధ్యమో గత ప్రభుత్వ పాలకులు, మంత్రులు, అధికారులు ఇప్పటికీ చెప్పలేరేమో. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే రాజు చెప్పటం.. తామంతా అలాగే అని గుడ్డిగా అమలు చేయడం వలన గడిచిన ప్రభుత్వంలో తెలుగుకు తెగులు వచ్చింది. ఉన్నత విద్యలో తెలుగు పట్ల గత ప్రభుత్వం చేసిన 'మంచి'ని గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. గురజాడ వారన్నట్టు తెలుగు విషయంలో 'మంచి అన్నది గతమున కొంచమే'.

గతం గతః అనుకోకుండా పాఠాలు నేర్చుకోవాలి. నందమూరి తారక రామారావు తెలుగు భాష, జాతి, ప్రజల సంస్కృత ఔన్నత్యాల అస్తిత్వం కోసమే 'తెలుగుదేశం' పార్టీని స్థాపించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలకు అనుగుణంగా తెలుగువారి వ్యక్తిత్వం, పౌరుషాలను, జాతి చరిత్రను భావితరాలకందించే విధంగా ప్రణాళికలను రచించారు. ముఖ్యంగా తెలుగు భాషకు ఆయన చేసిన సేవ అంతా ఇంతా కాదు. తెలుగు విశ్వవిద్యాలయం స్థాపన, తెలుగు సాంస్కృతిక సమాఖ్య వంటి వాటిని ఏర్పరిచి 'ప్రపంచ తెలుగు మహాసభ'లను నిర్వహించారు. 'నభూతో...' అనే విధంగా తెలుగు భాషను ప్రపంచ దేశాలకు పరిచయం చేశారు. చిన్న పిల్లలకు మాతృభాషను పరిచయం చేసేందుకు బాపూరమణలతో వీడియో, ఆడియో పాటలను తయారు చేయించారు. సంస్కృతీసంప్రదాయాలకు పెద్ద పీట వేశారు. కొండవీటి వెంకట కవి డాక్టర్ సి.నారాయణరెడ్డి వంటి వారి సేవలు తెలుగు భాషాభివృద్ధి, ఔన్నత్యాలకు వినియోగపడ్డాయి.

వర్తమానంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తెలుగు బాగుకు మంచి రోజులు వచ్చాయి అనిపిస్తున్నది. ఆంగ్ల భాష అభ్యాసన బోధన అవసరాలను గుర్తిస్తూనే సమాంతరంగా మాతృభాష అభివృద్ధి కోసం విద్యాశాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి వర్గీయులు అడుగులు వేయటం ఆశలు చిగురిస్తున్నాయనవచ్చు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంచి చదువరి. ఆయనకు తెలుగు భాష పట్ల మక్కువ, అభిమానం ఉన్నాయి. 'లిటరసీ టూరిజం' అవసరాన్ని, ఆవశ్యకతను ఆయన గుర్తించడం ఆనందనీయమైన అంశం. విద్యాశాఖ మంత్రి లోకేష్ కి మాతృభాష పైన మమకారం ఉందని ఆయన మాటలు, పనులు నిరూపిస్తున్నాయి. విద్యాశాఖ మంత్రిగా గమనించవలసిన ప్రధానమైన అంశం ఏమిటంటే ఉన్నత విద్యలో డిగ్రీ స్థాయిలో గతకాలంలో అనగా తెలుగుదేశం హయాంలో నాలుగు సెమిస్టర్స్ కు తెలుగు ఉండేది. గడిచిన ప్రభుత్వం నూతన విద్యా విధానం అమలులో రెండు సెమిస్టర్ లకు కుదించి వేసింది. తెలంగాణ తదితర రాష్ట్రాలు ఎన్ఈపీ పరిధిలోనే ఆరు సెమిస్టర్ లకు 'తెలుగు' అమలు చేస్తున్నారు. రెండు సెమిస్టర్ ల తెలుగు వలన రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు కళాశాలలో కొన్ని వేల మంది తెలుగు అధ్యాపకులను ఆయా యాజమాన్యాలు తొలగించాయి వర్కులోడు లేదని. ఇదే సమస్య ప్రభుత్వ కళాశాలలోనూ ఉంది. ఇందుకుగాను ప్రత్యామ్నాయంగా ఓ ప్రత్యేకమైన 'కోర్సు'ను కమిషనరేట్ డిజైన్ చేసింది. కేవలం ప్రభుత్వ కళాశాలలకు మాత్రమే అని నిబంధన కూడా విధించింది. ప్రైవేట్ కళాశాలలకు ఎందుకు అమలు చేయరు? ఎందుకీ వివక్ష? దీని గురించి కూడా ఉపముఖ్యమంత్రి ఆలోచన చేయాలని ఆయా వర్గాల వారు కోరుతున్నారు.

తెలుగు విశ్వవిద్యాలయం 'అమరావతి'లో ఏర్పాటు చేయాలి. తెలుగు అకాడమీ, తెలుగు సాంస్కృతిక సమాఖ్య వంటి వాటిని పునర్జీవనం చేసి చైతన్యవంతమైన కార్యక్రమాలు, పుస్తక ప్రచురణలు, రచయితలకు, కవులకు, పరిశోధకులకు పురస్కారాలు ప్రదానం చేయాలి. ప్రభుత్వమే అమరావతి వేదికగా 'ప్రపంచ తెలుగు మహాసభ'లు నిర్వహించి, తెలుగుకు పూర్వ వైభవం పునరంకితం కావాలని తెలుగు భాష అభిమానుల ఆశా... ఆకాంక్ష. ఈ ప్రభుత్వం చేయగలదని ఆశిస్తున్నారు.

- గున్న కృష్ణమూర్తి,
6304599218

# సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్‌గా పీపీ చౌదరి

**129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యయనం చేయనున్న జేపీసీ**

న్యూఢిల్లీ : జమిలి బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించి న నేపథ్యంలో.. కమిటీ ఛైర్మన్ గా బీజేపీ ఎంపీ పీపీ చౌదరిని నియమిస్తూ ఛైర్మన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని లోక్ సభ సెక్రటేరియట్ ప్రకటించింది. దీంతో.. పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్లైంది. దేశ వ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించేందుకు ఉద్దేశించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం జేపీసీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో సభ్యుల సంఖ్యను గురువారం 31 నుంచి 39కి పెంచారు. దీని ప్రకారం లోక్‌సభ నుంచి 27 మంది ఎంపీలు, రాజ్యసభ నుంచి 12 మంది చొప్పున ఉంటారు. ఈ కమిటీ తన నివేదికను వచ్చే పార్లమెంట్ సమావేశాల చివరి నాటికి పార్లమెంట్ ముందు ఉంచనుంది. పార్లమెంట్ లోని లోక్ సభ, రాజ్య సభ నుంచి సభ్యుల్ని ఈ కమిటీలో చోటు కల్పించిన లోక్ సభ స్పీకర్.. వివిధ పార్టీలకు చెందిన ఎంపీలకు స్థానం కల్పించారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన పార్లమెంట్ సంయుక్త కమిటీకి.. పీపీ చౌదరి ఛైర్మన్ గా వ్యవహరించనుండగా.. భాజపా తరపున అనురాగ్ ఠాకూర్, కాంగ్రెస్ తరపున ప్రియాంకా గాంధీ కీలక నాయకులుగా ఎన్నికైయ్యారు. కీలకమైన సంయుక్త పార్లమెంటరీ సంఘంలో సభ్యులను ఇప్పటికే ప్రకటించిన ఛైర్మన్.. తాజా ఛైర్మన్ నియామకంతో పూర్తి స్థాయి కమిటీ ఏర్పడినట్లైంది. కాగా.. ఈ కమిటీలో సీఎం రమేశ్, బాన్సురీ స్వరాజ్, పురుషోత్తమ్ రూపాలా, అనురాగ్ ఠాకూర్, విష్ణు దయాళ్‌రామ్, భర్తృహరి మహ్తాబ్, సంబిత్ పాత్రా, అనిల్ బలూనీ, విష్ణుదత్ శర్మ, ప్రియాంకా గాంధీ వాద్రా, మనీష్ తివారీ, సుఖదేవ్ భగత్, ధర్మేంద్ర యాదవ్, కల్యాణ్ బెనర్జీ, టీఎం సెల్వ గణపతి, జీఎం హరీశ్ బాలయోగి, సుప్రియా సూలే, శ్రీకాంత్ శిందే, చందన్ చౌహాన్, వల్లభనేని బాలశౌరి ఉన్నారు. వీరితో పాటు రాజ్యసభ నుంచి మిగతా ఎంపీలు మెంబర్లుగా ఉండనున్నారు.



# రండి.. శ్వేత సౌధం పిలుస్తోంది..!

- సంస్కృతి, చరిత్ర, ప్రకృతి సౌందర్యంలో మునిగిపోండి!
- దీ కచ్‌లోని రణ్ ఉత్సవ్ అనుభవాన్ని పంచుకున్న ప్రధాని మోడీ
- విశిష్టమైన పండుగలో పాల్గొనవలసిందిగా దేశప్రజలకు పిలుపు
- డిసెంబర్ న ప్రారంభమైన రణ్ ఉత్సవ్
- 28 ఫిబ్రవరి 2025 వరకు కొనసాగుతాయని వెల్లడి



న్యూఢిల్లీః భారతదేశపు పశ్చిమ అంచున ఉన్న రణ్ ఆఫ్ కచ్, దేశ వారసత్వంతో ప్రపంచాన్ని మంత్రముగ్ధులను చేస్తుంది. వైట్ రాన్ మరపురాని అనుభవాన్ని పంచుకుంటూ, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల రోజుల పండుగకు దేశాన్ని ఆహ్వానించారు. కచ్ వారసత్వాన్ని తెలుసుకునేందుకు, అర్థం చేసుకోవడానికి ఇక్కడ జరుగుతున్న ఉత్సవాలకు రావాలని ప్రధాని మోదీ దేశ ప్రజలను ఆహ్వానించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, లింక్డ్ఇన్ సైట్‌లో రాసిన తన కథనంలో, వైట్ రాన్ ఆఫ్ కచ్ ఎలా ఆకర్షితులవుతుందో చెప్పారు. శ్వేత ప్రపంచం పిలుస్తోంది అంటూ రాసుకొచ్చారు! ఒక మరపురాని అనుభవం మీ కోసం వేచి ఉంది! రండి, సంస్కృతి, చరిత్ర, ఉత్కంఠభరితమైన ప్రకృతి సౌందర్యం, అద్వితీయమైన సమ్మేళనంలో మునిగిపోండి! అంటూ ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ తన కథనంలో ఇలా వ్రాశారు.. భారతదేశానికి పశ్చిమాన ఉన్న కచ్, శక్తివంతమైన వారసత్వంతో మంత్రముగ్ధులను చేసే భూమి. కచ్‌లో ఐకానిక్ వైట్ రాన్ ఉంది. ఇది చంద్రకాంతిలో మెరిసిపోయే విశాలమైన ఉప్పు ఎడారి. ఇది మరో ప్రపంచపు అనుభవాన్ని అందిస్తుంది. ఇది గొప్ప కళలు, చేతివృత్తులకు ప్రసిద్ధి చెందింది. ముఖ్యంగా అత్యంత ఆతిథ్యం ఇచ్చే వ్యక్తులకు నిలయం. వారి మూలాల గురించి గుర్తు చేసుకుంటూ గర్విస్తుంది. ప్రపంచంతో కనెక్ట్ అవ్వడానికి ఆసక్తిగా ఎదురు చూస్తోంది అంటూ వెల్లడించారు. రణ్ ఉత్సవ్ ఫిబ్రవరి 28 వరకు కొనసాగుతుంది. బస చేయడానికి టెంట్ సిటీ కూడా అందుబాటులో ఉంది. ప్రతి సంవత్సరం, కచ్‌లోని స్వచ్ఛమైన మనషుల ఐకానిక్ రణ్ ఉత్సవ్ కోసం తమ తలుపులు తెరుస్తారు అంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ ప్రాంతం ప్రత్యేకత, ఉత్కంఠభరితమైన అందం, శాశ్వతమైన స్ఫూర్తితో నాలుగు నెలల పాటు జరిగే ఉత్సవం. కచ్‌ని సందర్శించి, రణ్ ఉత్సవ్‌ను ఆస్వాదించమని కష్టపడి పనిచేసే నిపుణులు, కుటుంబ సభ్యులకు వ్యక్తిగత ఆహ్వానాన్ని తెలియజేస్తున్నాను అంటూ ప్రధాని మోదీ రాసుకొచ్చారు. 1, డిసెంబర్ 2024న ప్రారంభమైన ఈ సంవత్సరం రణ్ ఉత్సవ్ 28 ఫిబ్రవరి 2025 వరకు కొనసాగుతుంది. ఈ ఉత్సవ్‌లోని టెంట్ సిటీ మార్చి 2025 వరకు తెరిచి ఉంటుంది.

రణ్ ఉత్సవ్ జీవితకాల అనుభూతిని ఇస్తుందని అందరికీ హామీ ఇస్తున్నానంటూ రాసుకొచ్చిన ప్రధాని, దేరా నగరం వైట్ రాన్ అద్భుతమైన బ్యాక్‌డ్రాప్‌లో సౌకర్యవంతమైన బసను నిర్ధారిస్తుందని అన్నారు. విశ్రాంతి తీసుకోవాలనుకునే వారికి ఇది ఉత్తమమైన ప్రదేశం. చరిత్ర, సంస్కృతికి సంబంధించిన కొత్త అంశాలను కనుగొనాలనుకునే వారికి ఇక్కడ పుష్కలంగా ఉన్నాయన్నారు ప్రధాని. యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ (సింధు లోయ నాగరికతతో ముడిపడి ఉంది) ధోలవీర సందర్శనతో మన ప్రాచీన గతంతో కనెక్ట్ అవ్వండి. విజయ్ విలాస్ ప్యాలెస్, కాలా డంగర్ సందర్శించడం ద్వారా ప్రకృతితో మమేకమవుతారు. తెల్ల ఉప్పు మైదానాలతో చుట్టుముట్టబడిన 'రోడ్ టు హెవెన్' భారతదేశంలోని అత్యంత అందమైన రహదారి. ఇది దాదాపు 30 కిలోమీటర్ల పొడవు ఉంటుంది.ఖ్రావాను ధోలావిరాను కలుపుతుంది. లఖ్‌పత్ కోటలో అద్భుతమైన సంస్కృతి ప్రతిబింబిస్తుంది. మాతా నో మద్ ఆషాపురా ఆలయంలో ప్రార్థనలు చేయడం ద్వారా ఆధ్యాత్మిక ఉల్లాసాన్ని పొందవచ్చు. క్రాంతి తీర్థంలోని శ్యామ్‌జీ కృష్ణవర్మ మెమోరియల్‌లో నివాళులర్పించడం ద్వారా మన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వారిని స్మరించుకోవచ్చు. ముఖ్యంగా, కచ్ హస్తకళలు ప్రత్యేకమైన ప్రపంచానికి తీసుకెళ్తాయి. ఇక్కడి ప్రతి ఉత్పత్తి ప్రత్యేకమై.కచ్ ప్రజల ప్రతిభను సూచిస్తుంది అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తన లింక్డ్ఇన్ సైట్‌లో పేర్కొన్నారు.

# కువైట్ చేరుకున్న ప్రధాని మోడీ

- భారతీయ సాంప్రదాయంలో ఘన స్వాగతం..
- ఈ పర్యటనలో ప్రధాని మోదీ గల్ఫ్ దేశ ముఖ్య నాయకులతో సమావేశం
- ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరుపే అవకాశం
- కువైట్‌లో ఉంటున్న భారతీయులను కలుసుకోనున్న ప్రధాని




కువైట్ః భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల అధికారిక పర్యటన కోసం శనివారం కువైట్ చేరుకున్నారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ గల్ఫ్ దేశాల నేతలతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. కువైట్ చేరుకున్న వెంటనే ప్రవాస భారతీయులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. అనంతరం కువైట్ సిటీలో మాజీ ఐఎఫ్ఎస్ అధికారి 101 ఏళ్ల మంగళ్ సేన్ హండాను కూడా ప్రధాని మోదీ కలిశారు. ప్రధాని మోదీ కువైట్ రాకతో అక్కడ నివసిస్తున్న ప్రవాసాంధ్రుల్లో ఆనందం వెల్లివిరిసింది. ప్రధాని నరేంద్ర మోదీ రాక గర్వించదగిన క్షణం. ఇది భారతీయుల పెద్ద విజయం అంటూ ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియజేశారు. 43 ఏళ్ల తర్వాత భారత ప్రధాని కువైట్‌లో పర్యటించడం విశేషం. గతంలో ఇందిరా గాంధీ కువైట్‌లో పర్యటించారు. భారతదేశం– కువైట్ మధ్య సంబంధాలు స్నేహపూర్వకంగా ఉన్నాయి. రక్షణ, భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడం ఈ పర్యటనలో ప్రధానాంశంగా ఉంటుందని భారత అధికారులు తెలిపారు. ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం, రక్షణ సహకార ఒప్పందం కోసం కువైట్‌తో చర్చలు జరుగుతున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. కువైట్ పర్యటనలో ప్రధాని మోదీ, అబ్దుల్లా అల్ బరూన్, అబ్దుల్ లతీఫ్ అల్ నెసెఫ్‌లను కలిశారు. అబ్దుల్లా అల్ బరూన్ అరబిక్‌లో రామాయణం, మహాభారతాలను అనువదించారు. అబ్దుల్ లతీఫ్ అల్ నెసెఫ్ రామాయణం, మహాభారతం అరబిక్ వెర్షన్‌లను ప్రచురించారు. మన్ కీ బాత్‌లో కూడా వీరి ప్రయత్నాల గురించి ప్రధాని మోదీ ప్రశంసించారు.

# మధ్యతరగతికి మళ్లీ జీఎస్టీ బాదుడు




- పలు వస్తువులపై ట్యాక్స్ పెంపు!
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షత జీఎస్టీ సమావేశం
- పాప్‌కార్న్‌తో సహా 148 పదార్థాలపై ప్రతిపాదిత మార్పులు?

జైసల్మేర్ః జీఎస్టీ కౌన్సిల్ 55వ సమావేశం జైసల్మేర్‌లో జరిగింది. ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకోవచ్చని భావిస్తున్నారు. ఈ సమావేశానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షత వహించారు. మీరు పాత కారును విక్రయించాలని ఆలోచిస్తున్నట్లయితే, మీకు ఇప్పుడు పెరుగుదల ఉంటుంది. వినియోగించిన వాహనాల విక్రయంపై ప్రభుత్వం జీఎస్టీ రేటును పెంచడంతో పాటు టిక్కెట్లు కొనుగోలు చేయడమే కాకుండా పాప్‌కార్న్ కొనుగోలుకు కూడా ఎక్కువ డబ్బు చెల్లించాల్సి ఉంటుంది.

**పాప్‌కార్న్ ఖరీదైనది:** ఫోర్టిఫైడ్ రైస్‌పై పన్ను విధానాన్ని సరళీకృతం చేసి, దానిపై 5% జీఎస్టీ విధించాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించింది. అదే సమయంలో రెడీ–టు–ఈట్ పాప్‌కార్న్‌పై పన్ను రేట్ల గురించి పూర్తి వివరాలు విడుదలయ్యాయి. సాధారణ ఉప్పు, సుగంధ ద్రవ్యాలతో తయారుచేసిన పాప్‌కార్న్‌పై ప్యాకేజింగ్, లేబుల్ లేకుండా 5% జీఎస్టీ వసూలు చేయనున్నారు. అదే సమయంలో ప్యాకేజింగ్, లేబులింగ్ చేసేటప్పుడు రేటు 12% ఉంటుంది. చక్కెర వంటి పంచదార పాప్‌కార్న్‌ను "స్వీట్ డిష్" విభాగంలో ఉంచారు. 18% జీఎస్టీకి లోబడి ఉంటుంది.

**పాత వాహనాలపై జీఎస్టీ పెంపు:** ఎలక్ట్రిక్ వాహనాలతో సహా పాత, ఉపయోగించిన వాహనాల విక్రయాలపై జీఎస్టీ రేటు 12% నుండి 18% కి పెరిగింది. అయితే బీమా విషయంలో నిర్ణయం తీసుకోవడం ప్రస్తుతానికి వాయిదా పడింది. ఈ విషయంపై సమావేశం అంగీకరించలేదు. తదుపరి పరిశీలన కోసం పంపించారు.

**148 పదార్థాలపై ప్రతిపాదిత మార్పులు:** వివిధ వస్తువులపై పన్ను రేట్లను హేతుబద్ధీకరించాలని సిఫార్సు చేసింది. హానికరమైన పానీయాలు, పొగాకు ఉత్పత్తులపై పన్ను రేటును 28% నుంచి 35%కి పెంచాలని ప్రతిపాదించింది. అదేవిధంగా దుస్తులపై ప్రతిపాదిత కొత్త రేట్లు ఈ కింది విధంగా ఉండనున్నాయి. రూ. 1,500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ రూ.1,500 నుండి రూ.10,000 వరకు వస్త్రాలపై 18% జీఎస్టీ. రూ.10,000 కంటే ఎక్కువ విలువైన బట్టలపై 28% జీఎస్టీ రూ.1,500 పైబడిన షూస్, రూ.25,000 పైబడిన వాచీలపై పన్ను రేటును 18% నుంచి 28%కి పెంచాలని సిఫార్సు చేసింది.

**జీఎస్టీని తగ్గించాలనే ప్రతిపాదన:** నిత్యావసర వస్తువులపై పన్ను భారాన్ని తగ్గించాలని కూడా జీఓఎం సిఫార్సు చేసింది.

ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ (20 లీటర్లు లేదా అంతకంటే ఎక్కువ)పై జీఎస్టీని 18% నుంచి 5%కి తగ్గించాలని ప్రతిపాదించారు. అదనంగా, రూ. 10,000 కంటే తక్కువ ఉన్న సైకిళ్లు, క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీ రేట్లను 12% నుండి 5%కి తగ్గించాలని సిఫార్సు చేసింది.

# వివాహ బంధం అనేది పరస్పర విశ్వాసం, సహచర్యం

- భాగస్వామ్య అనుభవాల పునాదులపై నిర్మితమై ఉంటుందని సుప్రీం వ్యాఖ్య



దిల్లీ: వివాహ బంధంపై సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. భార్యాభర్తల బంధం అనేది పరస్పర విశ్వాసంపై ఆధారపడి ఉంటుందని పేర్కొంది. తనకు విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ జంట దాదాపు 20 ఏళ్లుగా దూరంగా ఉంటోంది. గతంలో వీరిద్దరికి విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ తీర్పు వెలువరించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించింది. తాజాగా ఈ కేసును పరిశీలించిన అత్యున్నత న్యాయస్థానం.. హైకోర్టు ఆదేశాలను సమర్థించింది. "వివాహ బంధం అనేది పరస్పర విశ్వాసం, సహచర్యం, భాగస్వామ్య అనుభవాల పునాదులపై నిర్మితమై ఉంటుంది. ఈ కేసులో దంపతులు ఇవేమీ లేకుండా చాలా కాలంగా వేర్వేరుగా ఉంటున్నారు. ఇద్దరి మధ్య విరోధాలు కనిపిస్తున్న నేపథ్యంలో బంధాన్ని పునరుద్ధరించే అవకాశం లేదనేది స్పష్టమవుతోంది" అని పేర్కొంది.

# అమెరికా నుంచి ఆయిల్, గ్యాస్ కొనాల్సిందే

- యూరోపియన్ యూనియన్‌కి ట్రంప్ వార్నింగ్



వాషింగ్టన్ ః డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా పదవీ చేపట్టక ముందే పలు దేశాలకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. తాజాగా యూరప్ దేశాలకు వార్నింగ్ ఇచ్చారు. అమెరికా నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేయకుంటే యూరోపియన్ యూనియన్(ఈయూ)పై సుంకాలు విధిస్తామని ట్రంప్ బెదిరించారు. ఈయూ, అమెరికాతో విపరీతమైన వాణిజ్య అంతరాన్ని తగ్గించకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. యూరప్ తన చమురు, గ్యాస్‌లో ఎక్కువ భాగం అమెరికా నుంచి కొనుగోలు చేయాలని ట్రంప్ డిమాండ్ చేశారు. అలా చేయకపోతే "టారిఫ్" విధిస్తామని చెప్పారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ట్రూత్ సోషల్‌లో " మన చమురు, గ్యాస్‌ని పెద్ద ఎత్తున కొనుగోలు చేయడం ద్వారా అమెరికా వారితో విపరీతమైన లోటును భర్తీ చేయాలని యూరోపియన్ యూనియన్‌కి చెప్పాను. లేకపోతే అన్ని విధాలుగా టారిఫ్‌లు ఉంటాయి" అని హెచ్చరించారు. తాజా యూఎస్ ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. ఈయూ, అమెరికాతో వాణిజ్య లోటు 202.5 బిలియన్ డాలర్లుగా ఉంది. యూరోపియన్ యూనియన్ దేశాల నుంచి అమెరికా దిగుమతులు ఈ ఏడాది 553.3 బిలియన్ డాలర్లుగా ఉండగా, ఈయూకి దిగుమతులు 350.8 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ వాణిజ్య అసమతుల్యతను త్వరితగతిన పరిష్కరించాలని డొనాల్డ్ ట్రంప్ కోరారు. ఒక్క యూరప్‌ని మాత్రమే కాదు, కెనడా, చైనా, మెక్సికోలపై కూడా సుంకాలు విధిస్తానని ట్రంప్ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. కెనడా, మెక్సికోలపై 25 శాతం దిగుమతి సుంకాలను, చైనాపై 10 శాతం సుంకాలను ప్రకటించారు..

# ఓం ప్రకాశ్ చౌతాలాకు కన్నీటి వీడ్కోలు

- ప్రభుత్వ లాంఛనాలతో మాజీ సీఎం అంత్యక్రియలు



గురుగ్రామ్ : ఇండియన్ నేషనల్ లోక్ దళ్ అధ్యక్షుడు, హరియాణా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్ చౌతాలా అంత్యక్రియలు శనివారం జరిగాయి. చౌతాలా సొంత జిల్లా శిర్సాలోని వ్యవసాయ క్షేత్రం తేజా ఖెడాలో మధ్యాహ్నం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?డ్, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీతో పాటు పలువురు నేతలు చౌతాలా భౌతికకాయానికి నివాళులర్పించారు. గురుగ్రామ్‌లోని తన నివాసంలో ఓం ప్రకాశ్ చౌతాలా గురువారం మధ్యాహ్నం గుండెపోటుకు గురయ్యారు. వెంటనే ఆయన్ను మేదాంత ఆసుపత్రికి తరలించారు. అక్కడ అర్ధరాత్రి 12 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. ఈ క్రమంలోనే హరియాణా ప్రభుత్వం మూడు రోజులపాటు సంతాపదినాలను, అన్ని కార్యాలయాలకు శనివారం సెలవును ప్రకటించింది.

## అమెరికా 9/11 దాడి తరహా


# రష్యాలోనూ దాడి

- కజాన్ నగరంలో 6 భవనాలపై డ్రోన్ దాడి
- కజాన్‌లో విమాన రాకపోకలు నిలిపివేత
- సోషల్ మీడియాలో వీడియోలు వైరల్



రష్యా: రష్యా–ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న ఘర్షణలో.. తాజాగా కజాన్ నగరంలో 6 భవనాలపై డ్రోన్ దాడి జరిగింది. శనివారం ఉదయం, ఉక్రెయిన్ నుండి వచ్చే అనుమానిత డ్రోన్లు రష్యా కజాన్ నగరంలోని భారీ అంతస్తుల నివాస భవనాలను లక్ష్యంగా చేసుకుని దాడి చేశాయి. రష్యాలోని కజాన్ నగరంలో కనీసం 6 భవనాలపై డ్రోన్ దాడులు జరిగాయి. ప్రస్తుతం ఈ ఘటనలకు సంబంధించి అనేక ఫోటోలు, వీడియోలు పెద్దెత్తున వైరల్ అవుతున్నాయి. వైరల్ అవుతున్న వీడియోల ప్రకారం, డ్రోన్‌లు భవనాలను ఢీకొన్నాయి. ఆపై పెద్ద పేలుడు శబ్దాలు వినిపించాయి. ఈ దాడిని 9/11 లాంటి దాడిగా అభివర్ణిస్తున్నారు. నిజానికి, అమెరికాలో 9/11 దాడి చాలా పెద్దది. విమానాలు భవనాలను ఢీ కొనగా.. ఆ దాడిలో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం జరిగింది. అయితే రష్యాలో జరిగిన దాడుల్లో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. ఉక్రెయిన్ ఈ దాడికి పాల్పడినట్లు రష్యా మీడియా పేర్కొంది. అయితే, ఉక్రెయిన్ ఈ దాడికి బాధ్యత వహించలేదు. రష్యాలోని కజాన్ నగరం సురక్షితమైన, ప్రశాంతమైన నగరాలలో ఒకటి. కజాన్‌లో విమాన రాకపోకలు ప్రస్తుతానికి నిలిపివేయబడ్డాయి. ప్రపంచంలోని అగ్రరాజ్యాలలో రష్యా ఒకటి. రష్యా ఈ విషయంపై సిరీస్ గా స్పందిస్తే యుద్ధ పరిస్థితులు మరింత తీవ్రంగా మారవచ్చు. గతంలో రష్యాలోని రిల్స్క్‌లో ఉక్రెయిన్ క్షిపణి దాడిలో చిన్నారి సహా ఆరుగురు చనిపోయారు.

## కేజ్రీవాల్ విచారణకు ఈడీకి ఎల్ జీ అనుమతి



డిల్లీ : దిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ను దిల్లీ లిక్కర్ స్కాంలో విచారించేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ వీగే సక్సేనా శనివారం అనుమతి ఇచ్చారు. లిక్కర్ పాలసీ రూపొందించడంలో అమలు చేయడంలో అవినీతి జరిగిందని ఆరోపణలున్నాయి. దీనిపై కేజ్రీవాల్ ప్రాసిక్యూటర్ చేసేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ ను ఎన్‌ఫోర్స్ మెంట్ ఈ నెల 5న కోరింది. ఈడీ వినతికి లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి ఇచ్చారు. ఈ మేరకు డిసెంబర్ 21న అనుమతిని ఇచ్చినట్టు లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయం తెలిపింది. దిల్లీ లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్ ను 2024 మార్చి 21న దర్యాప్తు సంస్థలు అరెస్టు చేశాయి. ఈ ఏడాది సెప్టెంబర్ లో ఆయన బెయిల్ పై విడుదలయ్యారు. దిల్లీ లిక్కర్ స్కాం ద్వారా వచ్చిన రూ. 45 కోట్లను గోవా ఎన్నికల్లో ఆప్ ఉపయోగించిందని దర్యాప్తు సంస్థలు ఆరోపించాయి.

## కువైట్ చిక్కుకున్న

# మరో మహిళ క్షేమంగా ఇంటికి

- మంత్రి నారా లోకేశ్ అండతో స్వస్థలానికి చేరుకున్న షేక్ మున్నీ
- ఎడారి దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్నారని లోకేష్ ఆవేదన
- సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ పెడితే చాలు స్పందిస్తానని వెల్లడి

అమరావతి : బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతిలో దగాపడ్డ వారిని ఆదుకోవడంలో మంత్రి లోకేశ్ తనదైన ముద్ర చూపుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఐదు నెలల కాలంలోనే ప్రభుత్వ యంత్రాంగం, టీడీపీ–ఎన్నారై విభాగం నేతల సమన్వయంతో పదుల సంఖ్యలో స్వస్థలాలకు చేర్చి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు. చాలీచాలని ఆదాయాలతో బతుకుభారంగా మారిన కొందరు సగటు జీవులు కష్టాల కడలి నుంచి గట్టేకేందుకు ఎడారి దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్నారు. అలాంటి వారికి నేనున్నానంటూ ఆపన్నహస్తం అందిస్తున్నారు మంత్రి లోకేశ్. ఇబ్బందుల్లో ఉన్నామంటూ బాధితులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ పెడితే చాలు మెరుపువేగంతో స్పందిస్తూ గొడ్డు చాకిరీ నుంచి వారికి విముక్తి కల్పిస్తున్నారు. ప్రభుత్వ పరంగానే కాకుండా తెలుగు దేశానికి అనుబంధంగా పనిచేసే ఎన్నారై టీడీపీ బృందాలనూ రంగంలోకి దింపి బాధితులను ఎడారి కష్టాల నుంచి గట్టెక్కిస్తున్నారు.



**మరో మహిళకు అండగా :** బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశానికి వెళ్లి ఇబ్బందులు ఎదుర్కొంటున్న మరో మహిళకు తాజాగా మంత్రి నారా లోకేశ్ అండగా నిలిచారు. ఆయన చొరవతో షేక్ మున్నీ అనే మహిళ స్వస్థలానికి చేరుకున్నారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరుకు చెందిన షేక్ మున్నీ ఉపాధి కోసం కువైట్ వెళ్లారు. అయితే అక్కడకు చేరుకున్న తర్వాత ఆమె యజమాని తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడు. యజమాని పెట్టే బాధలు భరించలేక స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేశున్ ఆమె విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి తన టీం ద్వారా షేక్ మున్నీని క్షేమంగా రాష్ట్రానికి తిరిగి తీసుకువచ్చి ఆమె కుటుంబ సభ్యుల వద్దకు చేర్చారు. తమ సమస్యను ఎక్స్ ద్వారా తెలిపిన వెంటనే స్పందించి లోకేశ్ చేసిన సాయం పట్ల బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఏకరాకు నీరందిస్తాం - సిరులపంటలు పండిస్తాం

- సాగు నీటిసంఘాల ఎన్నికల్లో 100 శాతం కూటమి అభ్యర్థులు ఘన విజయం
- అన్నదాతలకు అఖండ విజయంపై మంత్రి నిమ్మల హర్షం



అమరావతి : రాష్ట్రంలో నిర్వహించిన సాగు నీటి సంఘాల ఎన్నికల్లో అన్నదాతలకు అఖండ విజయం చేకూరిందని మంత్రి నిమ్మల రామానాయుడు హర్షం వ్యక్తం చేశారు. కూటమిలోని అన్ని పార్టీల ఐక్యతకు అన్నదాతలు ఏకపక్షంగా మద్దతు పలికారన్నారు. గత ఐదేళ్లపాటు నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేసిన జగన్ మోహన్ రెడ్డికి, అతని పార్టీకి ఈ ఎన్నికలు ఒక చెంపపెట్టని వ్యాఖ్యానించారు. గత అయిదు సంవత్సరాల రైతు వ్యతిరేఖ పాలనతో విసుగెత్తిపోయిన రైతులు, జగన్ పార్టీ తరపున నామినేషన్ వేయడానికి గానీ, బలపరిచడానికి గానీ ఏ ఒక్క రైతు ముందుకు రాలేదన్నారు. సాగు నీటి సంఘాల ద్వారా రైతులకు రైతుబిడ్డలే సేవ చేసుకునేలా దాదాపు 60 వేల మందికి సాగు నీటిరంగంలో ప్రాతినిధ్యం కల్పించామన్నారు. నిజమైన రైతు ప్రభుత్వం అంటే ఇదే అని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. సాగు నీటి పారుదల వ్యవస్థ మరింత బలపడటానికి ఎన్నికైన అన్నదాతలు ఎంతో దోహదపడతారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం మరోసారి రైతు పక్షపాతి అని నిరూపించుకుందని స్పష్టం చేసారు. మొన్నటి సాధారణ ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్తో గెలిస్తే, ఇప్పుడు సాగు నీటిసంఘాల ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్తో ఏకగ్రీవంగా విజయం సాదించామన్నారు. రాష్ట్రంలో చాలా పార్టీలు ఉన్నా కూడా ప్రభుత్వం ఎన్నికలను ప్రశాతంగా నిర్వహించిందని పేర్కొన్నారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఇంత భారీ విజయాన్ని అందించడం గొప్ప విషయం అన్నారు. అన్నదాతల విషయంలో ఇది ఆల్ టైం రికార్డ్ అన్నారు. అన్నదాతల అండదండలన్నీ తమ ప్రభుత్వానికే ఉన్నట్లు మరోసారి రుజువైందని తెలిపారు. రైతుల సహకారంతో రాబోయే రోజుల్లో సాగు నీటి రంగాన్ని బలోపేతం చేసి, ప్రతి ఏకరాకు నీరు అందించి రాష్ట్రంలో సిరులపంటలు పండిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

## సంక్రాంతి తర్వాత రోడ్ల నిర్మాణాలు ప్రారంభం

- తెనాలికి రూ.25 కోట్లు విడుదల
- మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

అమరావతి : కూటమి ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. నియోజకవర్గాల అభివృద్ధిలో భాగంగా, తెనాలికి 25 కోట్ల రూపాయల నిధులు విడుదలయ్యాయని ఆయన చెప్పారు. తెనాలిలో మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవతో ఈ నిధులు విడుదల చేయించారని చెప్పుకొచ్చారు.

ఈ నిధులతో తెనాలి కొల్లి పర మండలంలోని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేస్తామన్నారు. సంక్రాం తి పండుగ తర్వాత ఈ రోడ్ల నిర్మాణా లు ప్రారంభమవుతాయని చెప్పారు. బుర్రిపాలెం రోడ్‌లో మూడు కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేయబోతున్నామని వెల్లడించారు.

# ప్రకాశం జిల్లాలో భూకంపం

ఒంగోలుః ప్రకాశం జిల్లాలోని పలు చోట్ల శనివారం భూమి కంపించింది . జిల్లాలోని శంకరాపురం, పోలవరం, పసుపుగల్లు, ముండ్లమూరు, వేంపాడు, మారెళ్ల, తూర్పుకంభంపాడు, శంకరాపురంలో భూమి కంపించింది.భూమి కంపించడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఇళ్ల నుంచి ప్రజలు బయటకు వెళ్లారు. డిసెంబర్ 4న కూడా ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల్లోని పలు గ్రామాల్లో భూమి కంపించింది. తెలంగాణలోని ములుగు జిల్లాలోని మేడారం కేంద్రంగా భూమి కంపించింది. గోదావరి పరివాహక ప్రాంతంలో భూమి కంపించింది.ఈ నెల 7న మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండలం దాసరిపల్లిలో శనివారం భూకంపం వాటిల్లింది. జూరాల ప్రాజెక్టుకు సమీపంలో భూమి కంపించింది.రిక్టర్ స్కేల్ పై భూకంప తీవ్రత 3.0 గా నమోదైంది.

## ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకంపై

# మంత్రి రాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలో కమిటీ

- ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న విధానంపై అధ్యయనం



అమరావతి: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకంపై మంత్రుల కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న ఈ పథకాన్ని అధ్యయనం చేసి ఏపీకి సిఫార్సు చేయాలని మంత్రుల కమిటీకి సూచన చేసింది.

రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలో మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, హోంశాఖ మంత్రి అనితలు సభ్యులుగా కమిటీ లో ఉండగా ఈ మంత్రుల కమిటీ పై రవాణాశాఖ ముఖ్యకార్యదర్శిని నియమిస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేసారు. ప్రభుత్వం ఈ పథకంపై నిర్ణయం తీసుకునేందుకు వీలైనంత త్వరగా నివేదిక సమర్పించాలని మంత్రుల కమిటీకి ప్రభుత్వం సూచించింది.

సూర్య
విజయవాడ
ఆదివారం
22 డిసెంబర్ 2024



# అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులు

### 8 బిల్లులు ఆమోదం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. ఏడు రోజుల పాటు సభ జరుగగా.. 37.44 గంటల పాటు నడిచింది. ఈ సమావేశాల్లో మొత్తం 8 బిల్లులు పాస్ చేశారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం నుంచే అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీ వేడీగా చర్చలు జరిగాయి. ఒకనొక సమయంలో శాసనసభలో యుద్ధవాతావరణమే నెలకొంది. కేటీఆర్‌పై కేసు నమోదు చేసిన రోజున.. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రచ్చ రచ్చ చేశారు. ఇక అసెంబ్లీ సమావేశాల చివరి రోజున.. అల్లు అర్జున్ అరెస్ట్, పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన అంశాలపై హాట్ డిస్కషన్ నడిచింది. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో నాలుగు అంశాలపై లఘు చర్చ జరిగింది. అలాగే 8 బిల్లులకు అసెంబ్లీ ఆమోద ముద్ర వేసింది. భూ భారతి 2024, పంచాయితీ రాజ్ చట్ట సవరణ బిల్లు, మున్సిపల్ చట్ట సవరణ బిల్లు, తెలంగాణ యూనివర్సిటీస్ చట్ట సవరణ బిల్లు, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యూకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ చట్ట సవరణ బిల్లు, గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ సవరణ బిల్లు, తెలంగాణ పేమెంట్స్ ఆఫ్ శాలరీస్ అండ్ పెన్షన్ అండ్ రిమూవల్ ఆఫ్ డిస్ క్వాలిఫికేషన్ సవరణ బిల్లు, జీహెచ్ఎంసీ సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది.

ఇక అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర అప్పులపై లఘు చర్చ జరిగింది. రాష్ట్ర అప్పులపైనా లఘు చర్చ నిర్వహించారు. టూరిజం పాలసీ, గుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. సభలో ఔటర్ రింగ్ రోడ్డు లీజ్‌పై సిట్ విచారణకు ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి.



# తొక్కిసలాటకు కారణం అల్లు అర్జున్!



**● అరెస్ట్ చేస్తామంటే థియేటర్ నుంచి వెళ్లిపోయారు ● సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో ఓ మహిళ మృతి ఘటన ● అల్లు అర్జున్ అభివాదం మూలంగానే తొక్కిసలాట ● ఆ ఘటనలో అమాయక మహిళ మృతి ● ఆమె కుమారుడు కోమాలోకి వెళ్లిన వైనం ● అక్బరుద్దీన్ ఒవైసీ అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో సమాధానం**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇటీవల సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. తన సమావేశాలకు కూడా వేలాది, లక్షలాది ప్రజలు తరలి వచ్చారని కానీ వారిని సెక్యూరిటీ సిబ్బంది ఎప్పుడూ ఇలా తోసివేయలేదన్నారు. కానీ ఇందుకు కారణమైన నటుడు మాత్రం తనకు విషయం తెలిసినా బాధితులకు సహాయం చేసే ప్రయత్నం చేయలేదు, వారి ప్రాణం పోయినందుకు ఎలాంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదు అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ తన సినిమా ప్రీమియర్ షో చూసేందుకు ఓ స్టార్ హీరో హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ కు వచ్చారు. ఆ సమయంలో భారీగా జనం పోగయ్యారు. ఈ క్రమంలో థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగి ఓ మహిళ చనిపోయారు. మరో ఇద్దరు స్పృహ కోల్పోయి పడిపోతే నటుడు మాత్రం థియేటర్ నుంచి బయటకు వచ్చి అభిమానులకు అభివాదం చేస్తూ వెళ్లిపోయారు. ఇది సరైన పద్ధతా, ఇది సమాజానికి ఏ సందేశం ఇస్తుంది. ప్రభుత్వం దీనిపై ఏ సమాధానం చెబుతుందని' ప్రశ్నించారు.

**సంధ్య థియేటర్ ఘటన దురదృష్టకరం.. రేవంత్ రెడ్డి**

థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కేసు కోర్టులో ఉంది. డిసెంబర్ 4న పుష్ప 2 సినిమా ప్రీమియర్ షో ఉందని సంధ్య థియేటర్ యాజమాన్యం రెండో తేదీన చిక్కడపల్లి పోలీసులకు లేఖ రాసింది. సంధ్య థియేటర్ చుట్టుపక్కల రెస్టారెంట్స్ ఉన్నాయని, ఒకవేళ సినిమా హీరో, హీరోయిన్లు వస్తే భారీగా జనాలు వస్తారు. కనుక సినిమా నటీనటులు లేకుండా చూసుకోవాలని మూడో తేదీన చిక్కడపల్లి సీఐ రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు.

**ఆరోజు జరిగిన తప్పిదాలు ఇవే**

మొదట చేసిన తప్పు ఏంటంటే.. థియేటర్ వాళ్లు అడిగిన దానికి పోలీసులు అనుమతి ఇవ్వలేదు. రోడ్ షో గురించి పోలీసులకు సమాచారం ఇవ్వకపోవడం మరో తప్పిదం. ఆర్టీసీ క్రాస్ రోడ్డులో 8 నుంచి 10 థియేటర్లు ఉన్నాయి. అలాంటి చోట సినిమా స్టార్లు వస్తే సెక్యూరిటీ ఇవ్వడం సాధ్యం కాదని చెప్పినా రోడ్ షో చేశారు. కారు రూఫ్ టాప్ ఓపెన్ చేసి నటుడు ఫ్యాన్స్‌కు అభివాదం చేస్తూ వచ్చారు. ఒక్కసారిగా వేలాది మంది అక్కడికి దూసుకొచ్చారు. యాభై, అరవై మంది సెక్యూరిటీ సిబ్బంది అభిమానులకు తోసుకుంటూ నటుడ్ని థియేటర్లోకి తీసుకెళ్లారు. టికెట్లు ఉన్నవారితో పాటు టికెట్ తీసుకోని వాళ్లు కూడా హీరోను చూసేందుకు థియేటర్లోకి చొచ్చుకెళ్లారు. ఈ క్రమంలో ఆ కుటుంబం విడిపోయింది. రేవతి, ఆమె కుమారుడు శ్రీతేజ్ ఊపిరాడక స్పృహ కోల్పోయారు. తన ప్రాణాలు పోతున్నా కుమారుడ్ని కాపాడుకునేందుకు ఆ తల్లి యత్నించారు. ప్రాణాలు పోయినా కుమారుడి చేతిని ఆమె వదలలేదు. తరువాత వీరిని బయటకు తీసుకొచ్చి సీపీఆర్ చేసి హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించారు. కానీ మహిళ అప్పటికే మృతిచెందగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ బ్రెయిడ్ డెడ్ అయి కోమాలోకి వెళ్లాడు.

**విషయం తెలిసినా రూఫ్ టాప్ నుంచి నటుడు అభివాదం**

ఆరోజు జరిగిన ఘటనను మాటల్లో వర్ణించలేం. ఘటన జరిగినట్లు తెలిసినా నటుడు థియేటర్ నుంచి వెళ్లిపోలేదు. శాంతి భద్రతలు చేయి దాటే ప్రమాదం ఉందని ఏసీపీ చెప్పినా హీరో పట్టించుకోలేదు. చివరకు డీసీపీ వచ్చి ఇప్పుడు మీరు థియేటర్ నుంచి వెళ్లిపోకపోతే అరెస్ట్ చేయాల్సి వస్తుందని నటుడ్ని హెచ్చరించారు. థియేటర్ నుంచి బయటకు వచ్చాక కూడా రూఫ్ టాప్ నుంచి ఫ్యాన్స్‌కు చేతులు ఊపుతూ వెళ్లిపోయారు. ప్రపంచంలో ఇలాంటి మనుషులు కూడా ఉంటారా అనిపిస్తోంది. ఓ తల్లి చనిపోయింది, ఆమె కొడుకు హాస్పిటల్ లో చావు బతుకుల మధ్య ఉంటే వెళ్లి కనీసం పరామర్శించలేదు. ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటే ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూశారు. దీనిపై అక్బరుద్దీన్ చెప్పింది నిజమే' అని రేవంత్ రెడ్డి సంధ్య థియేటర్ ఘటనపై సంచలన విషయాలు వెల్లడించారు.

## ఇలాంటి ఘటనలు పురావృతం కాకుండా చూడాలి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: పుష్ప-2 సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా అల్లు అర్జున్ వ్యవహార శైలిని ప్రస్తావించారు. పుష్ప-2 మూవీ విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందినా హీరో సినిమాను చూసి వెళ్లారని విమర్శించారు. దుర్ఘటనపై బాధ్యత లేకుండా సినిమా చూసి వెళ్లేటప్పుడు అభిమానులకు చెయ్యి ఊపుతూ వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ బాధ్యతారహిత్యంగా వ్యవహరించారని విమర్శించారు. ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అక్బరుద్దీన్ డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే అక్బరుద్దీన్ కామెంట్స్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం స్పందించారు. సంధ్య థియేటర్ ఘటన విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నట్లు స్పష్టం చేశారు. అంతేకాదు.. ఆ ఘటనను తప్పు పడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సినీ నటుడిని అరెస్ట్ చేస్తే చాలా రాద్ధాంతం చేశారని.. అంత రాద్ధాంతం చేయాల్సిన అవసరం ఏంటని సీఎం ప్రశ్నించారు. సంధ్య థియేటర్ ఘటనపై విచారణ కొనసాగుతోందన్నారు. డిసెంబర్ 2వ తేదీన పోలీసులకు సంధ్య థియేటర్ యాజమాన్యం బందోబస్తు కావాలంటూ దరఖాస్తు చేసిందని సీఎం వివరించారు. హీరో, హీరోయిన్, సినీ నిర్మాణ సిబ్బంది వస్తారని అందులో పేర్కొన్నట్లు చెప్పారు.

## కృష్ణయ్యకు హృదయ పూర్వక శుభాకాంక్షలు

**● ఆయనకు పద్మశ్రీ అవార్డ్ ప్రకటించాలి**

**● తెలంగాణ రాష్ట్ర బి.సి విద్యార్థి సంఘం డిమాండ్**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఉద్యమ నేత ఆర్. కృష్ణయ్యకు బిజేపి పార్టీ నూతనంగా రాజ్యసభ సభ్యులుగా నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర బి.సి విద్యార్థి సంఘం తరుపున విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి యస్. రవి కుమార్ యాదవ్ శనివారం బి.సి భవన్, విద్యానగర్ నందు జరిగిన విద్యార్థుల సదస్సులో హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణన్న కు పద్మశ్రీ అవార్డ్ ప్రకటించాలని రాష్ట్రపతిని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్ కృష్ణన్న ఉద్యమాలే జీవితంగా గడిపారు. గత 45 సంవత్సరాలుగా ఉద్యమాలలోనే జీవించారు. ఏ నాయకుడు, ఏ రాజకీయ పార్టీ, ఏ ప్రజాసంఘం చేయని విధంగా 20 వేల సార్లు భారీ ప్రదర్శనలు, ర్యాలీలు, ధర్నాలు, అసెంబ్లీ ముట్టడులు,కలెక్టర్ కార్యాలయాలు, డైరెక్టరేట్ కార్యాలయాలు ముట్టడులు, బహిరంగ సభలు, మంత్రుల గెరావ్‌లు చేసి రికార్డు సృష్టించారు. ప్రతి ఉద్యమాన్ని 5 వేల నుంచి లక్ష మంది వరకు ప్రజలను సమీకరించడం కృష్ణయ్య నాయకత్వ ప్రతిభను–అర్గనైజింగ్ స్కిల్ ను చూసి రాజకీయ పార్టీలే ఆశ్చర్య పోతున్నాయి. దేశంలోని ఇంతవరకు ఏ నాయకుడు కూడా ఎన్ని ఉద్యమాలు చేయలేదు. ఇది గిన్నిస్ బుక్ రికార్డు అన్నారు.అంతేకాదు ఉద్యమాల ద్వారా విజయాలు సాధించి రికార్డు సృష్టించారు. ప్రతి సమస్యపై ఉద్యమాలు చేసి విజయవంతం అయ్యే వరకు పట్టువదలని విక్రమార్కుడు. ఇప్పటివరకు రెండు వేలకు పైగా జీ.వోలు సాధించారన్నారు.ఈరోజు బీసీలకు లభిస్తున్న సదుపాయాలు, స్కీములు కృష్ణన్న పోరాటాల ఫలితాలు.కృష్ణన్న ఉద్యమాలు బీసీ కులాల అభివృద్ధికే కాకుండా ఎస్సీ/ఎస్టీ ప్రజల మరియు అగ్ర కులాలలోని పేదలకు అభివృద్ధి కోసం కూడా పోరాటాలు చేశారు. ప్రభుత్వ బీసీ వ్యతిరేక నిర్ణయాలను ఎప్పటికప్పుడు ఉద్యమాల ద్వారా తిప్పికొడుతూ అన్ని రంగాలలో బీసీల పురోభివృద్ధికి ఆర్.కృష్ణయ్య పలు సామాజిక సమస్యలపై ఉద్యమాన్ని నిర్మిస్తున్నారన్నారు. ప్రతిపక్షాల కంటే ఎక్కువ సమర్థవంతంగా ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఏకైక తిరుగులేని ఉద్యమనేత విప్లవ నాయకుడు కృష్ణయ్య.కృష్ణన్న గత 45 సంవత్సరాల ఉద్యమ ఘట్టాలు, మిలిటెంట్ పోరాటాలు,చారిత్రాత్మకం.ఇప్పటి తరానికి స్ఫూర్తి దాయకం. ఆయన పోరాటాలు రాయాలంటే ఒక పెద్ద గ్రంథం అవుతుందన్నారు. ఈ సమావేశంలో సా యికుమార్ ఆడబాల, ప్రసాద్, శంకర్, సాయి తేజ, మహేశ్, చంద్ర శేఖర్, ఆదర్శ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# మాటల మంటలు



**●అసెంబ్లీలో కోమటిరెడ్డి వర్సెస్ హరీష్ ● నల్లగొండనా ఎండబెట్టిందే బిఆర్ఎస్ ● అభివృద్ధి చేసిందే మా ప్రభుత్వం హరీష్ ● చర్చకు రా.. నిరూపించు.. ● హరీష్‌రావుకు మంత్రి వెంకట్ రెడ్డి సవాల్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నల్గొండకు నీళ్లు ఎవరు ఇచ్చారో అడుగుదాం హరీష్‌రావు, కేటీఆర్ చర్చకు రావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ మంత్రి హరీష్ రావు ఏం మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. నాగార్జున సాగర్ కేసీఆర్ కట్టారా.. వాళ్ల నాన్న కట్టిండా అని నిలదీశారు. ఏడో రోజు తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి సమావేశాలు ఇవాళ(శనివారం) ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి. గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్–2024 బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. అలాగే సభ ముందుకు తెలంగాణ మున్సిపాలిటీల 2024 బిల్లు, తెలంగాణ పంచాయతీరాజ్ బిల్లు 2024ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. తెలంగాణ భూ భారతి బిల్లును మండలిలో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. కరెంట్ సమస్యపై అసెంబ్లీలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో తాను ఒక సబ్ స్టేషన్ వెళ్లి లాగ్ బుక్ చేశానని గుర్తుచేశారు. 10గంటలు మాత్రమే కరెంట్ వస్తుందని సబ్ స్టేషన్ సిబ్బంది చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో 24గంటల కరెంట్ ఇవ్వలేదని చెప్పారు. 24గంటల కరెంటు ఇచ్చామని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పిన మాటలు ఉపసంహరించుకోవాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో నల్గొండ జిల్లా తీవ్రంగా నష్టపోయిందన్నారు. నాగార్జున సాగర్, శ్రీశైలం, శ్రీరామ్ సాగర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని గుర్తుచేశారు. దళితుడిని సీఎం చేస్తానని చెప్పి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మోసం చేసి పదేళ్లు పాలించారన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు ఏం మాట్లాడుతున్నారని నిలదీశారు. నాగార్జున సాగర్ కేసీఆర్ కట్టారా.. వాళ్ల నాన్న కట్టిండా అని ప్రశ్నించారు. నల్గొండకు నీళ్లు ఎవరు ఇచ్చారో అడుగుదాం హరీష్‌రావు, కేటీఆర్ చర్చకు రావాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు. నల్గొండ జిల్లాలో కాళేశ్వరం నీళ్లు ఒక్క ఎకరానికి ఇచ్చినట్లు నిరూపించినా తాను రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పుణ్యాన %ూవీ=దీ% వచ్చిందని గుర్తుచేశారు.

**బావ బామ్మర్ది అడ్డు పడుతున్నారు..**

బావ బామ్మర్ది హరీష్‌రావు, కేటీఆర్ కలిసి నల్గొండ ప్రజలను చంపేస్తారా చంపేయండి అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి మూసీని బాగుచేస్తున్నారని అన్నారు. దానికి కూడా బావ బామ్మర్ది అడ్డు పడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహించారు. రైతు భరోసాపై సూచనలు చేయాలని కోరారు. కేటీఆర్ ఇష్యూ డైవర్ట్ చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మేనిఫెస్టో గురించి మాట్లాడుతున్నారని.. మరి బీఆర్ఎస్ ఏం చేసిందని ప్రశ్నించారు. దళితుడిని సిఎం చేస్తామని చెప్పి మోసం చేయలేదా అని నిలదీశారు. ఇంకా ఎక్కువ అబద్ధాలు చెప్పకండి అని అన్నారు.. అబద్ధాల మేనిఫెస్టో మీది. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ మీరు అని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం అని చెప్పి కూలేశ్వరం కట్టారని విమర్శించారు.. రైతు భరోసాపై సలహాలు, సూచనలు ఉంటే చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

## సీఎం అబద్ధాల్లో గిన్నిస్ బుక్ రికార్డు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీ వేడిగా కొనసాగాయి. 7 రోజుల పాటు సాగిన సమావేశాలు.. నిరవధిక వాయిదా పడ్డాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ఎల్పీ ఆఫీసులో హరీష్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. ఈరోజు సీఎం తీరు గజ్జెల లాగు వేసుకొని కొరడాతో తనని తానే కొట్టుకున్నట్లు ఉందని విమర్శించారు. సీఎం కాబట్టి మైక్ దొరికింది అని మాట్లాడారు.. తమకు మాత్రం మైక్ ఇవ్వనివ్వలేదని అన్నారు. సీఎం అబద్ధాల్లో గిన్నిస్ బుక్ రికార్డ్‌లోకి ఎక్కుతారని ఎద్దేవా చేశారు. సీఎం మాట్లాడిన రెండు గంటల ప్రసంగంలో అన్ని అబద్ధాలేనని అన్నారు. ఫార్మా సిటీలో విలువైన భూములు సేకరించి.. అగ్గువకు కంపెనీలకు ఇచ్చామన్నారు.. ఒక్క కంపెనీకి కూడా ఇవ్వలేదు.. ఇంకా తక్కువకు ఇవ్వడం ఎలా ఉంటుందని హరీష్ రావు అన్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అని సవాలు విసిరాను.. రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమాపై క్లారిటీ ఇవ్వలేదని హరీష్ తెలిపారు. మరోవైపు.. ఎస్ఎల్బీసీని బీఆర్ఎస్ ఒక్క కిలోమీటర్ కూడా తవ్వలేదని అన్నారు.. తాము 11 కిలోమీటర్లకు పైగా తవ్వామని హరీష్ రావు చెప్పారు. అసెంబ్లీలో అల్లు అర్జున్ వ్యవహారంపై సీఎం మాట్లాడారు.. తమకు మైక్ ఇవ్వమంటే ఇవ్వలేదని అన్నారు. అయినా తొక్కిసలాటలో ఆ మహిళ చనిపోవడం దురదృష్టకరం అని హరీష్ రావు తెలిపారు. మీ సొంత గ్రామంలో మాజీ సర్పంచ్ మీ తమ్ముడు పేరు రాసి చనిపోయారు.. మీ తమ్ముడుని ఎందుకు అరెస్ట్ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. వాంకిడిలో విద్యార్థిని శైలజ చనిపోతే ఎందుకు పరమర్శించలేదని అన్నారు. అసెంబ్లీని గాంధీ భవన్‌లాగా మార్చారని హరీష్ రావు అన్నారు. పది సంవత్సరాలు గాంధీ భవన్‌లో చెప్పిన విషయాలే ఇక్కడ చెబుతున్నారని ఆరోపించారు. మరోవైపు.. ఫార్ములా ఈ రేస్ మీద చర్చించాలి అని అడిగాము.. కానీ చర్చించలేదన్నారు. మొదటి రోజు అసెంబ్లీ పెట్టి ఆరు రోజులు సెలవులు ఇచ్చారు.. సోనియాగాంధీ బర్త్ డే అని డిసెంబర్ 9న అసెంబ్లీ పెట్టారన్నారు. ఆమె పుట్టిన సంవత్సరం 1947 నెంబర్‌తో జీవో ఇచ్చారు.. ఇలా బర్త్ డేల కోసం అసెంబ్లీని పెడుతున్నారని హరీష్ రావు దుయ్యబట్టారు.

# బీసీలను ఆర్థికంగా బలోపేతం చేయాలి



**●బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలి**

**● ప్రతి కుటుంబానికి రూ.10లక్షల సబ్సిడీ రుణం ఇవ్వాలి**

**● బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం బీసీ భవన్ లో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. సమావేశానికి రాష్ట్ర అధ్యకులు పుష్ప – నీల వెంకటేష్ అధ్యక్షత వహించారు. సమావేశం లో ఈ క్రింది తీర్మానలను ఆమోదించారు. ఈ సమావేశం అనంతరం తెలంగాణ రాష్ట్ర బి.సి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లుట్ల శ్రీనివాస్ ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం తీసుకోవడం జరిగింది. అలాగే బిసి కులాల అభివృద్ధికి కూడా ప్రతి బిసి కుటుంబానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ బిసి "బంధు పథకం" ప్రవేశపెట్టవలసిన ఆవశ్యకత యుంది. బీసీ కులాలలో చాలా కులాలు అత్యంత వెనుకబడిన కులాలు ఉన్నవి. స్వాతంత్రం లభించి 75 సంవత్సరాలు గడిచిన వీరి బ్రతుకులలో ఎలాంటి గుణాత్మకమైన, పరిమాణాత్మకమైన అభివృద్ధి జరగలేదు. పైగా గత 9 సంవత్సరాల తెలంగాణ పాలనలో ఒక్క బీసీకి కూడా సబ్సిడీ రుణాలు మంజూరు చేయలేదు. రెండుసార్లు 2015లో 3 లక్షల 62 వేల దరఖాస్తులు తీసుకున్నారు. కానీ రుణాలు మంజూరు చేయలేదు. అలాగే గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2018లో మరోసారి సబ్సిడీ రుణాలు ఇస్తామని 5 లక్షల 77 వేల దరఖాస్తులు తీసుకున్నారు. వీటిని పెండింగ్ లో పెట్టారు. రుణాలు ఇవ్వలేదు. వీరి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అవసరం ఉంది. గత 9సంవత్సరాలు తెలంగాణ పాలనాలో బీసీలకు ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి ఎలాంటి స్కీములు ప్రవేశపెట్టలేదు. ఆర్థికంగా బీసీల పరిస్థితి దిగజారింది.అనేక వర్గాల కులాలు అధికంగా అభివృద్ధి చెందాయి. కానీ 52 శాతం జనాభా గల బీసీల అభివృద్ధి ఎలాంటి పథకాలు పెట్టలేదు. పైగా బీసీ కార్పొరేషన్,ఎంబీసీకార్పొరేషన్,12 బీసీ కుల ఫెడరేషన్లు ఒక్క రుణం కూడా ఇవ్వకుండా ఈ 11 సంవత్సరాల కాలంలో నిర్వీర్యం అయ్యాయి. జిల్లా బీసీ కార్పొరేషన్ ఆఫీసులో ఎత్తివేశారు. ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగాయి. "దళిత బంధు" పథకం ప్రవేశపెట్టగానే బీసీలలో కూడా "బిసి బంధు" పథకం ప్రవేశపెట్టాలానే ఆశలు కలగడం సహజం. ప్రస్తుతం ఈ డిమాండ్ బలంగా ముందుకు వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా బి.సి. లు బి.సి బంధు పథకం పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కావున తమరు బి.సి.ల మనోభావాలు– ఆశలు గుర్తించి "బిసి బంధు" పథకం వెంటనే ప్రవేశపెట్టి దశల వారిగా ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. తద్వార బి.సి.లను ఆర్థికంగా బలోపేతం చేయాలని కోరారు.


## ఏ కేసులకు భయపడం

**● ఈడీకి, మోడీకి ఎవ్వరికీ భయపడం ● శాసన సభ చరిత్రలో ఎప్పుడూ చెప్పని విధంగా అబద్ధాలు చెప్పారు ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః అసెంబ్లీ సమావేశాల అనంతరం మాజీ మంత్రి కేటీఆర్ అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు. శాసన సభ చరిత్రలో ఎప్పుడు చెప్పని విధంగా అబద్ధాలు చెప్పారని కేటీఆర్ ఆరోపించారు. రైతుబంధు డబ్బులు ఎగ్గొట్టారు.. రైతుబంధు దుర్వినియోగం అయ్యిందని ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెబుతోందని ఆరోపించారు. పత్తి రైతులు ఎనిమిది నెలలు పంట పండిస్తారు.. పత్తి రైతులకు రెండో విడత రైతుబంధు ఇవ్వరా? అని ప్రశ్నించారు. పత్తి రైతులు, కంది రైతులు మోసపోకండి.. రైతు ఆత్మహత్యలపైనా ఈ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందన్నారు. రైతుబంధు మొదలయ్యాక రైతుల ఆత్మహత్యలు తగ్గాయని కేటీఆర్ తెలిపారు. రైతు బంధు ఎగ్గొట్టేందుకే క్యాబినెట్ సబ్ కమిటీ అని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ విషయంలో వాళ్ళ డొల్లతనం బయట పడింది.. సీఎం 100 శాతం రుణమాఫీ అయింది అంటే.. వాళ్ళ ఎమ్మెల్యేలే 70 శాతం అని చెప్తున్నారన్నారు. ఏ గ్రామంలో కూడా పూర్తిగా రుణమాఫీ కాలేదని కేటీఆర్ తెలిపారు. రుణమాఫీ చేయలేదు.. రైతు బంధు ఇవ్వలేదు అని తాము అడిగితే సీఎంకు కోపం వచ్చిందన్నారు. ప్రభుత్వం కాకి లెక్కలు తాము నమ్మడం లేదని కేటీఆర్ అన్నారు. రూ.26,775 కోట్లు రైతు భరోసా రైతులకు భాకీ ఉన్నారు.. రైతు బంధుకు రాంరాం చెప్పే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ తెలిపారు. కాబట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం కలసి కాంగ్రెస్‌కి బుద్ధి చెప్పండని కోరారు. మరోవైపు.. అసెంబ్లీలో కేసీఆర్ గురించి చాలా చిల్లర మాటలు మాట్లాడారని కేటీఆర్ అన్నారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మరని తెలిపారు. 6 గ్యారంటీలు ఇవ్వని కాంగ్రెస్ నాయకులను గల్లా పట్టి అడగండని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా తీసుకున్న కార్యక్రమాల పట్ల భయపడుతున్నారన్నారు. మరోవైపు.. తనపై ఎన్ని కేసులు పెట్టినా భయపడనని అన్నారు. ఈడీకి భయపడం.. మోడీకి భయపడమని తెలిపారు. ఎన్ని కేసులు పెట్టినా వెనుకడుగు వేయమని కేటీఆర్ పేర్కొన్నారు. తమకు న్యాయస్థానాల మీద నమ్మకం ఉందని చెప్పారు.


### డాక్టర్ రవీంద్రన్ కిషోర్ నేషనల్ పబ్లిక్ స్పీకర్ ఆఫ్ ది ఇయర్ గా సత్కరించారు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్‌లో జరిగిన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో జీవి గ్రూప్ గౌరవనీయమైన చైర్‌పర్సన్ డాక్టర్ రవీంద్రన్ కిషోర్‌ను తెలంగాణ గవర్నర్ సత్కరించారు. డా. కిషోర్‌కు "నేషనల్ పబ్లిక్ స్పీకర్ ఆఫ్ ది ఇయర్" అనే బిరుదును అందించారు, అతని అసాధారణమైన వక్తృత్వ నైపుణ్యాలు, ప్రభావవంతమైన ప్రసంగాలు మరియు దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఉత్తేజపరిచే మరియు సాధికారత కల్పించడంలో అమూల్యమైన సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రముఖులు మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు, డా. కిషోర్ యొక్క శ్రేష్ఠతకు అంకితభావం మరియు పబ్లిక్ స్పీకింగ్ రంగంలో అతని శాశ్వతమైన వారసత్వాన్ని జరుపుకున్నారు.

## కొండలు, గుట్టలు, లే అవుట్లకు రైతు భరోసా ఇవ్వాలా

### బీఆర్ఎస్‌కు రేవంత్ సూటి ప్రశ్నలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దల అనుచరులం, బంధువులమని వేల కోట్లు కొల్లగొట్టారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. 80వేల పుస్తకాలు చదివినవారు వచ్చి రైతు భరోసాపై సలహా ఇస్తారు అనుకున్నామని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని రైతు భరోసా ఇవ్వాలని చెప్పడం విడ్డూరంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కొండలు, గుట్టలు, లే అవుట్లకు కూడా రైతు భరోసా ఇవ్వాలా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. దొంగ పాస్ పుస్తకాలు తయారు చేసి రైతు బంధు తీసుకున్నారని ఆరోపించారు. తెలంగాణ అసెంబ్లీ వేదికగా రైతు భరోసాపై జరిగిన చర్చలో సీఎం రేవంత్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దల అనుచరులం, బంధువులమని వేల కోట్లు కొల్లగొట్టారని విమర్శించారు. 80వేల పుస్తకాలు చదివినవారు వచ్చి రైతు భరోసాపై సలహా ఇస్తారు అనుకున్నామని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని రైతు భరోసా ఇవ్వాలని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. వారు కాదు తమకు ఆదర్శమని... వాళ్లను ఆదర్శంగా తీసుకుంటే తాము ఇక్కడ ఉండేవారం కాదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. 2023లో ఓడిపోయారు, ఆ తర్వాత డిపాజిట్లు పోయాయని ఇకముందు ఊడ్చుకు పోతారని విమర్శించారు. వ్యవసాయ దారులు తమకు ఆదర్శమని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ చిత్ర, విచిత్ర వ్యవహారాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలో సూచనలు ఇవ్వాలని అన్నారు. అబద్ధాల సంఘం అధ్యక్షుడు సభకు రాలేదని ఎద్దేవా చేశారు. ఉపాధ్యక్షుడు సభకు వచ్చి రైతు ఆత్మహత్యలపై అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.2014లో 898 మంది, 2015లో 1358, 2016లో 632 మంది మొత్తంగా 3వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

2014 నుంచి16 మధ్య ఎన్ సి ఆర్ బి ప్రకారం రైతు ఆత్మహత్యల్లో భారతదేశం రెండో స్థానంలో ఉందన్నారు. 2019లో డిసెంబర్‌లో కేంద్ర మంత్రి ఇచ్చిన సమాధానమిదని.. ఇది అందరూ తలదించుకునే విషయమని చెప్పారు. దీన్ని కూడా కొంతమంది గొప్పగా చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓడినా మనుషులు మారలేదని... మాటలు మారడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో వెనక్కి తిరిగి చూసుకుంటే ఏం జరిగిందో తెలుస్తుందని అన్నారు. వాళ్ల పదేళ్ల పాలనలో చేసిన రుణమాఫీ రూ.16, 909 వేల కోట్లు అని చెప్పారు. వారిచ్చింది వడ్డీకే సరిపోయిందన్నారు. అసలు అలాగే ఉందని రూ.21 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# అనంత లోకాలకేగిన దేవీలాల్ వారసుడు



## హర్యానా సిఎంగా నాలుగుసార్లు పనిచేసిన చౌతాలా

## అవినీతి కేసులో జైలు పాలయిన వైనం

**ఓం ప్రకాష్ చౌతాలా హర్యానాకు ఐదుసార్లు ముఖ్యమంత్రిగా సేవలు అందించారు. ఢభారత మాజీ ఉప ప్రధాని దేవీ లాల్ తనయుడే ఈ ఓం ప్రకాష్ చౌతాలా. అభయ్ సింగ్ చౌతాలా ఎల్లెనాబాద్ నియోజకవర్గం నుండి మాజీ ఎమ్మెల్యే మరియు అక్టోబర్ 2014 నుండి మార్చి 2019 వరకు హర్యానా శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా కూడా ఉన్నారు. చౌతాలా మనవడు దుష్యంత్ చౌతాలా గతంలో హర్యానాలో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. 2021లో ఢిల్లీ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు 10 సంవత్సరాల జైలు శిక్షను అనుభవించిన వారికి ఆరు నెలల ప్రత్యేక మినహాయింపును మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన తర్వాత చుతాలా అకాలంగా విడుదలయ్యారు. భారత జాతీయ లోక్ దళ్ అధిపతి ఇప్పటికే తొమ్మిది సంవత్సరాల తొమ్మిది నెలల శిక్షను అనుభవించినందున, అతను విడుదలకు అర్హుడు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

భారత 6వ ఉప ప్రధాని చౌదరి దేవి లాల్ కుమారుడు. ఓం ప్రకాశ్ చౌతాలా చౌతాలా ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై, 1995 నుంచి 2005 వరకు 5 పర్యాయాలు హర్యానా ముఖ్యమంత్రిగా పని చేశాడు. . 1989 నుంచి 1991 వరకు మూడు సార్లు సీఎంగా ఎన్నికయ్యారు.. 1999 నుంచి 2005 వరకూ ఫుల్ టైం సీఎంగా పనిచేశారు. ఓం ప్రకాష్ చౌతాలా భార్య స్నేహ లత ఆగస్టు 2019లో మరణించారు. చౌతాలాకు అభయ్ సింగ్ చౌతాలా, అజయ్ సింగ్ చౌతాలాతో సహా ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.


LE PHOTO

**ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసు**

హర్యానాలో 2000 సంవత్సరంలో 3,206 మంది జూనియర్ ఉపాధ్యాయులను అక్రమంగా నియమించిన కేసులో చౌతాలా, అతను కుమారుడు అజయ్ చౌతాలా, ఐఏఎస్ అధికారి సంజీవ్ కుమార్ సహా 53 మందిని కోర్టు దోషులుగా నిర్ధారించింది. ఈ కేసులో అతనిని 2013లో అరెస్ట్ చేసి జైలు శిక్ష విధించింది..

2021లో కరోనాను దృష్టిలో పెట్టుకొని ఢిల్లీ ప్రభుత్వం జైళ్లలో రద్దీని తగ్గించేందుకు పదేళ్ల జైలు శిక్షలో కనీసం తొమ్మిదిన్నర సంవత్సరాల శిక్షా కాలం పూర్తి చేసిన వారికి 6నెలలు మినహాయింపును ఇచ్చింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయంతో అతనికి ఆరు నెలల మినహాయింపు లభించి జైలు నుంచి విడుదలయ్యాడు.

**అక్రమాస్తుల కేసు**

హర్యానా మాజీ సీఎం ఓం ప్రకాశ్ చౌతాలా 1993 నుంచి 2006 మధ్య ఆదాయానికి మించిన ఆస్తులున్నాయని నిర్ధారణ కావడంతో ఢిల్లీకి చెందిన సీబీఐ కోర్టు అతనికి 2002 మే 27న నాలుగేళ్ల జైలుశిక్షతో పాటు 50 లక్షల జరిమానా కూడా విధించింది.

**కుటుంబమంతా రాజకీయాలలోనే**

అభయ్ సింగ్ చౌతాలా హర్యానాలోని ఎల్లెనాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే.. అక్టోబర్ 2014 నుంచి మార్చి 2019 వరకు హర్యానా శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా కూడా ఉన్నారు. ఓం ప్రకాష్ చౌతాలా మనవడు, దుష్యంత్ చౌతాలా, జననాయక్ జనతా పార్టీ నాయకుడు, హర్యానా ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన గతంలో హిసార్ నియోజకవర్గం నుంచి కూడా లోక్సభకు ఎన్నికయ్యారు.

**మూడు రోజుల సంతాపదినాలు**

ఇండియన్ నేషనల్ లోక్ దళ్ (ఐఎన్ఎల్డి) అధినేత, హర్యానా మాజీ ముఖ్యమంత్రి చౌదరి ఓం ప్రకాష్ చౌతాలా మృతితో హర్యానా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించింది.

డైరెక్టరేట్ స్కూల్ ఎడ్యుకేషన్ గవర్నమెంట్ ఆఫ్ హర్యానా నోటీసు జారీ చేసింది, "డిసెంబరు 20 నాటి హర్యానా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుండి వచ్చిన ఫ్యాక్స్ సందేశం ప్రకారం, చౌదరి ఓం ప్రకాష్ చౌతాలా మృతికి 3 రోజుల సంతాప దినాలు పాటించాలని రాష్ట్రం నిర్ణయించింది. , మాజీ ముఖ్యమంత్రి, హర్యానా డిసెంబర్ 20 న. హర్యానా ప్రభుత్వం అన్ని రాష్ట్ర కార్యాలయాలకు గౌరవ సూచకంగా సెలవు ప్రకటించింది దీని ప్రకారం డిసెంబరు 21న రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించబడింది. పై ఆదేశాలను పాటించేలా చూడాలని అన్ని డిఈఓలకు అభ్యర్థించారు.

**సత్య ఎంవిఎస్**
**హైదరాబాద్**

## ఓం ప్రకాశ్ చౌతాలా ప్రస్థానం



హరియాణాలో చౌతాలా కుటుంబం చాలా పేరున్న రాజకీయ కుటుంబం.
మాజీ ప్రధాని చౌదరీ దేవీలాల్ ఐదుగురు సంతానంలో ఓం ప్రకాశ్ చౌతాలా పెద్దవారు.
ఓం ప్రకాశ్ చౌతాలా 1935 జనవరి 1న జన్మించారు.
ఓం ప్రకాశ్ చౌతాలకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆయన భార్య స్నేహ లత ఐదేళ్ల క్రితమే చనిపోయారు.
ప్రాథమిక విద్య తరువాత చౌతాలా చదువు మానేశారు. టీచర్ రిక్రూట్మెంట్ కుంభకోణం సమయంలో ఆయన తిహాఢ్ జైలుకు వెళ్లారు. అప్పుడే 82 ఏళ్ల వయ-స్సులో ఆయన 10వ తరగతి, 12వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు.
2021లో జైలు నుంచి విడుదలైన ఆయన మళ్లీ రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేశారు.
చౌతాలా పెద్ద కుమారుడైన అజయ్ సింగ్ చౌతాలా కూడా టీచర్ రిక్రూట్మెంట్ కుంభకోణంలో నేరస్థుడిగా తిహాఢ్ జైలుకు వెళ్లారు. తరువాత ఆయన ఎంపీ కూడా అయ్యారు. తరువాత తమ పార్టీతో విభేదించి 2018 డిసెంబర్లో జననాయక్ జనతా పార్టీని స్థాపించారు. ఈయన కుమారులు దుష్యంత్, దిగ్విజయ్ జేజేపీ పార్టీ నేతలుగా కొనసాగుతున్నారు. వీరిలో దుష్యంత్ చౌతాలా హరియాణా ఉపముఖ్యమంత్రిగా పని చేశారు.
చౌతాలా చిన్న కుమారుడు అభయ్ సింగ్ చౌతాలా ఇండియన్ నేషనల్ లోక్ దళ్ సీనియర్ నాయకుడిగా కొనసాగుతున్నారు. ఈయన కుమారుడు అర్జున్ ఎమ్మెల్యేగా ఉన్నారు.
చౌతాలాకు చెందిన ఐఎన్ఎల్డీ పార్టీ గతంలో బీజేపీతో కలిసి పనిచేసింది. 2005 నుంచి ఆ పార్టీ - అధికారానికి దూరంగానే ఉంది.

## ప్రముఖుల సంతాపం

**ప్రధానమంత్రి సంతాపం :**

హర్యానా మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఓం ప్రకాశ్ చౌతాలా మృతికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. "హర్యానా పూర్వ ముఖ్యమంత్రి శ్రీ ఓం ప్రకాశ్ చౌతాలా గారు మన మధ్య ఇక లేరని తెలిసి అత్యంత దు:ఖం కలిగింది. రాష్ట్ర రాజకీయాలలో ఆయన సంవత్సరాల తరబడి క్రియాశీలంగా ఉన్నారు. అంతేకాక చౌధరీ దేవీలాల్ గారు తీసుకున్న కార్యక్రమాలను ముందుకు తీసుకుపోవడానికి ఆయన నిరంతరం ప్రయత్నించారు. ఈ శోక ఘడియలో ఆయన కుటుంబసభ్యులకూ, ఆయన మద్దతుదారులకూ నేను నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఓం శాంతి". అని సామాజిక మాధ్యమం ఎక్స్ లో పేర్కొన్నారు:

**ఆయన లోటు తీర్చలేనిది!**

ఓం ప్రకాశ్ చౌతాలా మృతిపై హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ ట్వీట్ చేశారు. 'చౌతాలా మరణం చాలా బాధాకరం. ఆయనకు నా నివాళులు. ఆయన తన జీవింతాంతం రాష్ట్రానికి, సమాజానికి సేవ చేశారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు' అన్నారు.

**నాకు అన్నలాంటివారు!**

ఓం ప్రకాశ్ చౌతాలా మృతి పట్ల హరియాణా మాజీ సీఎం, కాంగ్రెస్ నేత భూపేంద్ర సింగ్ హుడా తీవ్ర విచారం వ్యక్తం చేశారు.
"ఓం ప్రకాశ్ చౌతాలా సీఎంగా ఉన్నప్పుడు నేను లోక్సభ సభ్యునిగా ఉన్నాను. మా మధ్య మంచి స్నేహ సంబంధం ఉండేది. చౌతాలా ప్రజలకు ఎంతో సేవ చేశారు. ఆయన ఎప్పుడూ యాక్టివ్గా ఉండేవారు. ఆయన ఇంత తొందరగా మనల్ని విడిచి వెళ్లిపోతారని నేను ఊహించలేదు. ఆయన చాలా మంచి వ్యక్తి, నాకు పెద్దన్నయ్య లాంటివారు" అని అన్నారు.

**ఆయన ఆత్మకు శాంతి కలగాలి!**

'ఓం ప్రకాశ్ చౌతాలా మరణవార్త చాలా బాధాకరం. ఆయన హరియాణాకు, దేశానికి ఎంతో సేవ చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ట్వీట్ చేశారు





## ఆస్ట్రేలియాలో హ్యాట్రిక్ కొడతాం: రవీంద్ర జడేజా

ప్రస్తుతం జరుగుతున్న బోర్డర్–గావస్కర్ ట్రోఫీ సిరీస్ని భారత్ కైవసం చేసుకుని ఆస్ట్రేలియా గడ్డపై హ్యాట్రిక్ సాధిస్తుందని టీమ్ఇండియా ఆల్రౌండర్ రవీంద్ర జడేజా ధీమా వ్యక్తం చేశాడు. అదే విధంగా టాప్ ఆర్డర్ ఉన్న బ్యాటర్లు రాణించకపోవడంతో లోయర్ ఆర్డర్పై ఒత్తిడిని పెరుగుతోందన్నాడు. బాక్సింగ్ డే (నాలుగో) టెస్టో బ్యాటర్లు మెరుగైన ప్రదర్శన చేయాలన్నాడు. ఆస్ట్రేలియా వేదికగా జరిగిన గత రెండు సిరీస్లను (2018–19, 2020–21) టీమ్ఇండియానే సిరీస్ను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుత సిరీస్లో నాలుగో టెస్టు మెల్బోర్న్ వేదికగా డిసెంబరు 26 నుంచి మొదలవనుంది.

భారతదేశం వెలుపల ముఖ్యంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలో మ్యాచ్లు ఆడుతున్నప్పుడు టాప్ ఆర్డర్ రాబట్టే పరుగులు చాలా కీలకమైనవి. టాప్ ఆర్డర్ విఫలమైనప్పుడు లోయర్ ఆర్డర్పై బాధ్యత, ఒత్తిడి పెరుగుతుంది. ఈ టెస్టులో (నాలుగో) టాప్ ఆర్డర్, మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు రాణిస్తారని ఆశిస్తున్నాము. మేము (భారత్) మంచి స్థితిలో ఉన్నాం. మూడు మ్యాచ్ల తర్వాత సిరీస్ 1–1తో ఆసక్తికరంగా మారింది. రాబోయే రెండు మ్యాచ్లో మేము ఒక దాంట్లో గెలిచినా సిరీస్ను కాపాడుకుంటాం. ఎందుకంటే గత రెండుసార్లు ఇక్కడ భారత్ సిరీస్ గెలిచింది. మేం సిరీస్లో ఆధిక్యంలో నిలవడానికి ఇది మంచి అవకాశం. మెల్బోర్న్ టెస్టులో బాగా ఆడాలి. గత మ్యాచ్లో మా ఆట తీరు పేలవంగా ఉంది. అయితే, ఇప్పుడు ఫోకస్ అంతా బాక్సింగ్ డే టెస్ట్పైనే ఉంది అని జడేజా పేర్కొన్నాడు.

బ్రిస్బేన్లోని గబ్బా వేదికగా జరిగిన మూడో టెస్టుకు వర్షం అంతరాయం కలిగించింది. దీంతో భారత్ ఓటమిని తప్పించుకుని డ్రాతో గట్టెక్కింది. తొలి ఇన్నింగ్స్లో ఆసీస్ 445 పరుగులు చేయగా.. భారత్ 260 రన్స్ చేసింది. జడేజా (77) కీలక ఇన్నింగ్స్ ఆడి ఫాలో ఆన్ గండాన్ని తప్పించాడు. ఆఖరి రోజు భారత బౌలర్లు వుంజుకోవడంతో ఆసీస్ రెండో ఇన్నింగ్స్ను 89/7 వద్ద డిక్లేర్ చేసింది. టీమ్ఇండియా 275 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగగా.. కాసేపటికే వర్షం మొదలైంది. దీంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది.

## చెస్ వరల్డ్ ఛాంపియన్ గుకేష్

# కేంద్రం గుడ్ న్యూస్..




- సోషల్ మీడియా దెబ్బకు దిగొచ్చిన ఆర్థిక శాఖ
- పన్నుల భారం వేయకూడదని ఆర్థిక శాఖ నిర్ణయం

ఇంటర్నేషనల్ చెస్ ఛాంపియన్ షిప్ గెలుచుకున్న దొమ్మరాజు గుకేష్ కు కేంద్ర ఆర్థిక శాఖ గుడ్ న్యూస్ తెలిపింది. అంతర్జాతీయ స్థాయిలో అతిపిన్న వయస్సులోనే చెస్ టైటిల్ గెలిచి.. అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్న ఈ కుర్రాడిపై పన్నుల భారం వేయకూడదని ఆర్థిక శాఖ నిర్ణయించినట్లు తెలుస్తోంది. దేశ గౌరవాన్ని అంతర్జాతీయ వేదికపై నిలిపిన ఈ కుర్రాడి విషయంలో కేంద్రం సానుకూలంగా వ్యవహరించనుందని.. జాతీయ కథనాలు వెల్లడిస్తున్నాయి.

చైనా చెస్ క్రీడాకారుడు డింగ్ లిరెన్ ను ఉత్కంఠ పోరులో ఓడించి.. ఈ నెల 12న వరల్డ్ చెస్ ఛాంపియన్ షిప్ టైటిల్ గెలుచుకున్నాడు. ఈ విజయంతో అతిపిన్న వయస్సులోనే ఈ ఘనత సాధించిన వ్యక్తిగా రికార్డు సాధించాడు. అంతర్జాతీయ చెస్ టైటిల్ గెలవడంతో.. అతనికి ప్రైజ్ మనీగా రూ.11.45 కోట్ల రూపాయలు అందాయి. పోటీల్లోని విభాగాల్లో విడివిడిగా గెలిచిన సొమ్ముతో పాటు చివరి మ్యాచ్ లో టైటిల్ గెలుపొందడంతో మొత్తంగా ఈ సొమ్ములు అతనికి దక్కాయి. తమిళనాడుకు చెందిన గుకేష్ సాధించిన విజయాని మెచ్చుకుంటూ స్టాలిన్ ప్రభుత్వం గుకేష్ ను సన్మానించింది. ప్రభుత్వం తరఫున ప్రోత్సాహకంగా రూ.5 కోట్ల ప్రైజ్ మనీని ప్రకటించింది. దీంతో.. వరల్డ్ ఛాంపియన్ అయిన గుకేష్ ఏకంగా రూ.16.45 కోట్ల మేర ప్రైజ్ మనీ రూపంలో సాధించినట్లైంది.

పన్నులకే అధిక మొత్తం

ప్రైజ్ మనీ అయితే గెలిచాడు కానీ.. అందులో అధిక మొత్తం ఆదాయ పన్ను రూపంలోనే చెల్లించాల్సి రావచ్చనే కథనాలు వెలువడ్డాయి. దేశ ప్రతిష్టను అంతర్జాతీయ వేదికపై చాటిన కుర్రాడిపై ఈ తీరుగా అధిక పన్నులు విధించడం మంచిది కాదనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. ఇదే విషయమై సోషల్ మీడియాలోనూ అనేక వార్తలు చక్కర్లు కొట్టాయి. వాస్తవానికి.. గుకేష్ ఆదాయంపై 42.5 శాతం పన్నుల విభాగంలోకి వస్తాయి. ఈ లెక్కలో మొత్తంగా గుకేష్ ఆదాయంపై రూ.6.23 కోట్ల వరకు పన్నులకే పోనున్నాయి. దీంతో.. అతనికి చివరిగా రూ.10.22 కోట్లే మిగలనున్నాయి. దీంతో.. గుకేష్ చెస్ ఛాంపియన్ గెలిచి సాధించిన ప్రైజ్ మనీ కంటే.. నిర్మలా సీతారామన్ ఆర్థిక మంత్రిగానే ఎక్కువ పన్నుల రూపంలో రాబట్టారు అంటూ వ్యంగంగా పోస్టులు చాలా కనిపించాయి. ఈ నేపథ్యంలోనే.. విషయం కేంద్రం దృష్టికి వెళ్లిందని తెలుస్తోంది. గుకేష్ ప్రైజ్ మనీ విషయమై ప్రత్యేక ఆదేశాలు జారీ చేసిందని చెబుతున్నారు.

ప్రధాని మోదీ ప్రశంసలు

గుకేష్ సాధించిన విజయం చిన్నది కాదు. అంతర్జాతీయ వేదికపై.. ఇతర దేశాలకు చెందిన పేరున్న క్రీడాకారుల్ని తన ఎత్తులతో చిత్తు చేసి విజయాన్ని సొంతం చేసుకున్నాడు. దీంతో.. రాష్ట్రపతి వంటి ప్రముఖుల నుంచి అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రుల వరకు అంతా ప్రశంసలు కురిపించారు. చెస్ రంగంలో గుకేష్ విజయం అద్భుతమని వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ సైతం గుకేష్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇదే సందర్భంలో గుకేష్ పై పన్నుల భారం పడకుండా చూడాలని ఆర్థిక శాఖకు సూచించినట్లు తెలుస్తోంది. దీంతో.. నిర్మలా సీతారామన్ ఆదేశాలతో గుకేష్ గెలుచుకున్న ప్రైజ్ మనీపై ఆదాయపు పన్ను మినహాయింపులు ఇస్తూ.. ప్రత్యేక ఆదేశాలు జారీ చేయనున్నారు. ఇప్పటికే.. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించగా.. అధికారికంగా ఉత్తర్వులు వెలువడడమే మిగిలుంది.

## పీఎఫ్ చెల్లింపుల వివాదంలో

## ఊతప్పకు అరెస్ట్ వారెంట్




పీఎఫ్ చెల్లింపుల వివాదంలో టీమిండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప చిక్కుకున్నారు. బెంగళూరుకు చెందిన సెంటారస్ లైఫ్స్టైల్ బ్రాండ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీకి ఉతప్పడైరెక్టర్గా ఉన్నారు. ఇక, ఇందులో పని చేసే ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ నిధులు చెల్లించలేదని ఆయనపై ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారానికి సంబంధించి ఇటీవల అతడిపై పోలీసులు అరెస్టు వారెంట్ జారీ చేశారు. అయితే, ఈ విషయం ఆలస్యంగా బయటకు వచ్చింది.

అయితే, ఈ కంపెనీలో పని చేసే ఉద్యోగుల నుంచి పీఎఫ్ను కట్ చేసినప్పటికీ వాటిని ఉద్యోగుల పీఎఫ్ ఖాతాల్లో జమ చేయడం లేదని ఆరోపించారు. దాదావు రూ.23 లక్షలను రాబిన్ ఉతప్ప తన ఉద్యోగుల ఖాతాలో జమ చేయకుండా మోసం చేసినట్లు తేలడంతో పీఎఫ్ రీజనల్ కమిషనర్ అతడికి నోటీసులు ఇచ్చారు. వాటిని అందజేసేందుకు డిసెంబర్ 4వ తేదీన వులకేశినగర్లోని మాజీ క్రికెటర్ ఇంటికి వెళ్లారు. అతడు అక్కడ లేకపోవడంతో దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని పీఎఫ్ ప్రాంతీయ కమిషనర్ స్థానిక పోలీసులను ఆదేశాలు జారీ చేసినట్లు పలు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

కాగా, ఈ క్రమంలోనే మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్పపై అరెస్టు వారెంట్ జారీ అయింది. డిసెంబర్ 27వ తేదీలోగా అతడు పూర్తి బకాయిలు చెల్లించాలి.. లేదంటే అరెస్టు చేస్తామని ఆ వారెంట్లో తెలిపారు. ప్రస్తుతం ఉతప్ప కుటుంబం దుబాయ్లో నివాసం ఉంటున్నారు. ఇక, రాబిన్ ఉతప్ప టీమిండియా తరఫున 59 అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్లు ఆడాడు. 54 వన్డేల్లో 1,183 రన్స్ చేయగా.. ఇందులో ఏడు హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి. ఐపీఎల్లోనూ పలు టీమ్స్ కు ప్రాతినిధ్యం వహించాడు ఉతప్ప.

## ఈ ఏడాది ఇంతమంది క్రికెట్కు గుడ్ బాయ్ చెప్పారా?

సంవత్సరం ముగింపుకు వస్తోంది. భారత క్రికెట్లో ఈ ఏడాది ప్రముఖ ఆటగాళ్ల రిటైర్మెంట్తో ఎంతో కీలక మార్పు చోటుచేసుకుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ వంటి దిగ్గజ ఆటగాళ్లు తమ ఆట జీవితంలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ ఏడాది మొత్తం 12 మంది భారత క్రికెటర్లు రిటైర్మెంట్ ప్రకటించారు. 2024 టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత, కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా ఈ ఫార్మాట్కు వీడ్కోలు పలికారు. అయితే, ఈ ముగ్గురు ఆటగాళ్లు టెస్ట్, వన్డే క్రికెట్లో ఇంకా కొనసాగుతున్నారు. ఈ ఆటగాళ్లు త్వరలోనే మిగితా ఫార్మాట్ల నుంచి కూడా రిటైర్మెంట్ ప్రకటించవచ్చని ఊహాగానాలు ఉన్నాయి.

మరోవైపు గబ్బర్ గా ప్రసిద్ధి పొందిన శిఖర్ ధవన్, ఇంకా సీనియర్ ఆటగాడు దినేశ్ కార్తీక్ ఈ ఏడాదిలో అన్ని ఫార్మాట్లకు గుడ్బై చెప్పారు. ధవన్ చివరి టెస్ట్ 2018, చివరి టీ20 2021, చివరి వన్డే 2022లో ఆడారు. అలాగే కార్తీక్ చివరి టెస్ట్ 2018, చివరి వన్డే 2019, చివరి టీ20 2022లో ఆడారు. ఇక తాజాగా ఆస్ట్రేలియాతో గబ్బా టెస్ట్ అనంతరం, రవిచంద్రన్ అశ్విన్ అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించారు. న్యూజిలాండ్తో జరిగిన 0–3 సిరీస్ ఓటమి అశ్విన్పై తీవ్రమైన ప్రభావం చూపింది. టీ20 2022లో, వన్డే 2023లో చివరి మ్యాచ్ లు ఆడాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ప్లేయింగ్ లో చోటు పొందకపోవడం అశ్విన్ను రిటైర్మెంట్ నిర్ణయానికి దారితీసింది.

2024లో భారత క్రికెట్ను వీడిన మొత్తం 12 మంది ఆటగాళ్ల లిస్ట్ ఇలా ఉంది.

- ★ సౌరభ్ తివారీ అన్ని ఫార్మాట్ల నుండి రిటైర్మెంట్
- ★ వరుణ్ ఆరోన్ అన్ని ఫార్మాట్ల నుండి రిటైర్మెంట్
- ★ దినేష్ కార్తీక్ అన్ని ఫార్మాట్ల నుండి రిటైర్మెంట్
- ★ కేదార్ జాదవ్ అన్ని ఫార్మాట్ల నుండి రిటైర్మెంట్
- ★ విరాట్ కోహ్లీ 20 నుండి రిటైర్మెంట్
- ★ రోహిత్ శర్మ 20 నుండి రిటైర్మెంట్
- ★ రవీంద్ర జడేజా –20 నుండి రిటైర్మెంట్
- ★ శిఖర్ ధావన్ అన్ని ఫార్మాట్ల నుండి రిటైర్మెంట్




- ★ బరీందర్ సరన్ అన్ని ఫార్మాట్ల నుండి రిటైర్మెంట్
- ★ రిద్ధిమాన్ సాహా అన్ని ఫార్మాట్ల నుండి రిటైర్మెంట్
- ★ సిద్ధార్థ్ కౌల్ అన్ని ఫార్మాట్ల నుండి రిటైర్మెంట్
- ★ ఆర్ అశ్విన్ అన్ని ఫార్మాట్ల నుండి రిటైర్మెంట్

## అశ్విన్తో విభేదాలంటూ ప్రచారం..

## స్పందించిన హర్భజన్ సింగ్




రవిచంద్రన్ అశ్విన్ ఇటీవల అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. గబ్బా టెస్టు ముగిసిన అనంతరం అతను ఈ నిర్ణయాన్ని వెల్లడించాడు. దశాబ్దానికి పైగా భారత క్రికెట్లో కీలకపాత్ర పోషించిన అశ్విన్ ఇప్పుడు రిటైర్మెంట్ ప్రకటించడంతో అతడిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కూడా అశ్విన్ను ప్రశంసించాడు. అదేవిధంగా అశ్విన్తో తనకు విభేదాలు ఉన్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఖండించాడు. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టంచేశాడు. కొందరు తన వ్యాఖ్యలను వక్రీకరించి ఇలా ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నాడు.నేను సోషల్ మీడియాను నాకు అవసరమైనంత మేరకే ఉపయోగిస్తాను. నాకు, అశ్విన్కు మధ్య ఏవైనా విభేదాలు ఉంటే మొదట నేనే అతనివద్దకు వెళ్లి ఏంటి సమస్య అని అడుగుతాను. కానీ, అలాంటిది ఎప్పటికీ జరగదు. అతని విధిరాత ఎలా రాసిపెట్టుంటే అలా జరుగుతుంది. నా విషయంలో ఏది రాసిపెట్టుందో దాన్ని పొందాను. టీమ్ఇండియాకు అశ్విన్ అద్భుతమైన బౌలర్గా నిలిచాడు. అతను సాధించిన ఘనత పట్ల నేను సంతోషంగా ఉన్నా. ట్విట్టర్ (ఎక్స్)లో నెటిజన్లు కొన్ని విషయాలను ప్రస్తావిస్తూ అశ్విన్తో నాకు విభేదాలు ఉన్నట్లు ప్రచారం చేస్తున్నారు. అది వారి అభిప్రాయం అని హర్భజన్ వివరించాడు.

## టెస్టు కెప్టెన్గా బుమ్రా బెస్ట్ ఆప్షన్




భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న బోర్డర్–గావస్కర్ సిరీస్ ఆసక్తికరంగా సాగుతోంది. పెర్త్లో జరిగిన తొలి మ్యాచ్లో పేసర్ జస్ప్రీత్ బుమ్రా సారథ్యంలో టీమ్ఇండియా 295 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. అడిలైడ్లో పింక్–బాల్ మ్యాచ్ అయిన రెండో టెస్టులో రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ తిరిగి భారత్కు నాయకత్వం వహించాడు. అయితే, ఈ మ్యాచ్లో టీమ్ఇండియా ఓటమిపాలైంది. బ్రిస్బేన్లో జరిగిన మూడో మ్యాచ్కు వర్షం అంతరాయం కలిగించడంతో భారత్ డ్రాతో గట్టెక్కింది. రోహిత్ శర్మ ఇటు బ్యాటర్గానూ, అటు కెప్టెన్గానూ విఫలమవుతున్నాడు. మిగిలిన రెండు మ్యాచ్లో అతను రాణించకపోతే టెస్టుల్లో కెప్టెన్సీకి గుడ్ బై చెబుతాడని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ అభిప్రాయపడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో టీమ్ఇండియాకు బుమ్రా అద్భుతమైన కెప్టెన్సీ ఆప్షన్ అవుతాడని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ అలెన్ బోర్డర్ పేర్కొన్నాడు.బుమ్రా కెప్టెన్సీ బాగా చేస్తాడు. పెర్త్ టెస్టులో బుమ్రా తనను తాను సరిగ్గా ఉపయోగించుకున్నాడు. కెప్టెన్గా పర్ఫెక్ట్గా ఫీల్డింగ్ సెట్ చేశాడు. అతని బౌలింగ్ కూడా అద్భుతంగా ఉంది. అతని మణికట్టు, బంతిని వదిలే స్థానం ఇతర బౌలర్లకు భిన్నంగా ఉంటుంది. వంగి బౌలింగ్ చేయడం వలన ఇతర బౌలర్ల కంటే కాస్త ఆలస్యంగా బంతిని వదులుతున్నాడు. అతని రన్నప్ విభిన్నంగా ఉంటుంది. దీంతో బుమ్రా బౌలింగ్లో బ్యాటర్లు ఇబ్బందిపడుతున్నారు అని అలెన్ బోర్డర్ వివరించాడు. ఇక, ఆసీస్, భారత్ మధ్య నాలుగో (బాక్సింగ్ డే) టెస్టు డిసెంబరు 26న మెల్బోర్న్ వేదికగా ప్రారంభంకానుంది.

## విరాట్ కోహ్లీ పబ్కు నోటీసులు..

- స్పందించకపోతే చర్యలు తీసుకుంటాం!
- విరాట్ కోహ్లీ వన్ 8 కమ్యూన్ పబ్కు బీబీఎంపీ నోటీసులు..
- పబ్ నిర్వాహకులు ఫైర్ సేఫ్టీ ఉల్లంఘనకు పాల్పడినట్లు గుర్తింపు..
- 7 రోజుల్లో స్పందించకపోతే కఠిన చర్యలు తీసుకుంటాం: బీబీఎంపీ




టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి చెందిన పబ్కు అధికారులు నోటీసులు ఇచ్చారు. బెంగళూరులోని ఎమ్జీ రోడ్డులో గల కోహ్లీకి చెందిన వన్ 8 కమ్యూన్ పబ్ నిర్వాహకులు ఫైర్ సేఫ్టీ ఉల్లంఘనకు పాల్పడినట్లు బెంగళూరు బృహత్ మహానగర పాలిక ఆఫీసర్లు గుర్తించడంతో నోటీసులు జారీ చేశారు. అయితే, బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం సమీపంలోని ఎమ్జీ రోడ్డులో ఉన్న రత్నం కాంప్లెక్స్లోని 6వ అంతస్తులో ఈ రెస్టారెంట్ ను నిర్వహిస్తున్నారు.

అయితే, ఈ పబ్ కు అగ్నిమాపక శాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ సహా ఎలాంటి పర్మిషన్లు లేకుండానే దీన్ని నిర్వహిస్తున్నారని సామాజిక కార్యకర్త వెంటకేష్ బెంగళూరు సివిల్ బాడీకి కంప్లైంట్ చేశారు. కాగా, ఫైర్ సేఫ్టీ చర్యలు లేకపోవడంతో ప్రమాదం జరిగే ఛాన్స్ ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ఎంక్వైరీ చేసిన బీబీఎంపీ అధికారులు.. ఆ ఫిర్యాదు నిజమేనని తెలిపారు. ఈ మేరకు నవంబర్ 29వ తేదీన విరాకట్ కోహ్లీకి చెందిన ఆ పబ్కు నోటీసులు అందజేశారు.

కాగా, వన్ 8 కమ్యూన్ పబ్ యాజమాన్యం బీబీఎంపీ నోటీసులకు స్పందించకపోగా దిద్దుబాటు చర్యలు చేపట్టడంలో ఫెయిల్ అయ్యారు. దీంతో అధికారులు కోహ్లీ పబ్పై మరోసారి కఠిన చర్యలు తీసుకునేందుకు రెడీ అయ్యారు. ఈ మేరకు తాజాగా నోటీసులు అందజేశారు. వారం రోజుల్లోగా ఫైర్ సేఫ్టీకి సంబంధించిన ఎన్వోసీని సమర్పించాలి లేకపోతే.. 7 రోజుల్లో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చింది. అయితే, ఈ ఏడాది జులైలో విరాట్ కోహ్లీ వన్ 8 కమ్యూన్ పబ్పై కేసు నమోదు అయింది. పబ్ నిర్ణీత సమయానికి మించి నడువుతున్నారని గుర్తించిన పోలీసులు కేసు ఫైల్ చేశారు.

# మెక్స్వీనీపై వేటు



మెల్బోర్న్: డేవిడ్ వార్నర్ రిటైరయ్యాక టెస్టు జట్టులో తన స్థానాన్ని భర్తీ చేయలేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్న క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ).. మరో కొత్త ఆటగాడికి అవకాశమిచ్చింది. భారత్తో సిరీస్ తొలి మూడు టెస్టుల్లో నాథన్ మెక్స్వీనీని ఓపెనర్గా ఆడించిన ఆసీస్, అతను విఫలమవడంతో టీనేజ్ సంచలనం సామ్ కొన్స్టాస్ను ఎంచుకుంది. ఈ సిరీస్తోనే అరంగేట్రం చేసిన 25 ఏళ్ల మెక్స్వీనీ.. మూడు మ్యాచ్లో 14.42 సగటుతో 72 పరుగులే చేశాడు. సిరీస్లో అతను అయిదుసార్లు ఔటైతే.. ప్రతిసారీ బుమ్రాకే వికెట్ సమర్పించుకున్నాడు. దీంతో మెక్స్వీనీపై వేటు తప్పలేదు. అతడి స్థానంలో అవకాశం దక్కించుకున్న కొన్స్టాస్ వయసు 19 ఏళ్లే. గత 70 ఏళ్లలో ఆస్ట్రేలియా తరఫున టెస్టుల్లో అరంగేట్రం చేయనున్న అత్యంత పిన్న వయస్కుడైన బ్యాటర్గా కొన్స్టాస్ నిలవబోతున్నాడు. కొన్స్టాస్ ప్రస్తుతం సూపర్ ఫామ్లో ఉన్నాడు. బోర్డర్–గావస్కర్ ట్రోఫీ ఆరంభానికి ముందు ఇండియా–ఎతో మ్యాచ్లో అతను 73 పరుగులు చేశాడు. తర్వాత టీమ్ఇండియాతో ప్రాక్టీస్ మ్యాచ్లో ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్కు ప్రాతినిధ్యం వహిస్తూ సెంచరీ (107) సాధించాడు. అతను 11 ఫస్ట్క్లాస్ మ్యాచ్లో 42.23 సగటుతో 718 పరుగులు చేశాడు. మెక్స్వీనీని తప్పించడం కఠిన నిర్ణయం. అయితే అతడికి భవిష్యత్తులో టెస్టుల్లో రాణించే సామర్థ్యం ఉంది. కొన్స్టాస్ బ్యాటింగ్ శైలిలో వైవిధ్యం కనిపించింది. అతను మరింత మెరుగుపడగలడు అని ఆస్ట్రేలియా చీఫ్ సెలక్టర్ జార్జ్ బెయిలీ తెలిపాడు. అయిదు టెస్టుల సిరీస్లో భారత్, ఆస్ట్రేలియా తలో మ్యాచ్ గెలవగా.. మూడో టెస్టు డ్రా అయింది. నాలుగో టెస్టు 26న ఆరంభమవుతుంది.

సూర్య cinema@suryaa.com
విజయవాడ
ఆదివారం
22 డిసెంబర్ 2024
సూర్య సినిమా


# వెంకీతో బాలయ్య... స్పెషలేంటంటే?

నందమూరి బాలకృష్ణ అన్ స్టాపబుల్ షో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతుంది. ఈ షో ప్రస్తుతం నాలుగో సీజన్ నడుస్తుంది. ఈ సీజన్ మొదటి నుంచి బాలయ్య ఉత్సాహ భరితంగా కనబడుతున్నారు. సీజన్ 4లో స్టార్ సెలబ్రిటీలు క్యూ కడుతున్నారు. లేటెస్ట్‌గా బాలకృష్ణ అన్ స్టాపబుల్ ఎపిసోడ్ కోసం విక్టరీ వెంకటేష్ రాబోతున్నారు. డిసెంబర్ 22 అంటే ఆదివారం ఈ ఎపిసోడ్ షూట్ ఉండబోతుంది. దానికి సంబందించిన అన్ని ఏర్పాట్లు చేశారు. వెంకీతో బాలయ్య వెరీ స్పెషల్ ఎపిసోడ్ లోడింగ్ అవుతుంది. ఈ ఇద్దరు కలిసి ఏదో ఒకటి రెండు మాటలు తప్ప పెద్దగా మాట్లాడింది లేదు. ఐతే ఈసారి వీరిద్దరు కలిసి అన్ స్టాపబుల్ ఎపిసోడ్ లో సర్ ప్రైజ్ చేయనున్నారు. ఈ టాక్ షోతో బాలయ్య తన ఫ్యాన్స్ కే కాదు కామన్ ఆడియన్స్ కు కూడా దగ్గరయ్యాడు. ఇక ఈ టాక్ షోలో వెంకటేష్ కూడా వస్తే ఇద్దరు ఎలాంటి సంభాషణ జరుపుతారు అన్నది ఫ్యాన్స్ అంతా ఎగ్జైటింగ్‌గా ఉన్నారు. వెంకీతో బాల య్య ఈ ఎపిసోడ్ చాలా స్పెషల్‌గా ఉండబోతుంది. బాలయ్య మాస్‌తో పూనకాలు తెప్పిస్తే.. వెంకటేష్ తన ఎమోషన్ తో హృదయాలను పిండేస్తాడు. అసలు ఒకరి గురించి ఒకరు ఎలా మాట్లాడుకుంటారు. వీరి మధ్య ఎలాంటి రిలేషన్ ఉంది అన్నది ఈ ఎపిసోడ్ తో తెలుస్తుంది. టాలీవుడ్ నాలుగు స్తంభాల్లో బాలయ్య, వెంకటేష్‌లు కూడా ఉన్నారు. ఈ ఇద్దరు కలిసి అన్ స్టాపబుల్ ఎపిసోడ్‌లో చేసే హంగామా ఫ్యాన్స్‌కి స్పెషల్ ట్రీట్ అందిస్తుందని చెప్పొచ్చు. బాల కృష్ణ డాకు మహారాజ్, వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాం ఈ రెండు సినిమాలు కూడా సంక్రాంతికి వస్తున్నాయి.



## ‘పుష్ప 2’ నా కెరీర్ లో మైల్ స్టోన్ గా నిలిచిపోతాయి : విజయ్ పోలాకి మాస్టర్



“పుష్ప 2 టైటిల్ సాంగ్, జాతర పాటకి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్ కోరియోగ్రఫర్‌గా గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. పుష్ప 2 టైటిల్ సాంగ్, జాతర పాట నా కెరీర్‌లో మైల్ స్టోన్‌గా నిలిచిపోతుంది’అన్నారు స్టార్ కొరియోగ్రఫర్ విజయ్ పోలాకి మాస్టర్. రీసెంట్ గా ఆయన కొరియోగ్రఫీ చేసిన పుష్ప 2 టైటిల్ సాంగ్, జాతర పాటలు టాప్ ట్రెండింగ్ లో నిలిచిన నేపధ్యంలో విలేకరులు సమావేశంలో తన జర్నీ గురించి పలు ఆసక్తికరమైన విషయాలని పంచుకున్నారు విజయ్ పోలాకి మాస్టర్.

ఈ మధ్య కాలంలో ఏ కొరియోగ్రఫర్ కి రాని గుర్తింపు మీకు వచ్చింది. ట్విట్టర్ లో ట్రెండింగ్ కొరియోగ్రాఫర్ అని వైరల్ అయ్యారు. ఈ సక్సెస్ ఎలా ఎంజాయ్ చేస్తున్నారు ?

చాలా హ్యాపీగా అనిపిస్తుంది. ఇంకా భాద్యతగా ఫీలౌతున్నాను, ఏ సాంగ్ వచ్చిన బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తాను.

మీ జర్నీ గురించి చెప్పండి?

డ్యాన్సర్ గా ఉన్నప్పటి నుంచే కొరియోగ్రఫీ అవకాశాలు కోసం తిరిగాను. నేను కోరియోగ్రఫీ చేసిన మొదటి సాంగ్ ‘కొబ్బరిమట్ట’ సినిమాలోని అఆ ఇఈ. తర్వాత పలాసలో అన్ని పాటలు చేశాను. అందులో నిక్కిలీసు గొలుసు పాట వైరల్ హిట్ అయ్యింది. తర్వాత అల్లు అర్జున్ సుకుమార్ ‘పుష్ప’ సినిమా అవకాశం వచ్చింది. సుకుమార్ , బన్నీదగ్గరికి నా ప్రొఫైల్ వెళ్ళింది. నా డెమోస్ చూసి పిలిచారు. ‘ఊ అంటావా మామ’ సాంగ్ ని కొరియోగ్రఫీ చేసి పంపించాను. వారి మేనజర్ నుంచి కాల్ వచ్చిన తర్వాత బన్నీ స్టూడియోకి వెళ్లాను. అక్కడే రిహార్సల్స్ స్టార్ట్ అయ్యాయి. అప్పటికే వారు గణేష్ ఆచార్య మాస్టర్ అని ఫిక్స్ అయ్యారు, అయినప్పటికీ ఆ మాస్టర్ ని కన్విన్స్ చేసిన నన్ను కూడా ఒక మాస్టర్ గా ఇంక్లూడ్ చేశారు. అక్కడ నుంచి నేను వెనక్కి తిరిగిచూసుకోలేదు.

పుష్ప 2 కోసం సుకుమార్ నుంచి కాల్ వచ్చింది. అసలు ఇది నేను ఊహించలేదు. సుకుమార్ జాతర సాంగ్ వినిపించారు. మొదట ఒక బిట్ సాంగ్ లా చేద్దామని అనుకున్నారు. నేను ఫుల్ సాంగ్ కొరియోగ్రఫి చేసిన తర్వాత ‘అదిరిపోయింది మాస్టర్ ఇలానే వెళ్దాం’ అన్నారు. ఆ సాంగ్ నచ్చిన తర్వాత పుష్ప పుష్ప టైటిల్ సాంగ్ కూడా బన్నీ సుకుమార్ నాకు అవకాశం ఇచ్చారు. ఏం చేసిన పుష్ప క్యారెక్టర్ నుంచే రావాలని సుకుమార్ చెప్పారు.

సుకుమార్ విజన్ కి తగ్గట్టుగానే చాయ్ గ్లాస్ స్టెప్, ఫోన్ స్టెప్, ఫైర్ సిగరెట్ స్టెప్.. ఇవన్నీ పుష్ప క్యారెక్టరైజేషన్ నుంచే కంపోజ్ చేయడం జరిగింది. గంగమ్మ తల్లి జాతర సాంగ్ నుంచి ట్రావెల్ అవుతున్నాను కాబట్టి ఆ క్యారెక్టర్ లో లీనమైపోయాను. క్యారెక్టర్ నుంచి లీడ్ కోసం దాదాపు ఎనిమిదిసార్లు పుష్ప సినిమా చూశాను. టీ మూమెంట్ చూసిన తర్వాత బన్నీ అదిరిపోయింది మాస్టర్ అని చెప్పారు. ప్రతిది పుష్ప క్యారెక్టర్ నుంచే తీసుకున్నాం.

జాతర సాంగ్ గురించి చెప్పండి?

నా చిన్నప్పుడు ఊర్లో జాతర ఎలా జరుగుతుందో చాలా నిశితంగా గమనించే వాడిని. తలపై కుండపెట్టుకొని నడుస్తున్నపుడు కాళ్ళని పసుపు నీటితో అడుగుతారు, కొందరు నేలపై చీరలు, పైట పరుస్తారు. జాతర సాంగ్ లీడ్ ని సుకుమార్ గారు చెప్పినప్పుడు చాలా ఎమోషన్ అయ్యాను. చీర మూమెంట్ కి చాలా బాగా కనెక్ట్ అయ్యారు. ఈ సాంగ్ కి మూడు నెలలు ప్రిపేర్ అయ్యి, 20 రోజులు షూట్ చేశాం. సినిమా చూసిన తర్వాత అందరూ జాతర సాంగ్ గురించి మాట్లాడుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. బన్నీఅద్భుతమైన పెర్ఫార్మర్. మేము 90 శాతం చేస్తే బన్నీవందకి వంద శాతం ఇచ్చారు. సుకుమార్ రెగ్యులర్ గా కాకుండా ఒక పూనకం వస్తే ఎలా ఉండాలో అలా చేయాలని ముందే చెప్పారు. ఆయన స్వయంగా కొన్ని చేసి చూపించారు.

ఇప్పటివరకూ మీరు చేసిన సాంగ్స్ లో ఛాలెంజింగా అనిపించిన పాట ?

నేను ప్రతి సాంగ్ ఛాలెంజ్ గా తీసుకునే చేస్తాను. చేసిన ప్రతి సాంగ్ కి బెస్ట్ ఇవ్వాలని ఫీలౌతాను.

## శ్రీవల్లి ది గర్ల్ ఫ్రెండ్



తన కెరీర్ లో మెమొరబుల్ ఇయర్ 2024కు సెండాఫ్ ఇచ్చేందుకు రెడీ అయ్యింది నేషనల్ క్రష్ రశ్మిక మందన్న. ఈ ఏడాది ఆమె “పుష్ప 2” వంటి బ్లాక్ బస్టర్ హిట్ దక్కించుకుంది. పాన్ ఇండియా స్థాయిలో బాక్సాఫీస్ వసూళ్లలో బాలీవుడ్ లోనూ కొత్త రికార్డ్ లు క్రియేట్ చేసింది “పుష్ప 2”. ఈ చిత్రంలో శ్రీవల్లిగా రశ్మిక పర్ ఫార్మెన్స్ అందరినీ ఆకట్టుకుంది. రశ్మికకు ఎంతోమంది కొత్త అభిమానులను సంపాదించిపెట్టింది. “పుష్ప 2” తో పాటు రశ్మిక మందన్న నటిస్తున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా టీజర్ రీసెంట్ గా రిలీజై హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఈ సినిమా రశ్మిక కెరీర్ లో మరో మైల్ స్టోన్ కాబోతోంది. బాలీవుడ్ లో సల్మాన్ ఖాన్ సరసన రశ్మిక నటిస్తున్న సికిందర్ సినిమా కూడా రెగ్యులర్ చిత్రీకరణలో ఉంది. ఈ సినిమాలో నటించడం కూడా రశ్మికకు 2024 మిగిల్చిన ఒక మంచి మెమొరీ. ఈ బ్లాక్ బస్టర్ ఇయర్‌కు సెండాఫ్ ఇస్తూ మరో సెన్సేషనల్ స్టార్ట్ కోసం 2025 కు వెల్ కమ్ చెప్పేందుకు రశ్మిక క్యూరియస్ గా వెయిట్ చేస్తోంది.

## బరోజ్ 3డీ ప్రేక్షకులకు చాలా యూనిక్ థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది: మోహన్ లాల్



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ టైటిల్ రోల్ నటిస్తూ స్వీయ దర్శకత్వం వహిస్తున్న ఎపిక్ ఫాంటసీ అడ్వంచర్ ‘బరోజ్ 3డీ’. ఈ ఎపిక్ డ్రామా ఫాంటసీ సినిమాని ఆశీర్వాద్ సినిమాస్ పతాకంపై ఆంటోని పెరుంబవూర్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్‌గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసి సినిమాపై అంచనాలు పెంచాయి. వరుస విజయాలతో దూసుకుపోతున్న మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఈ సినిమా తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ఈ సినిమా విడుదల కానుంది.

**బరోజ్ జర్నీ ఎలా మొదలైయింది ?**

బరోజ్ త్రీడీ ఫాంటసీ ఫిల్మ్. ఇప్పటివరకూ మలయాళం నుంచి మూడు త్రీడీ సినిమాలే వచ్చాయి. అయితే బరోజ్‌లో ఇప్పుడున్న టెక్నాలజీని వాడుకొని చాలా యూనిక్ గా సినిమాని రూపొందించాం. సినిమా అద్భుతంగా వచ్చింది. విజువల్ వండర్ తో పాటు స్టోరీ టెల్లింగ్ ని రీడిస్కవర్ చేసేలా ఉంటుంది. పిల్లలు, పెద్దలు అందరికీ నచ్చేలా వుంటుంది.

**ఈ కథకు స్ఫూర్తి ఉందా ?**

గార్డియన్ ఆఫ్ డి గామాస్ ట్రెజర్ నవలను ఆధారంగా చేసుకొని ఒక ఇమాజనరీ అడ్వంచర్ కథని రూపొందించాం. వాస్కో డి గామాలో దాగి ఉన్న రహస్య నిధిని కాపాడుతూ వచ్చే బరోజ్, ఆ సంపదను దాని నిజమైన వారసుడికి అందించడానికి చేసే ప్రయత్నాలు చాలా అద్భుతంగా వుంటాయి. స్టోరీ టెల్లింగ్ చాలా కొత్త వుంటుంది. ప్రేక్షకులు ఓపెన్ మైండ్ తో వచ్చి ఈ ఇమాజినరీ వరల్డ్ ని ఎక్స్ పీరియన్స్ చేయాలని కోరుకుంటున్నాను.

**త్రీడీ సినిమా నిర్మించడంలో ఎదురుకున్న సవాళ్ళు ?**

త్రీడీ సినిమా చేయడం అంత ఈజీ కాదు. ప్రత్యేకమైన కెమరాలు అవసరం పడతాయి. అన్ని కెమరాల విజన్ పర్ఫెక్ట్‌గా సింక్ అవ్వాలి. ప్రేక్షకుడికి గొప్ప త్రీడీ అనుభూతి ఇవ్వడానికి అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం.

**తొలిసారి దర్శకత్వం వహించడం ఎలా అనిపించింది?**

ఈ సినిమాకి ప్రఖ్యాత సాంకేతిక నిపుణులు పని చేశారు. హాలీవుడ్ పాపులర్ కంపోజర్ మార్క్ కిల్లియన్ బీజీఎం ఇచ్చారు. ఆడియన్స్‌కి చాలా కొత్త అనుభూతిని ఇస్తుంది. 12 ఏళ్ల లిడియన్ నాదస్వరం ఈ సినిమాకి సాంగ్స్ కంపోజ్ చేయడం మరో విశేషం. టాప్ లెన్స్ మ్యాన్ సంతోష్ శివన్ కెమరా వర్క్ మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిస్తుంది. విజువల్స్ ప్రేక్షకుడికి చాలా కొత్త అనుభూతిని పంచుతాయి. అలాగే గ్రాఫిక్స్ వర్క్ కూడా అద్భుతంగా వుంటుంది. దీని కోసం యానిమేటెడ్ క్యారెక్టర్స్ కూడా క్రియేట్ చేశాం. చాలా మంది హాలీవుడ్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేశారు.

## ‘ఓదెల 2’ నుంచి తమన్నా టెర్రిఫిక్ లుక్



తమన్నా భాటియా ప్ ు ్ ా ీ యాంటిసిపేటెడ్ మూవీ ‘ఓదెల 2’, ఇది 2021లో హిట్ అయిన ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్. అశోక్ తేజ దర్శకత్వంలో మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ నిర్మించిన ఈ చిత్రం ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. నాగ సాధు పాత్రలో తమన్నా పెరోషియస్, స్టన్నింగ్ పోస్టర్స్ క్యూరియాసిటీని పెంచాయి. తమన్నా భాటియాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఓదెల2 నిర్మాతలు తమన్నాను తన పెరోషియస్ నాగ సాధు అవతార్‌లో ప్రజెంట్ చేస్తూ సరికొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పోస్టర్ లో ఆమె పుర్రెలపై ధైర్యంగా నడుస్తున్నట్లు కనిపించారు, రాబందులు పైన ఎగురడం టెర్రిఫిక్ గా వుంది. ఈ అద్భుతమైన పోస్టర్ చిత్రంలో ఆమె పాత్ర ఇంటెన్స్ అండ్ పవర్ ఫుల్ నేచర్ ని సూచిస్తున్నాయి. ప్రేక్షకులను అలరించే బ్రెత్ టేకింగ్ స్టంట్స్‌ని పెర్ఫామ్ చేయడానికి తమన్నా భాటియా తన పాత్ర కోసం ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఓదెల2 భారీ బడ్జెట్, హై క్యాలిటీ ప్రొడక్షన్ వాల్యూస్ తో రూపొంది స్తున్నారు. ఈ సినిమా ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని ఇవ్వబోతోంది.

## ‘శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్’ ఎక్స్ ట్రార్డినరీ స్టోరీ ఆడియన్స్ థ్రిల్ అవుతారు: అనన్య నాగళ్ల



వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ ‘శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్’. రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. అనన్య నాగళ్ల, సీయా గౌతమ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సాంగ్స్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. క, పొలిమేర 2, కమిటీ కుర్రోళ్లు చిత్రాలతో విజయాలు అందు కున్న వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అనన్య నాగళ్ల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**‘శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్’ కథలో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్?**

ఇప్పటివరకూ ఇలాంటి కథ నేను వినలేదు. మోహన్ కథ చెప్పినపుడు చాలా కొత్తగా అనిపించింది. ఒక సంఘటన జరిగినపుడు అందులో ఒకొక్కరి కోణం నుంచి ఒకొక్క పెర్‌ఫెక్టివ్ ఉంటుంది. ఇలా కథని తీసుకెళ్లడం నాకు చాలా ఇంట్రస్టింగ్ గా అనిపించింది. కథ వినగానే ఓకే చెప్పాను. ఇది చాలా డిఫరెంట్ కథ. వందశాతం ఆడియన్స్ కి ఈ సినిమా మంచి క్రిస్మస్ గిఫ్ట్ అవుతుంది.


**టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి ?**

ఇందులో డిటెక్టివ్ అమ్మ పేరు షర్మిలమ్మ, నాన్న పేరు లోకనాథ్, తన పేరు ఓం ప్రకాష్. ఈ మూడు పేర్లలో ఫస్ట్ లెటర్ సౌండింగ్ తో షెర్లాక్ హెూమ్స్ అని పెట్టడం జరిగింది. తెలుగులో డిటెక్టివ్ సినిమా అనగానే చిరంజీవి చంటబ్బాయ్ గుర్తుకు వస్తుంది. అందుకే అందరికీ కనెక్ట్ అయ్యేవిధంగా ఆ ట్యాగ్‌ని పెట్టడం జరిగింది.

**మీ పాత్ర గురించి ?**

ఇందులో నా పాత్ర పేరు భ్రమరాంబ. కథలో నా రోల్ చాలా బావుంటుంది. ఇప్పటివరకూ చేయని రోల్. అలాగే ఇది ఎక్స్ ట్రార్డినరీ స్టోరీ. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వైజాగ్ పర్యటన ముగించుకొని అదే రోజు శ్రీపెరంబుదూర్ వెళ్లి అక్కడ చనిపోయారు. ఒక పెద్ద ఇన్సిడెంట్ జరిగినప్పుడు చిన్న సంఘటనలని ఎవరూ పట్టించుకోరు. అదే రోజు ఓ కేసు జరిగింది. ఆ కేసు తీగలాగితే డొంక కదిలినట్లుగా చాలా మలుపులతో కథనం ఎంగేజింగ్‌గా ఉంటుంది. ఇందులో రవితేజతో నటించడం మంచి ఎక్స్ పీరియన్స్, కొత్త వారిలో ఒక జీల్ వుంటుంది. తను వున్న సీన్ బెటర్ చేయడానికి చాలా ప్రయత్నించారు. అది నాకు చాలా నచ్చింది. ఇందులో ఒక క్యుట్ లవ్ స్టోరీ వుంటుంది. థ్రిల్ సస్పెన్స్ అన్నీ వుంటాయి.

## “క్రావెన్ గా మారడం గురించి చెప్పిన టేలర్ జాన్సన్”



వరల్డ్ లోనే మోస్ట్ హ్యాండ్‌సమ్ మ్యాన్ అయిన టేలర్ జాన్సన్ తన ఫ్యాన్స్ తో మాట్లాడుతూ, తను క్రావెన్ ది హంటర్ అనే సినిమా కోసం, తనను తాను ఎలా మార్చుకున్నాడో వివరంగా చెప్పాడు. అక్కడ ఉన్న మోస్ట్ ఫ్యామస్ యాక్టర్స్ అందరి లోకీ, టేలర్ జాన్సన్ ఒకడు అని నిస్సందేహంగా చెప్పొచ్చు. అలానే అతను క్రావెన్ అనే రోల్ కోసం ఫిజికల్‌గా ఎలా ట్రాన్స్ఫర్మ్ అయ్యాడో చూస్తే, అతని ఫిట్నెస్ లెవెల్ ఏ రేంజ్‌లో ఉందో ఎవ్వరికైనా అర్ధం అవుతుంది.

2024 లో ప్రస్తుతం ఉన్న అందరిలోకీ మోస్ట్ హ్యాండ్సమ్ మ్యాన్‌గా పేరు తెచ్చుకుని, హాలీవుడ్ హార్ట్ థ్రాబ్ అయిపోయాడు టేలర్ జాన్సన్. ఎన్నో కఠినమైన వ్యాయామ నియమాలు పాటించి, స్ట్రిక్ట్ డైట్ రోటీన్‌తో ఆకట్టుకునే ఫిజిక్‌తో పాటుగా చాలా ఎట్రాక్టివ్‌గా మారాడు. అతనికి ఫిట్నెస్ మీద ఉన్న ఆసక్తి కారణంగా, మార్వెల్ క్యారక్టర్ అంత బాగా రూపొందింది. ఈ మధ్య అతనితో జరిగిన మీడియా ఇంటరాక్షన్ లో, ఆర్ రేటెడ్ స్టోరీ కోసం, తను ఎంత కష్ట పడ్డాడో చెప్పాడు. “క్రావెన్ రోల్‌కి ఉన్న ఫిజిక్ కోసం, నేను డేవిడ్ కింగ్స్ బరీ అనే ట్రైనర్, నేట్ ష్మిత్ అనే న్యూట్రిషనిస్ట్ హెల్ప్ తీసుకున్నాను. కామిక్స్ లో చూస్తే, క్రావెన్ చాలా పెద్ద వాడిలా కనిపిస్తాడు. అందు వల్ల, ఆ పాత్రకు మజిల్స్ ఎక్కువగా పెంచాల్సి వచ్చింది. కామిక్ బుక్స్‌లో చూసిన క్రావెన్ క్యారక్టర్ నే, ఆడియన్స్ అందరూ స్క్రీన్ మీద చూడాలనుకుంటారు.

## డైస్ ఆర్ట్ ఫిల్మ్స్ నిర్వహించిన తెలుగోడి బీట్ట్ సాంగ్ లాంచ్

డైస్ ఆర్ట్ ఫిల్మ్స్ ఆధ్వర్యంలో ప్రముఖ గాయకుడు నోయెల్ తెలుగోడి బీట్ సాంగ్ లాంచ్ ఈవెంట్ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, విద్యార్థులు పాల్గొని ఈ వేడుకను మరింత ప్రత్యేకంగా చేశారు. ఈ వేడుకలో నోయెల్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. డైస్ ఆర్ట్ ఫిల్మ్స్ తరఫున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. మీ ప్రేమ, ప్రోత్సాహం లేనిదే ఈ కార్యక్రమం సాధ్యం కాలేదు. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ నోయల్ మాట్లాడుతూ.. సాంగ్ చాలా బాగా వచ్చిందని, ఇంత బాగా రావడానికి కారణం అయినా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ పాటకు పని చేసిన డిఓపి భార్గవ్ అత్యద్భుత మైన విజువల్స్ అందించాలని, పాటలో స్టన్నింగ్ విజువల్స్ ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే కొరియో గ్రాఫర్ సుభాష్ మాస్టర్ డాన్స్ చాలా బాగా కంపోజ్ చేశారని తెలిపారు. ఇక ఈవెంట్ కు రాహుల్ సీట్లు గంజ్ రావడం ఎంతో ప్రత్యేకమన్నారు. తన పాటలు మాత్రమే కాకుండా వేరే వాళ్ళ పాటల్లో యాక్ట్ చేశాను అంటే అది రాహుల్ సిప్లిగంజ్ పాటే అని గుర్తు చేసుకున్నారు. ఇక భవిష్యత్తులో కూడా రాహుల్ సిప్లిగంజ్ తో తప్ప ఏ ఒక్కరితో కొలాబరేట్ అవ్వను అన్నారు. ఈవెం ట్‌కు వచ్చిన మహబూబా, హారిక కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇక ఈ పాట అందరికీ నచ్చుతుందని డిసెంబర్ 31, సంక్రాంతి పండుగలకు దుమ్ము రేపుతుందని తెలిపారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.